ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-10-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 249 పేజీలు: 10+4 వెల: 8.00




**అయ్యప్ప దర్శనాలకు ఇక ఆన్‌లైన్ బుకింగ్** 5లో

**ఆయుధాలు వదిలేశా: వేర్పాటువాది యాసిన్ మాలిక్**


## ఎంఎస్‌ఎంఇ ఉత్పత్తులకు భారీ పెట్టుబడులు

- మేడిన్ ఆంధ్ర పేరిట బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తాం
- వచ్చే ఐదేళ్లలో రూ. 50 వేల కోట్ల పెట్టుబడులు
- ఐదు లక్షలు పైగా ఉపాధి అవకాశాలు
- నిర్వాహకులకు అంతర్జాతీయ శిక్షణ: సిఎం చంద్రబాబు



**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** మేడిన్ ఆంధ్రా పేరిట ఎంఎస్‌ఎంఇల ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలని ప్రభుత్వం భావిస్తోందని సిఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన తనవ్యక్తిగత ఖాతాలో ఈ సమాచారం అందుబాటులో ఉంచారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం ద్వారా ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులను రాబట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. వాటి ఆధారంగా 2029 నాటికి ఐదు లక్షలకు పైగా ఉపాధి అవకాశాలను కల్పించాలని భావిస్తోంది. ఐదేళ్లలో తయారీ రంగంలో 22 లక్షల కొత్త యూనిట్లను తీసుకురావాలని భావిస్తోంది.

దీనికి అనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కొత్తగా వంద ఎంఎస్‌ఎంఇ పార్కులను అభివృద్ధి చేయడంతోపాటు 500లకు పైగా ఎంఎస్‌ఎంఇలను అంతర్జాతీయ మార్కెట్‌తో పోటీ పడేలా తీర్చిదిద్దాలను భావిస్తోంది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదించిన ముసాయిదా పాలసీ విధివిధానాలపై అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మేడిన్ ఆంధ్రా పేరిట ఎంఎస్‌ఎంఇల ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్రంలో వివిధ రంగాలకు సంబంధించిన కనీసం 500 ఎంఎస్‌ఎంఇలను గుర్తించి నిర్వాహకులకు అవసరమైన శిక్షణ, మౌలిక సదుపాయాలను కల్పించాలని భావిస్తోంది. దేశం నుంచి భారీ మొత్తంలో ఎగుమతులకు అవకాశాలున్న పది రంగాలకు గుర్తించి వాటికి సంబంధించి ఎంఎస్‌ఎంఇల కోసం మార్గదర్శకాలను రూపొందించాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఉత్పత్తుల విక్రయాల ప్రదర్శనలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఈ కామర్స్ ఎక్స్‌పోర్టుకు అనుసంధానం బిజినెస్ డెవలప్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్ వంటి అంశాల్లో సహకరించాలని భావిస్తోంది. గ్లోబల్‌ట్రేడ్ ఫెసిలిటేషన్ కల్పించేందుకువీలుగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలలో మూడు కేంద్రాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎంఎస్‌ఎంఇలు కల్పించిన ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలనివ్వాలయని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న పరిశ్రమల సిబ్బందికి నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సహించి వారికి పదోన్నతి కల్పించిన సంస్థలకూ ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. ఈ తరహా విధానాన్ని మొదటిసారి ప్రభుత్వ తీసుకురానుంది. కొత్తగా ఏర్పాటుచేసే ఎంఎస్‌ఎంఇలతోపాటు ఇప్పటికే ఉత్పత్తి చేస్తూ సాంకేతికతను మెరుగు పర్చుకుంటున్న ప్రోత్సాహకాలను ఇవ్వా >>2



శనివారం ముంబయిలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ డ్రమ్స్ మోగిస్తున్న దృశ్యం

**డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం**
**మహారాష్ట్రలో ధ్వజమెత్తిన ప్రధాని మోడీ** 5లో

## లడ్డూ వివాదంపై సుప్రీం తీర్పు సబబే స్వతంత్ర సిట్ మంచిదే..

### కల్తీ బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు: డి.సిఎం పవన్

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పందించిన జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మహాప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు ఆనుగుణంగా సిబిఐ నుంచి ఇద్దరు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఎఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండే ఆ స్వతంత్ర సిట్ విచారణ ద్వారా సత్యం వెలుగు చూస్తుందన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం విషయం వెల్లడైనప్పటి నుంచి సనాతన ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. ఇక గత పాలకులు నియమించిన టిటిడి బోర్డుల హయాంలో లడ్డూ ప్రసాదం కావచ్చు, >>2

## కొండపై వివిపి హడావుడి చేయొద్దు

### దేవుని దర్శనానికి అంతా సమానమే

### తిరుమలలో వివిపి సంస్కృతి తగ్గాలి

### పవిత్రత, నమ్మకం పెరిగేలా సేవలందించాలి

### టిటిడి అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



శనివారం తిరుమలలో టిటిడి అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**తిరుమల,అక్టోబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విఐపిలు వస్తే తిరుమలలో టిటిడి అధికారుల హడావుడి కనిపించకూడదని, విఐపిల సంస్కృతి తగ్గాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇదే విషయంగా టిటిడి అధికారులకు స్పష్టమైన నిర్దేశం చేశారు. తిరుమలలో ప్రశాంతతకు భంగం కలగకూడదని, కొండపై గోవిందనామస్మరణ తప్ప మరేదీ వినిపించకూడదని ఉద్ఘాటించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండాలి.ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని, భక్తుల పట్ల టిటిడి సిబ్బంది గౌవరంగా వ్యవహరించాలని సూచించారు. దేశవిదేశాల నుండి వచ్చిన భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని సంతృప్తిగా తిరిగి వెళ్లాలని, ఆ విధానం అమలు కావాలని అన్నారు. ఏడుకొండలవెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం ఉదయం పద్మావతివిశ్రాంతి భవనంలో తిరుమల ఆలయ పవిత్రత, తిరుమలలో భక్తుల సౌకర్యాలు, అన్నప్రసాదాలు, లడ్డూనాణ్యత, భక్తుల అభిప్రాయాల మేరకు టిటిడి అధికారుల పనితీరు, విఐపిల హడావుడి తదితర అంశాలపై గంటసమయం సమీక్షచేశారు.

రాష్ట్రదేవాదాయ శాఖామంత్రి ఆనంరామనారాయణ రెడ్డి, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితర అధికారులతో సిఎం చంద్రబాబునాయుడు సమావేశం నిర్వహించారు. టిటిడి అధికారులు ఎంతో పవిత్రమైన తిరుమల ఆలయ పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కొండపై నిత్యం గోవిందనామస్మరణ తప్ప మరోమాట వినిపించకూడదని మరోసారి స్పష్టంచేశారు. ఏ విషయంలోనూ టిటిడి అధికారులు రాజీపడొద్దని తెలిపారు. తిరుమలలో భవిష్యత్ నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళికలు చాలా అవసరమన్నారు.

నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలని హెచ్చరించారు. అటవీప్రాంతాన్ని 72శాతంనుండి 80 శాతానికి పైగా పెంచాలని, అటవీసంరక్షణ, అడవుల విస్తరణకు ఐదేళ్ల కార్యాచరణ రూపొందించి పనిచేయాలన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలుపై కూడా మరింతగా అధ్యయనం చేయాలన్నారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలని సిఎం సూచించారు. భక్తుల సూచనలు సలహాలు ఆధారంగా టిటిడి పనిచేయాలన్నారు. ముఖ్యంగా లడ్డూప్రసాదం, అన్నప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని, ఇది ఎల్లప్పుడూ కొనసాగాలన్నారు. మరింత మెరుగుపడాలని సూచించారు. ప్రసాదాల తయారీలో >>2

## 41 మంది ఐఎఫ్ఎస్ అధికారులు బదలీ

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో 41 మంది ఐఎఫ్ఎస్ అధికారులను రాష్ట్రప్రభుత్వం శుక్రవారం బదిలీచేసింది. పిసిసిఎఫ్ స్థాయి అధికారుల నుంచి డిఎఫ్ఒల వరకూ ఒకేసారి పెద్ద ఎత్తున స్థానచలనం కలిగించింది. రాష్ట్ర అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పిసిసిఎఫ్ క్యాడర్ అధికారులను ఇతర విభాగాలను ఇతర విభాగాలకు మార్చింది. పలు జిల్లాల డిఎఫ్ఓలను మార్చి వారి స్థానంలో ఇతర అధికారులను నియమించింది. గత ప్రభుత్వ హయాంలో ఆయిల్ ఫెడ్, గిడ్డంగుల సంస్థల్లో పనిచేసి వైకాపాతో అంటకాగిన శ్రీకంఠనాథరెడ్డిని విశాఖపట్నం చీఫ్ కన్జర్వేటర్ పోస్టు నుంచి బదిలీ చేసింది. ఆయనకు ఎక్కడా పోస్టింగు ఇవ్వలేదు. సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

గత ప్రభుత్వ హయాంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచారని వైకాపా నాయకుల అటవీభూముల ఆక్రమణలకు సహకరించారనే ఫిర్యాదులు ఎదుర్కొంటున్న చిత్తూరు జిల్లా డిఎఫ్ఓ చింతా చైతన్యకుమార్ రెడ్డిని సాధా >>2

## 203 సంస్థలకు భూకేటాయింపులు శుభపరిణామం

### -హోం మంత్రి అనిత



**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ జిల్లాల పారిశ్రామిక పార్కుల్లో 203 సంస్థలకు ఎపిఐఐసి భూములను కేటాయించడం శుభపరిణామమని హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. భూముల కేటాయింపులు జరిగిన పరిశ్రమల ద్వారా రూ.2349.86 కోట్ల పెట్టుబడులు 4300 మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మంతెన రామరాజును హోంమంత్రి అనిత అభినందించారు. మారిటైం బోర్డు కార్యాలయ సమీపంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఎపిఎంబి చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సైతం ఆమె హాజరయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రమాణ స్వీకారం సందర్భంగా హోంమంత్రి వారిని సత్కరించి అభినందనలు తెలియ జేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిశ్రమల ఏర్పాటు పోర్టుల అభివృద్ధితో రాష్ట్ర యువతకుపెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు అందించాలని హోంమంత్రి అనిత ఆకాంక్షించారు.

పోర్టు అభివృద్ధి పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు విరివిగా ఉద్యోగాలివ్వాలని హోంమంత్రి అనిత కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులు ఉండకూడదనే లక్ష్యంతో ఉద్యోగ ,ఉపాధి అవకాశాల కల్పన దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు.

## నమ్మిన వారికే శఠగోపం!

- రూ.కోట్లాది రుపాయలు అప్పులు చేసి అండర్ గ్రౌండ్‌లోకి
- అప్పులు ఎగ్గొట్టేందుకు ఐపి పెట్టిన వైనం
- ఇది ఆ నలుగురు అయ్యవార్ల బాగోతం
- అందులో ఇద్దరు సస్పెన్షన్, ఒకరు రిటైర్డ్
- మరొకరు చర్యల నుంచి తప్పించుకోవడానికి వీఆర్‌కు దరఖాస్తు
- దానిని తిప్పి పంపించిన జిల్లా విద్యాశాఖ

**అనంతపురం న్యూటౌన్, అక్టోంబర్ 5 ప్రభాతవార్త :** సమాజంలో ఏ వృత్తికి లేని గౌరవం కేవలం ఒక్క ఉపాధ్యాయ వృత్తికి మాత్రమే వుంది. అలాంటి గౌరమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులను నమ్మి అప్పులు ఇచ్చిన వారికే శఠగోపం పెట్టడం గమనార్హం. అందులో ఒకరు రిటైర్డ్ టీచర్ కాగా, మరో ఇద్దరు సస్పెండ్ అయ్యారు. మరొకరిపై పోలీసు కేసు నమోదు చేశారని బాధితులు వాపోతున్నారు. జిల్లాలోని రాప్తాడు జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న టీచర్ రమేష్ అనధికారికంగా, అక్రమంగా చిటీలు నడుపుతూ...దాదాపు రూ.3 కోట్లతో పరార్ అయ్యారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు. దీంతో ఆయన్ను దాదాపు 11 నెలల క్రితమే సస్పెండ్ చేశారు. ప్రస్తుతం బెయిల్‌పై వచ్చి హైదరాబాద్‌లోని తన నివాసం ఉంటున్నట్లు సమాచారం. అలాగే విడపనకల్లు మండలం హావళిగి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న గణితం టీచర్ కె.బద్రీనాథ్ దాదాపు రూ.5 కోట్లు అప్పులు చేసి ఆ అప్పులు తీర్చలేక దాదాపు మూడు నెలల నుండి అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లారు.

దీంతో నమ్మి అప్పులు ఇచ్చిన బాధితులు సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం పోలీసులు కేసు నమోదు చేశారని తెలిసింది. ఈ విషయంపై ఆ పాఠశాల హెచ్ఎం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి రిపోర్టుపంపకపోవడంతో ఆయనపై ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు ఉపాధ్యాయులు చర్చించు >>2


**జానీమాస్టర్ నేషనల్ అవార్డు రద్దు** 2లో


## హెజ్‌బొల్లా కొత్తచీఫ్‌నూ మట్టుబెట్టిన ఇజ్రాయెల్



### వైమానిక దాడుల్లో హాషీమ్ సైఫిద్దీన్ హతం

**బీరూట్, అక్టోబరు 5:** హెజ్‌బొల్లా చీఫ్ దివంగత హసన్ నస్రల్లా స్థానంలో కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తారని చెపుతున్న హాషీమ్ సైఫిద్దీన్‌కూడా దక్షిణ బీరూట్‌లోని వైమానిక దాడుల్లో హతమైనట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. గతంలో నస్రల్లాను లెబనాన్ రాజధాని బీరూట్‌లోనే ఇజ్రాయెల్ దళాలు హతమార్చిన సంగతి తెలిసిందే. ఇపుడు కొత్తగా ఐడిఎఫ్ నిర్వహించిన ఆపరేషన్‌లో హైర్యాంకింగ్ సభ్యులందరినీ మట్టుపెడుతోంది. తాజాగా హెజ్‌బొల్లా కాబోయే చీఫ్ సైఫిద్దీన్ కూడా ఐడిఎఫ్ దాడుల్లో హతమైనట్లు తెలుస్తోంది. బీరూట్ సబర్బన్‌లోని దాహే ప్రాంతంలో ఈ దాడులు జరిగినట్లుతెలుస్తోంది.

ఐఆర్‌జిసి ఖుద్స్ ఫోర్స్ కమాండర్ ఇస్మాయిల్ ఖాని కూడా ఈ దాడుల్లో తీవ్ర గాయాలపాలయినట్లు తెలుస్తోంది. ఆతనితోపాటే భూగర్భంలో సమావేశం అయిన ఇతర మిలిటెంట్ కమాండర్లను కూడా మొస్సాద్ ఐడిఎఫ్‌లు టార్గెట్‌చేసాయి. ముందురోజు రాత్రిపూట జరిపిన దాడుల్లోనే కొత్త చీఫ్ హతమైనట్లు ఐడిఎఫ్ ప్రకటించింది. కొత్తచీఫ్ హెజ్‌బొల్లా మిలిటరీ కార్యకలాపాలను పర్యవేక్షించేవాడని తేలింది. ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు చీఫ్‌గా వ్యవహరించేవాడు. ఇపుడు నస్రల్లా మరణంతో ఆతడి వారసుడిగా పగ్గాలు చేపట్టనున్న తరుణంలో సైఫిద్దీన్‌ను సులువుగానే మట్టుబెట్టామని ఇజ్రాయెల్ ప్రకటించింది. 2017 లోనే సైఫిద్దీన్‌ను >>2

## హర్యానాలో కాంగ్రెస్ హవా!

### జమ్ము-కాశ్మీర్‌లో హంగ్?

### హర్యానా పోలింగ్ ముగియగానే వెలువడిన ఎగ్జిట్ పోల్స్

### అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కడుతున్న మెజారిటీ సర్వేలు

### దశాబ్దం తర్వాత ఎన్నిక జరిగినా, కాశ్మీర్‌లో ఏ పార్టీకి కనిపించని స్పష్టమైన మెజారిటీ!



హర్యానాలోని రోహతక్‌లో ఓ పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే రెండురాష్ట్రాలకు సంబంధించి ఎన్నికల ఫలితాల విశ్లేషణలు జోరందుకున్నాయి. ఎగ్జిట్‌పోల్స్ నివేదికలను చూస్తే జమ్ముకాశ్మీర్‌లో హంగ్ వచ్చేటట్లు కనిపిస్తుంటే హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి సానుకూల అవకాశాలున్నాయని సర్వేలు తేటతెల్లంచేసాయి. హర్యానాలో బిజెపి మూడోసారి పగ్గాలుచేపట్టేందుకు సిద్ధం అవుతూ అందుకుతగిన కార్యాచరణను అమలుచేసింది. అయినా కూడా ప్రభుత్వ వ్యతిరేకత సిఎం మార్పు వంటివి కొంతమేర ఆ పార్టీకి సమస్యలు తెచ్చిపెట్టాయి. అలాగే రెజ్లర్ల ఆందోళన, రైతుల >>2

# బాధ్యతలు స్వీకరించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు



## మారిటైమ్ బోర్డుకు దామచర్ల

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి మారిటైం బోర్డ్ చైర్మన్‌గా దామచర్ల సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని మారిటైం బోర్డ్ కార్యాలయంలో దామచర్ల సత్యనారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



## ఎపిఐఐసి చైర్మన్‌గా మంతెన

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిఐఐసి చైర్మన్‌గా మంతెన రామరాజు బాధ్యతలు స్వీకరించారు. మంత్రి కొల్లురవీంద్ర ఎపిఐఐసి కార్యాలయానికి వెళ్లి సత్కరించారు. ఉన్నతవిలువలతో రాజకీయం చేసే రామరాజు నాయకత్వంలో పెట్టుబడులకు గమ్యస్థానంలా ఎపి మారుబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎపి సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా మన్నే సుబ్బారెడ్డి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా మన్నే సుబ్బారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు శుభాకాంక్షలురాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. తెలిపారు. విజయవాడలోని ఎపి సీడ్ కార్పొరేషన్ కార్యాలయంలో మన్నే సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందించి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో హైడ్రాకు చట్టబద్ధత

## జిహెచ్ఎంసి చట్టంలో సవరణలకు గవర్నర్ ఆమోదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు5:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ సంచలనంగా మారిన హైడ్రాకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా చట్టబద్ధత కల్పించింది. జిహెచ్ఎంసి చట్టం 1955ను సవరిస్తూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేయడంతో ప్రభుత్వం తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు,చెరువులు,కుంటలు,నాళాల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చింది. తాజాగా హైడ్రా ఆర్డినెన్స్‌కు రాజ్‌భవన్ నుంచి ఆమోదం లభించడంతో ఇకపై హైడ్రా మరింత పవర్ ఫుల్‌గా మారనుంది. ఆర్డినెన్స్‌కు గ్రీన్ సిగ్నల్ రావడంతో హైడ్రాకు ప్రత్యేక అధికారాలు సంక్రమించాయి. జిహెచ్ఎంసి చట్టంలో కొత్తగా 374(బి) సెక్షన్‌ను చేర్చినట్లు గెజిట్‌లో పేర్కొంది. ఈ సెక్షన్ ద్వారా హైదరాబాద్ మహా నగరంలో ప్రభుత్వ ఆస్తులు,నీటి వనరులు,రహదారుల పరిరక్షణ కోసం ఆధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెట్టింది. హైదరాబాద్ మహానగర భౌగోళికంగా 650 చదరపు కిలోమీటర్ల విస్తరించి ఉండటం, జీవనోపాధి, ఆర్థిక, పారిశ్రామిక కార్యకలాపాలు,ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఉత్తమ నివాసయోగ్యమైన నగరాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్నట్లు గెజిట్‌లో వెల్లడించింది. ఫార్మా,బయోటెక్నాలజీ,ఐటి,ఐటిఇఎస్ మొదలైన రంగాలలో హైదరాబాద్ నగరం ప్రాధాన్యత నిస్తూ పెట్టుబడుల గమ్మస్థానంగా మారిందని, ప్రగతి శీల విధానాల ద్వారా రాబోయే కాలంలో మరిన్ని సంస్థలు ముందుకు వస్తున్నట్లు తెలిపింది.

ఈ పరిస్థితుల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు నగరాన్ని అలతాకుతలం చేస్తుండటంతో వాటి నిర్వహణ కోసం ప్రత్యేక వ్యవస్థ అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ప్రకృతి వైపరీత్యాలను,విపత్తులను ఆ వ్యవస్థ ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చుని,నీటి వనరులు, పార్కులు,ప్రభుత్వ స్థలాలు,విలువైన ఆస్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసే ఏజెన్సీ ద్వారా అక్రమణలకు గురికాకుండా అడ్డుకోవచ్చుని గెజిట్‌లో పేర్కొంది. విపత్తులు,ఆస్తుల రక్షణ కోసం ప్రత్యేక ఏజెన్సీ సేవలను వినియోగించుకోవాలంటే జిహెచ్ఎంసీ చట్టం 1955కు అవసరమైన సవరణలు చేయడం తప్పనిసరిగా పరిగణించాలని భావంచింది. అసెంబ్లీసమావేశాలు లేనందున గవర్నర్ తక్షణ ఆమోదం కోసం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 213 క్లాజ్ 1 ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్డినెన్స్-2024ను పంపింది,ప్రధాన చట్టంలోని సెక్షన్ 374 ఏ తర్వాత కొత్త సెక్షన్‌గా ప్రభుత్వ ఆస్తులను రక్షించే అధికారం కల్పిస్తూ '374-బి'ని చేరార్చారు. ఆ సెక్షన్ కింద ఏజెన్సీకి అధికారం ఇవ్వడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. కార్పొరేషన్ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రహదారులను,నీటి వనరులు, ప్రభుత్వ స్థలాలు,పార్క్‌ల రక్షణ ఆ ఆర్టినెన్స్ తీసుకొచ్చింది. జులై 19న హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 99ను విడుదల చేసింది. హైదరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలోని ఓఆర్ఆర్ వరకు హైడ్రా పరిధిలోకి తీసుకొస్తూ రెండు నెలలుగా చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

ఈ క్రమంలో హైడ్రా చట్టబద్ధతపై అనేక ప్రశ్నలు లేవనెత్తడం, న్యాయస్థానాలు కూడా ప్రశ్నించడంతో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ఆర్డినెన్స్‌కు అనుగుణంగా జీవో 99లోనూ మార్పులు జరగనున్నాయి. దీంతో హైడ్రాకు మరిన్ని అధికారాలు సమకూరనున్నాయి. కాగా,హైడ్రాకు చట్టబద్ధత లేదంటూ విపక్షాల నేతలు విమర్శలు చేస్తుండటం,హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేస్తున్న సమయంలోనే ప్రభుత్వ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలపడం విశేషం.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 05/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 102503
2nd Prize Rs.7000/- 70410
3rd Prize Rs.3500/-
04124 14383 27925 37397 66255
67700 78025 80983 87650 98385
4th Prize Rs.200/-
1437 2696 3079 4505 5881
6001 7356 8200 8288 9110
5th Prize Rs.100/-
0244 1459 2303 2695 4227
4981 6090 7687 8057 8311
6th Prize Rs.50/-
0017 1577 3284 5427 7586 8591
0051 1656 3412 5462 7710 8941
0072 1958 3436 5477 7720 9041
0123 2153 3645 5764 7845 9125
0169 2245 4006 5967 7901 9160
0298 2330 4033 5978 7929 9174
0375 2431 4097 6062 7964 9274
0388 2433 4141 6124 8001 9395
0411 2639 4346 6130 8149 9450
0430 2692 4499 6139 8167 9635
0507 2714 4514 6294 8225 9884
0520 2790 4584 6405 8287 9943
0802 2860 4643 6754 8304 9948
0897 2866 4670 6779 8391 9953
1220 3084 4868 6848 8425 9977
1345 3171 5121 7222 8518
1370 3224 5342 7503 8572

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 244454
2nd Prize Rs.7000/- 31463
3rd Prize Rs.3500/-
01366 17633 25253 37930 55154
61627 62302 70864 79064 96905
4th Prize Rs.200/-
0473 1820 4043 4342 5569
6699 7650 9199 9200 9203
5th Prize Rs.100/-
1385 1458 3215 3757 3959
4026 4755 5542 6757 9733
6th Prize Rs.50/-
0102 1763 4062 5335 6504 8196
0198 1840 4078 5354 6542 8211
0275 2160 4195 5380 6578 8483
0313 2161 4226 5475 6582 8666
0347 2230 4345 5502 6588 8700
0354 2370 4519 5522 6612 8805
0492 2380 4731 5556 6811 8885
0562 2523 4783 5572 7056 8897
0738 2771 4790 5611 7579 8913
0792 2799 4792 5725 7621 9198
1219 2883 5012 5787 7624 9236
1333 3487 5056 6192 7698 9286
1373 3542 5067 6206 7706 9297
1418 3624 5113 6249 7718 9417
1476 3662 5266 6283 7847 9848
1519 3674 5267 6362 7950
1678 3727 5285 6414 8111

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 529185
2nd Prize Rs.7000/- 89589
3rd Prize Rs.3500/-
14042 23855 36444 49368 54621
78891 80488 91550 93292 97107
4th Prize Rs.200/-
0424 3547 4475 5316 5825
7495 8180 8726 8757 9519
5th Prize Rs.100/-
0325 1239 1927 2314 4780
4808 4991 5243 6413 8240
6th Prize Rs.50/-
0064 1788 3555 5020 6534 8004
0207 1835 3558 5134 6605 8064
0226 2082 3730 5141 6612 8082
0395 2247 3766 5156 6702 8124
0498 2283 3829 5522 6746 8134
0638 2556 3856 5561 6794 8230
0807 2573 3947 5647 6878 8491
0853 2575 3979 5702 6918 8736
0860 2704 4022 5805 6960 9175
1082 2714 4206 5828 7155 9229
1146 2791 4219 5937 7207 9491
1192 2852 4476 5989 7436 9669
1241 3044 4708 6007 7689 9717
1340 3061 4768 6046 7733 9771
1493 3232 4850 6066 7868 9938
1544 3285 4854 6085 7896
1561 3515 4931 6268 7943

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 333774
2nd Prize Rs.7000/- 00395
3rd Prize Rs.3500/-
02075 03630 08929 33928 49320
53130 66634 72998 89945 96912
4th Prize Rs.200/-
3160 3267 3847 4733 5538
6252 6959 9091 9340 9958
5th Prize Rs.100/-
0746 2912 3290 4312 4977
6331 6755 7322 8492 8879
6th Prize Rs.50/-
0091 1658 3864 5434 6969 8835
0143 1825 3916 5492 7013 8861
0262 1868 3944 5557 7371 8894
0575 2014 4033 5579 7513 8934
0798 2246 4036 5715 7519 8947
0878 2451 4047 5817 7593 9055
1011 2633 4113 5989 7654 9082
1019 2812 4143 6157 7772 9177
1120 3127 4163 6171 7850 9178
1153 3155 4235 6319 7976 9359
1183 3266 4303 6487 7989 9368
1288 3317 4536 6524 7994 9660
1361 3402 4541 6612 8193 9748
1494 3545 4809 6617 8602 9801
1567 3691 5095 6650 8607 9802
1576 3738 5395 6834 8691
1603 3808 5424 6930 8695

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 607738
2nd Prize Rs.7000/- 15390
3rd Prize Rs.3500/-
00004 03663 34141 50979 61209
71476 73202 77242 81236 85525
4th Prize Rs.200/-
0791 2551 3049 3330 3752
4095 4231 6127 8059 8263
5th Prize Rs.100/-
1814 2395 2887 4405 4999
5211 5383 6956 8337 8725
6th Prize Rs.50/-
0281 1332 4129 5524 6984 8459
0336 1405 4216 5611 7045 8523
0354 1482 4382 5694 7301 8545
0471 1585 4542 5780 7351 8718
0484 1733 4658 5846 7438 8842
0566 1807 4861 5989 7476 8843
0593 1909 4922 6005 7627 8983
0771 2050 4943 6036 7634 9158
0774 2165 4990 6065 7677 9375
0784 2375 5150 6276 7811 9406
0975 2431 5175 6350 7873 9494
1169 3039 5193 6433 8119 9501
1194 3212 5259 6435 8168 9593
1238 3522 5285 6552 8224 9794
1263 3846 5337 6653 8330 9913
1274 3847 5340 6699 8332

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 719810
2nd Prize Rs.7000/- 25232
3rd Prize Rs.3500/-
04905 33698 36149 39222 40951
52892 54446 65412 67012 74759
4th Prize Rs.200/-
1287 2173 2856 4191 4487
7230 7268 8557 9089 9915
5th Prize Rs.100/-
0735 1210 1630 1721 2740
2831 6474 6723 6881 8484
6th Prize Rs.50/-
0081 1647 3265 5173 6402 8842
0106 1779 3414 5197 6491 8924
0187 1812 3540 5214 6684 8975
0341 1880 3548 5229 6769 9055
0472 2011 3555 5360 7118 9078
0526 2092 3654 5486 7501 9180
0701 2133 3680 5490 7571 9318
0738 2155 3718 5565 7673 9551
0830 2192 3877 5706 7706 9582
0891 2410 3909 5822 7806 9603
0905 2429 4158 5827 8078 9674
0934 2486 4281 5876 8178 9677
1219 2601 4562 6010 8185 9682
1245 2658 4657 6020 8241 9753
1474 2712 4677 6089 8630 9902
1487 2753 4694 6134 8715

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 459700
2nd Prize Rs.7000/- 52415
3rd Prize Rs.3500/-
01073 01659 09171 45124 45130
46388 52239 77692 79879 93215
4th Prize Rs.200/-
0874 1396 1923 4126 4525
5076 5990 6239 7045 9011
5th Prize Rs.100/-
1385 1889 2542 2561 3019
4041 4127 6714 9495 9546
6th Prize Rs.50/-
0068 1960 4097 5422 6506 8411
0139 2128 4184 5481 6636 8469
0396 2140 4241 5564 6700 8706
0511 2263 4403 5788 7115 8841
0585 2343 4564 5818 7318 8873
0587 2541 4868 5824 7382 8909
0614 2650 4884 5949 7418 8932
0983 2706 4909 5997 7427 8960
1072 2803 4917 6046 7568 9009
1075 3079 4928 6098 7590 9040
1360 3122 4959 6248 7740 9160
1416 3638 5030 6257 8103 9435
1494 3682 5069 6304 8114 9559
1506 3762 5089 6311 8255 9746
1691 3785 5143 6373 8305 9855
1713 3820 5145 6398 8392
1870 4081 5279 6450 8397

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 937178
2nd Prize Rs.7000/- 15060
3rd Prize Rs.3500/-
07152 14210 15962 33015 33676
39294 41809 73463 76932 87093
4th Prize Rs.200/-
0478 0502 0782 1455 1973
3706 4647 6674 6849 8751
5th Prize Rs.100/-
2196 3546 4426 4797 4850
5831 6500 7430 7544 9153
6th Prize Rs.50/-
0164 2133 3984 6030 7739 9036
0173 2143 4083 6109 7747 9091
0597 2203 4112 6565 7810 9126
0680 2205 4332 6630 8093 9252
0721 2277 4786 6701 8135 9346
0742 2440 4806 6806 8191 9349
0822 2482 4835 6877 8261 9393
0959 2590 4927 6926 8462 9430
1018 3000 5164 7033 8481 9434
1076 3131 5435 7176 8497 9554
1228 3306 5567 7186 8501 9623
1266 3327 5608 7329 8587 9628
1381 3384 5752 7341 8657 9634
1641 3482 5753 7367 8705 9899
1758 3506 5781 7394 8739 9972
1982 3688 5858 7407 8816
2123 3730 5861 7690 8943

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 579959
2nd Prize Rs.7000/- 54382
3rd Prize Rs.3500/-
01042 01486 20289 32437 37695
55845 82222 83861 92098 96814
4th Prize Rs.200/-
0497 2580 4929 5344 7920
8521 8837 8999 9370 9416
5th Prize Rs.100/-
2052 2881 2936 5211 5606
6070 6852 8402 9800 9936
6th Prize Rs.50/-
0009 1706 3330 4613 6481 8910
0099 1749 3405 4860 6636 9034
0206 1754 3409 5137 6732 9063
0229 1802 3427 5196 7226 9076
0234 1925 3629 5199 7227 9141
0278 2039 3696 5234 7232 9250
0336 2043 3752 5291 7310 9331
0532 2119 3795 5383 7361 9482
0568 2165 3908 5618 7416 9561
0744 2482 3956 5770 7815 9592
0746 2618 4076 5876 7916 9668
0883 2620 4103 6005 8454 9796
0928 2986 4238 6057 8502 9941
1209 2995 4374 6143 8690 9979
1334 3059 4439 6324 8710 9991
1522 3062 4500 6459 8726
1525 3066 4523 6472 8862

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 283999
2nd Prize Rs.7000/- 16359
3rd Prize Rs.3500/-
07836 46984 50268 55657 69568
77786 88441 89239 96163 98510
4th Prize Rs.200/-
1357 1572 1946 2154 4356
5630 6744 7712 8194 9754
5th Prize Rs.100/-
1304 2365 3479 3972 4599
4720 4895 5647 6203 8652
6th Prize Rs.50/-
0069 1351 3364 5206 7067 8617
0076 1392 3676 5218 7105 8647
0152 1450 3685 5287 7117 8839
0187 1621 3693 5350 7168 8857
0251 1815 3883 5429 7169 8886
0352 1948 4044 5645 7546 8905
0450 2065 4114 5774 7593 9092
0706 2260 4246 5815 7923 9189
0710 2314 4296 5829 7976 9199
0836 2696 4297 6042 8004 9228
0933 2821 4313 6175 8122 9240
0940 2867 4453 6403 8241 9439
0944 2964 4587 6417 8253 9451
1150 2999 4758 6703 8274 9655
1206 3086 4840 6766 8300 9990
1230 3193 4937 6807 8335
1274 3319 4954 6980 8612

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 436434
2nd Prize Rs.7000/- 58532
3rd Prize Rs.3500/-
14354 25281 25903 36882 47436
47744 69379 71352 82224 93746
4th Prize Rs.200/-
1901 1936 5440 5757 6224
7102 7278 9101 9310 9393
5th Prize Rs.100/-
4221 4460 5172 6991 7161
7502 7686 8168 8611 8872
6th Prize Rs.50/-
0022 2114 4226 5615 7371 8955
0055 2213 4332 5643 7610 9003
0089 2338 4389 5714 7703 9176
0152 2451 4498 5843 7754 9243
0294 2485 4522 5937 7833 9244
0387 2594 4559 6039 7888 9252
0461 2661 4603 6112 8141 9286
1161 2803 4651 6163 8151 9309
1288 3027 4966 6252 8153 9346
1574 3120 5003 6308 8184 9690
1607 3238 5065 6382 8332 9801
1673 3366 5098 6482 8334 9847
1791 3459 5277 6510 8538 9852
1867 3821 5318 6693 8688 9932
2007 3860 5322 6821 8782 9958
2021 3896 5355 6897 8857
2105 4169 5369 7096 8921

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 768238
2nd Prize Rs.7000/- 92874
3rd Prize Rs.3500/-
13462 24325 24932 35743 46744
57313 57773 68711 79958 92221
4th Prize Rs.200/-
0187 0301 2585 3253 3734
4323 5560 6508 6588 7417
5th Prize Rs.100/-
0525 0804 2779 3694 3855
4158 6042 6836 8962 9279
6th Prize Rs.50/-
0000 1292 3478 4978 6559 8920
0016 1553 3490 5028 6867 8972
0191 1555 3610 5047 6872 9083
0257 1699 3687 5204 7113 9133
0374 1715 3750 5542 7346 9175
0430 1971 3793 5571 7464 9185
0746 2260 4270 5643 7529 9203
0805 2505 4303 5651 7589 9347
0820 2526 4375 5716 7690 9613
0939 2724 4581 5725 7785 9655
0951 2879 4613 5729 7856 9753
0989 2907 4619 5851 7871 9813
1010 2956 4634 6073 7953 9889
1036 3079 4670 6089 8733 9970
1100 3142 4763 6310 8735 9978
1114 3177 4863 6446 8765
1227 3406 4970 6528 8797

# సుప్రీం తీర్పు సబబే

>> స్వామివారికి చేసే కైంకర్యాలు కావచ్చు అన్న ప్రసాదం కావచ్చు అన్నింటిలోనూ నాణ్యత ప్రమాణాలు లోపించాయనే భక్తులు ఆవేదనను పరిగణనలోకి తీసుకోవాలన్నారు పవన్ కల్యాణ్ పవిత్ర క్షేత్రం తిరుమలలో గత పాలక మండళ్లు చేసిన నిర్ణయాలు వారి పాలన తీరును సమగ్రంగా సమీక్షించి సంస్కరించే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయాలకు అపవిత్ర చర్యలకు కారకులైన వారిని నిబంధనల ప్రకారం బాధ్యులను చేస్తామంటూ ఓ ప్రకటనలో హెచ్చరించారు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్.

# జానీమాస్టర్ నేషనల్ అవార్డు రద్దు



**హైదరాబాద్, అక్టోబరు 5:** మహిళా కొరియోగ్రాఫర్‌పై అత్యాచారంకేసులో జైలుకువెళ్లిన జానీ మాస్టర్‌కు బెయిల్ లభించినప్పటికీ ఆయనకు అవార్డు దక్కలేదు. జాతీయ స్థాయిలో ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా వచ్చిన అవార్డును రద్దుచేయాలని పలువురు కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసారు. ఆతనిపై పోక్సో కేసు నమోదుచేయడంతో అవార్డు కమిటీ గౌరవాన్ని రద్దుచేస్తూ నిర్ణయం ప్రకటించింది.

బెస్ట్ కొరియోగ్రఫీకిగాను 2022 జాతీయ చలనచిత్ర అవార్డుకు ఎంపికైన జానీ బాషా న్యూఢిల్లీలోజరిగిన అవార్డు వేడుకకు హాజరు కావడానికి మధ్యంతర బెయిల్ పొందారు. ఆతడు ఈనెల 8వతేదీన అవార్డును అందుకోవాల్సి ఉంది. కానీ రద్దుతో ఇపుడు ఆతని బెయిల్‌కూడా రద్దయే పరిస్థితులు ఉత్పన్నంఅయ్యాయి. తమిళ చిత్రం తిరుచిత్రాం బళంలో నిర్వహించిన కొరియోగ్రఫీకగాను జానీమాస్టర్‌కు అవార్డు నిచ్చింది. అయితే ఈ అవార్డు స్వీకారం కోసమే తనకు బెయిల్ ఇవ్వాలని జానీ మాస్టర్ అభ్యర్థించారు. అయితే రంగారెడ్డి కోర్టులో న్యాయమూర్తి తిరిగి 11వ తేదీ లొంగిపోవాలన్న షరతుపై బెయిల్ ఇచ్చారు. ఇపుడు ఏకంగా నేషనల్ అవార్డునే రద్దుచేయడంతో జానీ మాస్టర్ విధిగాకోర్టులో లొంగిపోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.



శనివారం మహారాష్ట్ర వాసింలోని జగదాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రధాని మోడీ

# భారీ పెట్టుబడులు

>> లని ప్రభుత్వం నిర్ణయించింది. పెట్టుబడి, టర్నోవర్ ఆధారంగా ఈ పరిశ్రమలను గుర్తించనుంది. ఫిక్స్‌డ్ కాస్ట్ సబ్సిడీ కింద వాటికి స్టాంపుడ్యూటీ, క్యాపిటల్ సబ్సిడీ ఇవ్వనుంది. ఆపరేటింగ్ కాస్ట్ కింద ఎస్‌జీఎస్టీ రియంబర్స్‌మెంట్, స్కిల్ అప్‌గ్రేడేషన్‌ఖర్చు, లోకల్ ప్రొక్యూర్‌మెంట్ సబ్సిడీ కింద ప్రభుత్వం భరించనుంది. విద్యుత్ ఛార్జీల రాయితీ యూనిట్‌కు రూపాయి ఇవ్వనుంది. ఎనిమిది కీలకాంశాల ఆధారంగా రాష్ట్రంలోని ఎంఎస్ఎంఇ రంగానికి ఊపిరి పోయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎంఎస్ఎంఈల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాలను కల్పించడం. కొత్తగా ఏర్పాటుచేసే వారికి మార్గదర్శకత్వం చేయడం. యూనిట్ స్థాయిలో పోటీతత్వాన్ని పెంచడం. వాటి ఆర్థిక అవసరాల తీర్చే తగిన మార్గాలను సూచించడం. స్థిరత్వం కల్పించడంతోపాటు ఉత్పత్తుల విక్రయాలకు అవకాశాలను కల్పించడం. ఎగుమతులను ప్రోత్సహించడం. క్లస్టర్ల ఆధారంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం. వాటి అభివృద్ధి సంబంధించిన కీలకాంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం. కొత్తగా ఏర్పాటుచేసే పరిశ్రమలతోపాటుఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న ఎంఎస్ఎంఇలను వ్యవస్థీకృతం చేయడం. ఉత్పత్తుల న్యాణ్యత పెంచడంతోపాటు కాలుష్యాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించడం. రాష్ట్రంలో తయారైన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలను కల్పించేలా సహకారం. రాష్ట్రంలో 100 ఎంఎస్ఎంఇ పార్కులను అభివృద్ధి చేయడం. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు పిపిపి విధానంతో ప్రైవేటువ్యక్తులనూ భాగస్వాములను చేయడం. పోటీ ధరలకు అనుగుణంగా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే అంశాలకు ప్రాధాన్యమివ్వడం. ఎంఎస్ఎంఇలకు మేలు కలిగించే పథకాలపై అవగాహన ఉత్పత్తి రంగంలో వస్తున్న అధునాతన సాంకేతికత వినియోగం. రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహించడం, దీనివల్ల ఉత్పత్తివ్యయం తగ్గించే ప్రయత్నం. అన్ని ఎంఎస్ఎంఇలకు టెక్నాలజీ అప్‌గ్రేడ్ కాస్ట్ 20 శాతం చొప్పున, 100 శాతం ఎస్‌జీఎస్టీ రియంబర్స్‌మెంట్ ఇవ్వనున్నారు.

# మట్టుబెట్టిన ఇజ్రాయెల్

>> అమెరికా విదేశాంగశాఖ అంతర్జాతీయ ఉగ్రవాదిగా నిషేధిత జాబితాలోప్రకటించింది. నస్రల్లాకు వరుసకు సోదరుడు అయ్యే సైఫిద్దీకి వస్తే హెజ్‌బొల్లా లక్ష్యాలు మారిపోతాయని ముందే ఊహించిన ఇజ్రాయెల్ టాప్ కమాండర్లందరినీ హతమార్చే టార్గెట్‌తో ఉంది. అందులోభాగంగానే ఇపుడు కాబోయే కొత్తచీఫ్‌ను కూడా హతమార్చిందని తెలుస్తోంది. ఇజ్రాయెల్ దళాలు లెబనాన్‌లో క్షేత్రస్థాయి దాడులు ప్రారంభించాయి. దక్షిణ లెబనాన్ హెజ్‌బొల్లాకు అత్యంత పట్టున్న ప్రాంతం. దేశవ్యాప్తంగా బాంబులు కురిపిస్తున్న ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్‌పై దృష్టిసారించింది. ప్రత్యేకకమాండో దళాలు భూగర్భ సొరంగాల్లో సమావేశాలునిర్వహిస్తున్న కమాండర్లపై ఫోకస్ పెంచారు.

ఐడిఎఫ్ ఇపుడు తాజాగా హెజ్‌బొల్లా మౌలిక వనరులు, సిబ్బంది, స్థావరాలపైనే దృష్టిపెట్టి అనేక మందిని హతమార్చింది. కాగా శుక్రవారం రాత్రి ఇరాన్ కమాండర్లతోపాటు హెజ్‌బొల్లా టాప్ మిలిటెంట్లందరూ సమావేశం అవు తున్నారన్న సమాచారం సేకరించిన ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక దాడుల్లో కాబోయే కొత్తచీఫ్ చనిపోయినట్లు ఇజ్రాయిల్ టెలివిజన్లుప్రకటించాయి.

# నమ్మిన వారికే శఠగోపం!

>> కుంటున్నారు. అయితే ఆ టీచర్ మాత్రం శాఖపరమైన చర్యలు నుంచి తప్పించుకోవడానికి వాలంటీర్ రిటైర్డ్ మెంట్ (వీఆర్ఎస్) కోసం దరఖాస్తును డిఇఒకు పోస్టు ద్వారా గత వారంలో పంపించినట్లు తెలిసింది. అయితే ఆ లెటర్‌కు సంబంధిత పత్రాలు జత చేయకపోవడంతో దానిని వెనక్కి పంపించారు. అంతే కాకుండా అనంతపురంలోని ఆర్ఎంహెచ్ఎస్‌లో పనిచేస్తున్న బయాలజీ టీచర్ కాక్ల దివాకర్ నాయుడు అనధికారికంగా గత కొంత కాలంగా చిటీలు, వడ్డీ వ్యాపారం చేస్తూ దాదాపు రూ.12 కోట్లు అప్పులు చేసి గత కొన్ని నెలలుగా ఎవరికి కనిపించకుండా అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. దీంతో బాధితులు అనంతపురం వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లోఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. దీంతో ఆయన్ను జిల్లా విద్యాశాఖ సస్పెండ్ చేసింది. అంతే కాకుండా తాడిమర్రి జెడ్పీహెచ్ఎస్‌లో తెలుగు టీచర్‌గా పనిచేసి మూడేళ్ల క్రితం పదవీ విరమణ పొందిన కృష్ణమూర్తి దాదాపు రూ.3 కోట్లు అప్పులు చేసి వాటిని తీర్చకుండా ఐపీ పెట్టడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. అంతే కాకుండా చిటీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, ఇలా ఆ నలుగురు టీచర్లు అక్రమ సంపాదన కోసం అనధికారింగా, అక్రమంగా చిటీలు, రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారం చేస్తూ తన వృత్తికే చెడ్డపేరు తీసుకువచ్చారు. వీరికే క్రమశిక్షణ లేదు...ఇక విద్యార్థులకు ఏమి క్రమశిక్షణ నేర్పిస్తారని బాధితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలా నమ్మిన వారికే ఆ నలుగురు టీచర్లు శఠగోపం పెట్టడం విద్యాశాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తమకు రావాల్సిన అప్పు డబ్బులను వెనక్కి ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.

# బదలీ

>> రణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని నిర్దేశించింది. మరికొందరు అధికారులకు అటవీ శాఖలో కాకుండా ఇతర ప్రభుత్వ విభాగాల్లో పోస్టింగులిచ్చింది. ఈ మేరకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు.

## వారం - వర్జ్యం

తేదీ : 06-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ ఉ.7.50,
విశాఖ, రా.12.10
వర్జ్యం ఉ.4.33-6.18,
దు.సా.4.22-5.10
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.15-6.50
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి సంతోషకరమైన వార్తలు అందుకొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** సంగీత సాహిత్యా విషయాలలో ఆసక్తి చూపుతారు. రుణవత్తిడుల నుండి బయటపడతారు.

**సింహం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. బాంధవ్యాల యత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** పోటీపరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. రాజకీయ, కళారంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. వృత్తివ్యాపారాలు విస్తరిస్తారు.

**వృశ్చికం:** స్థలాలు క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం:** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మీనం :** ఉద్యోగయత్నాలు కలిసి వస్తాయి. రాజకీయ, పారిశ్రామిక, వైద్య రంగాల వారికి యోగదాయకంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కొండపై విఐపి హడావిడి చేయొద్దు

>> వాడే పదార్థాల నాణ్యత బాగుండాలని, అత్యుత్తమ నాణ్యత పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులకు సూచించారు.

టిటిడి సిబ్బంది దేశవిదేశాల నుండి వచ్చే భక్తులను గౌరవించుకోవాలని, దురుసుప్రవర్తన అనేకది ఎక్కడా ఉండ కూడదన్నారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుండి తిరిగి వెళ్లాలన్నారు. తిరుమల పేరు చెబితే ఏడుకొండలస్వామి వైభవం, ఆధ్యాత్మికత మాత్రమే చర్చకురావాలని అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో శ్రీవారిసేవ స్వచ్ఛందసేవ మరింత బలోపేతం చేయాలని, తద్వారా భక్తులకు సేవకులద్వారా చక్కటి సేవలం దించే అవకాశం కలుగుతుందని ప్రత్యేకంగా చంద్రబాబు టిటిడి అధికారులకు సూచించడం గమనార్హం.

తిరుపతిలో సూపర్ స్పెషాలిటీ సేవలందిస్తున్న స్విమ్స్ ఆస్పత్రి పనితీరు, వైద్యసేవలు మెరుగుపరచాలన్నారు.

# హర్యానాలో కాంగ్రెస్ హవా!

>> ఆందోళనలు కూడా అధికార బిజెపికి చేటు తెచ్చినట్లే తెలుస్తోంది. ఈప్రకారం చూస్తే హర్యానాలో కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇక జమ్ముకాశ్మీర్‌పరంగా అయితే దాదాపు దశాబ్దకాలం తర్వాత హిమాలయ రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. 370వ అధికరణం రద్దు తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికలు కావడంతో అందరిదృష్టి ఈ రాష్ట్రంపైనే పడింది. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇస్తామని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని, కాశ్మీరీ పండిట్‌లకు ప్రాధాన్యత కల్పించి వారికి పూర్తి భద్రత కల్పిస్తామన్న హామీలతో బిజెపి జమ్ముప్రాంతంలో కొంతమేర బాహాటంగానే పట్టుసాధించింది. అయితే కాశ్మీర్ సమస్యకురాగానే అక్కడప్రాంతీయ పార్టీల హవా కనిపించింది. కాంగ్రెస్, ఎన్సీపీ కలయిక కొంత బిజెపికి చేటుతెచ్చింది. అలాగే మరోవైపునుంచి మెహబూబా ముఫ్తీ పిడిపి కూడా గట్టిపోటీని ఇచ్చింది. ఈపరిస్థితుల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అక్కడ హంగ్ అసెంబ్లీ తప్పదని ఎగ్జిట్‌పోల్స్ స్పష్టంచేస్తున్నాయి. ఇక హర్యానాలో అయితే మొత్తం 90స్థానాల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్‌కే దక్కుతాయని తేలింది. 46 మ్యాజిక్ ఫిగర్‌ను ఏపార్టీ అయినా చేరుకోవాలి. ఫలితాలు ఈనెల 8వ తేదీ వెలువడనున్నాయి.

| రాష్ట్రం | సర్వే సంస్థపేరు | కాంగ్రెస్ | బిజెపి | జెజెపి | ఆప్ |
|---|---|---|---|---|---|
| హర్యానా | | | | | |
| మ్యాట్రిక్స్ | 56-62 | 18-24 | 0-03 | -- | -- |
| పోల్ ఆఫ్ పోల్స్ | 59 | 22 | 02 | -- | -- |
| దైనిక్ భాస్కర్ | 44-54 | 15-29 | 0-01 | 0-1 | 4-9 |

| రాష్ట్రం | సర్వేసంస్థ | కాంగ్రెస్ | బిజెపి | పిడిపి | ఇతరులు |
|---|---|---|---|---|---|
| జమ్ముకాశ్మీర్ | | | | | |
| దైనిక్‌భాస్కర్ | 35-40 | 20-25 | 4-7 | 12-16 | -- |
| ఇండియా టుడే | 40-48 | 27-32 | 6-12 | 6-11 | -- |
| సీ ఓటర్ | | | | | |



## అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గామాత

**తిరుపతి,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో జరుగుతున్న దేవీనవరాత్రి ఉత్సవాల్లో శనివారం అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా ఆలయ అర్చకులు అలంకరింపజేశారు. ఉదయం అమ్మవారిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు ,నివేదనలు సమర్పించారు. అనంతరం మందిరంలో అమ్మవారి అన్నపూర్ణాదేవిగా కొలువుదీర్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ దంపతులు ప్రత్యేకంగా భక్తులకు సౌకర్యాలు కల్పించారు. అన్నప్రసాద వితరణ జరిగింది.

## అసైన్డ్ భూముల తవ్వకాల జీఓ వెనక్కు తీసుకోండి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎసైన్డ భూముల్లో ఇసుక తవ్వకోవడానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓను వెనక్కి తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదలకిచ్చిన ఎసైన్డ్ భూముల్లో మైనింగ్ తవ్వరాదని, ఆక్వా సాగు చేయకూడదని పేదలు,వారి కుటుంబాల తరతరాలుగా ఆ భూమిని అనుభవించాలని చట్టం చెబుతోందని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిరాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం దళితులు ,పేదలకు వ్యతిరేకమైందని ఇప్పటికే లక్షల ఎకరాల పేదల భూములను పెత్తందార్లు దౌర్జన్యంగా అక్రమంగా అనుభవిస్తున్నారని ఆరోపించారు.

## ఆస్పత్రుల్లో సహాయకులకు నైపుణ్య శిక్షణ

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్పత్రుల్లో రోగుల పడకల వద్ద సహాయకులుగా పని చేసేవారికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ శ్రీసత్యసాయి సేవా ట్రస్టుతో ఒప్పందం కుదుర్చుకుంది. తాడేపల్లిలోని నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఈ ఒప్పందం జరిగింది. దీనిప్రకారం పదో తరగతి ఉత్తీర్ణులు, ఇంటర్మీడియట్ అండర్ గ్రాడ్యుయేట్ చదువు మద్యలో నిలిపివేసిన వారు నిరుద్యోగ యువతకు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. ఆన్ జాబ్ శిక్షణతో కలిపి మొత్తం ఐదు నెలలు ఈ కోర్సు ఉంటుంది. శిక్షణ పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా ట్రస్ట్ ట్రస్టీ జి. సాయి విశ్వనాథం, ఏపీఎస్ఎస్‌డీసీ ఈడీ దినేష్‌కుమార్ నర్సింగ్ నైపుణ్యాభివృద్ధి అధికారి రేహానాఖాన్ పాల్గొన్నారు.

## స్కేట్‌గేమ్స్ కాంస్య విజేత ఆర్యాణికి మంత్రి అభినందనలు



వరల్డ్ స్కేట్ గేమ్స్ లో కాంస్యం సాధించిన ఆర్యాణి ను అభినందిస్తున్న యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల ఇటలీ లో జరిగిన వరల్డ్ స్కేట్ గేమ్స్ ఇటీ 2024 రోలర్ డెర్బీ విభాగంలో ఇండియా తరుపున ఆడి కాంస్య పతకం సాధించిన బోయిన ఆర్యాణి ను విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఆర్యాణి అభిరుచి తెలుసుకుని ఆ రంగంలో ప్రోత్సహించటమే కాకుండా స్వయంగా కోచింగ్ ఇచ్చిన తండ్రి శివపరమేశ్వరరావు తల్లి నాగస్వర్ణను ప్రత్యేకంగా అభినందించారు. విజయవాడ మధురానగర్ కి చెందిన ఆర్యాణి వరల్డ్‌స్కేట్ గేమ్స్ ఇటలీ 2024 లో కాంస్య పతకం గెలుపొందిన విషయం తెలుసుకుని ఆహ్వానించారు. ఈ చాంపియన్షిప్ లో ఆస్ట్రేలియా ఆమెరికా తో జరిగిన మ్యాచ్‌లో ఉత్తమ ప్లేయర్ గా ఆర్యాణిఅవార్డ్ పొందింది. అలాగే 2019 స్పెయిన్ లో జరిగిన వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన తో సెమీస్ వరకు వెళ్లగలిగింది. తనని అభినందించిన క్రీడ శాఖ మంత్రికి బోయిన ఆర్యాణి కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి టి.జి భరత్

### భక్తుల కోసం ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు:మంత్రి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** దుర్గమ్మ ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని మొక్కుకున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కనకదుర్గమ్మను మంత్రి టిజి భరత్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజల కష్టాలు తొలగిపోయి సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన అన్నారు.



దుర్గమ్మ ఆలయం వద్ద మంత్రి టీజీ భరత్

## విజయవాడ విమానాశ్రయంలో శరవేగంగా ఇంటిగ్రేడ్ పనులు:ఎంపి బాలశౌరి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి సంబంధించి నూతనంగా చేపట్టిన ఇంటిగ్రేడ్ పనులు శరవేగంగా సాగుతున్నాయని ఎంపీ బాలశౌరి తెలిపారు. వచ్చే జూన్‌నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శనివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కమిటీ చైర్మన్ హోదాలో ఎంపీ బాలశౌరి వైస్ చైర్మన్ హోదాలో ఎంపీ కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ అంతర్జాతీయ విమాన సర్వీసుల పెంపునకు సంప్రదింపులు జరిపామన్నారు. ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌ను జూన్ నాటికి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు కేశినేని శివనాథ్ తెలిపారు. పనుల్లో మరింత పురోగతి సాధించేలా వారాంతపు రివ్యూలు నిర్వహిస్తామన్నారు.

## బిగ్ భారత్ క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరణ




భారత్ క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ రోజు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర రవానా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ చేతుల మీదుగా బిగ్ భారగ్ క్రికెట్ లీగ్‌లోగో పోస్టర్ ను క్రీడా శాఖ మంత్రి ఆవిష్కరించారు. ఈ లీగ్ ద్వారా ప్రభుత్వా కార్పొరేషన్ పరిధికి సంబంధించి మొత్తం 100 జట్టులు పాల్గొంటున్నాయని ఫౌండర్ చారుణ్యక సాయి తెలిపారు. ఈ టోర్నమెంట్ పూర్తిగా ఐపిఎస్ తరహాలో జరుగుతాయని మ్యాచ్‌లనుడిసెంబర్ నెలలో విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని సెక్టార్‌వాళ్లు ఈ లీగ్ లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చరుణ్య సాయి భరణి, జశ్వంత్ చైతన్య మనీష్, సూరజ్ రోహిత్ ఉన్నారు.

## ఎఆర్ డెయిరీ ఎండి ముందస్తు బెయిలు పిటిషన్ 17కు వాయిదా

**విజయవాడ అక్టోబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏఆర్ డెయిరీ ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఎండీ ఆర్ . రాజశేఖరన్ హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్‌పై విచారణ ఈ నెల 17 కు వాయిదా పడింది. శ్రీవారి లడ్డూ తయారీకి జంతువుల కొవ్వుతో కల్తీ చేసిన నెయ్యి సరఫరా చేశారన్న ఆరోపణలతో తనపై తిరుపతి తూర్పు ఠాణాలో సెప్టెంబరు 25న నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరుచేయాలని రాజశేఖరన్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఈ కేసువిచారణలో పిటిషనర్ తరపు న్యాయవాది స్పందిస్తూ లడ్డూ విషయమై సుప్రీంకోర్టులో చోటుచేసుకున్న పరిణామం నేపథ్యంలో తమ పిటిషన్‌ను ఈ నెల 17కువాయిదా వేయాలని కోరారు. అందుకు అంగీకరించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్ విచారణ వాయిదా వేశారు.

## దశాబ్దం తరువాత తిరుమలలో అన్నమయ్య పదకోకిల కుహూరావం

**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి** "అదివో అల్లదివో" అంటూ తిరుమలకొండపై నాలుగు దశాబ్దాలకుపైగా మారుమోగిన శోభారాజు అద్భుతగాత్రంలో భాగంగా తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అన్నమయ్య పదకోకిల కుహూరావం నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం 5.30గంటల నుండి 7.30గంటల వరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని శోభారాజు బృందం సమర్పిస్తున్నారు. నవతరం కూడా ఈ సంకీర్తనలు పాడాలన్న సంకల్పంతో తమ శిష్యులైన యువగాయనీగాయకులతో తమ వారసత్వ కైంకర్యాన్ని స్వామివారికి సమర్పించనున్నారు. తిరుమలలో ప్రతినెలా రెండవశనివారం కూడా ఆమె నాదనీరాజనం వేదికపై స్వామివారిని తలుస్తూ భక్తలోకాన్ని భక్తితో మమేకం చేస్తూ "కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు వాడు, చాలదా హరినామ సౌఖ్యామృతం.. గోవిందాశ్రిత తదితర అన్నమయ్య సంకీర్తనలను తన పదకవితతో ఆలపిస్తున్నారు.

## హంసవాహనంపై సరస్వతిదేవిగా శ్రీనివాసుడు



**తిరుమల,అక్టోబర్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** సరస్వతిదేవి అలంకారంలో మలయప్పస్వామి భక్తులను కటాక్షించాడు. తిరుమలలో మొదలైన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు శనివారం రాత్రి మలయప్పస్వామి వీణాపాణిగా సరస్వతిదేవి అలంకారంలో భక్తుల కర్పూర నీరజనాలు అందుకున్నారు. హంస అనే పదానికి అనేక అర్థాలున్నాయి. శ్రీనివాసుడు హంసవాహనంపై ఊరేగడం ఆనందదాయకం. మానససరోవరంలో హంసలు విహరిస్తాయి. పరమాత్మ యోగిపుంగవుల మనస్సరస్సులలో విహరిస్తారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రేమికులు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** గొల్లప్రోలు పట్టణ శివారు 216 జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రేమికులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు పరిశీలిస్తే.. తొండంగి మండలం పెరుమళ్ళపురం గ్రామానికి చెందిన కుక్కా శివ శ్రీను (20) మన్యం జిల్లా పాలకొండకు చెందిన జి.పద్మావతి(18) గడిచిన కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. పద్మావతి తాళ్ళరేవు మండలం కోరంగిలో ఒక కళాశాలలో బీ ఫార్మసీ చదువుతుంది. దసరా సెలవులు కావడంతో తన స్నేహితురాలను కలుసుకునేందుకు శివ శ్రీను పయనమయ్యాడు. మోటార్ సైకిల్ కొనేందుకు రాజమండ్రి వెళుతున్నానని ఇంటి వద్ద తల్లి దండ్రులకు చెప్పిన శ్రీను కోరంగి వెళ్లి ప్రియురాలుతో మాట్లాడిన అనంతరం ఆమెను స్వగ్రామానికి స్కూటీపై తీసుకుని వెళుతూ గొల్ల ప్రోలులో ప్రమాద బారిన పడి ఇద్దరూ మృతి చెందారు. స్థానిక చందుర్తి జంక్షన్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న ఐచర్ వ్యాన్‌ను శివ శ్రీను స్కూటీతో అతివేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. స్కూటీ వేగంగా వ్యాన్‌ను ఢీకొట్టి వ్యాన్ క్రిందకి దూసుకుపోయింది. ఈ ప్రమాద ఘటనలో యువతి, యువకులు ఇరువురికి తలపై తీవ్ర గాయాలయ్యాయి. కాగా ప్రమాదంలో పద్మావతి అక్కడికక్కడే మృతి చెందగా, కొన ఊపిరితో ఉన్న శివ శ్రీనును 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. ఘటనా స్థలాన్ని పిఠాపురం సిఐ శ్రీనివాస్ పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెల్సుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## పత్తికి రికార్డు స్థాయిలో రేటు

### క్వింటాల్ రూ.7,600 పైనే పలుకుతున్న ధర

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తికి రికార్డు స్థాయిలో రేటు పలుకుతోంది. ఇప్పుడిప్పుడే మార్కెట్లకు పత్తి రావడంతో వాటికి మంచి ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. వివిధ మార్కెట్లలో పత్తి అమ్ముకునేందుకు రైతులు తరలి వస్తుండటంతో వీటి కొనుగోళ్లు కూడా ఊపందుకుంటున్నాయి.

## తిరుమలలో మాధవనిలయం అన్నప్రసాదంపై దుష్ప్రచారం

### - భక్తునికి వడ్డించిన పెరుగన్నంలో జెర్రి అవాస్తవం



**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రుచిగా, శుచిగా భక్తులకు అన్నప్రసాదం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించిన కొన్నిగంటల్లోనే మాధవనిలయంలోని మినీఅన్నప్రసాదం కేంద్రంలో భక్తుడికి వడ్డించిన భోజనంలోని పెరుగున్నంలో చనిపోయిన జెర్రీ కనిపించడం దుష్ప్రచారమని టిటిడి తెలిపింది. పెరుగన్నంలో కలిపినా జెర్రి అలాగే చెక్కుచెదరకుండా ఉండటం నమ్మశక్యం లేదని వివరణ ఇచ్చింది. అయితే ఆ భక్తుడు పెరుగున్నంలో విషపురుగు జెర్రి ఉందని చెప్పడం వెనుక కుట్ర దాగి ఉందని తెలిపింది.

## తెలంగాణ రైతులను మోసం చేసిన కాంగ్రెస్

### ప్రధాని నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5:** తెలంగాణ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శలు గుప్పించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, తీరా అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని పూర్తి చేయలేదని ఆరోపించారు. రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ఇప్పటికీ తెలంగాణలో రైతులు అక్కడి సర్కార్‌ను నిలదీస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని అబద్దపు హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అని కామెంట్ చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని,రైతుల పక్షపాతి ఎన్డీయే ప్రభుత్వమేనని చెప్పారు. మహారాష్ట్రలో మహావికాస్ అఘాది అధికారంలో ఉన్నప్పుడు రైతు ప్రయోజనాలకు సంబంధించిన ఎన్నో పనులను నిలిపివేసిందని,కేంద్రం నుంచి రైతుల కోసం ఎన్నో నిధులు విడుదల చేస్తే వాటిని దారి మళ్లించి జేబులో వేసుకున్నారని ఆరోపణలు గుప్పించారు. ఆ తర్వాత షిండే సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక అన్నదాతలకు ప్రయోజనాలు చేకూర్చే పనులు పరుగులు పెట్టాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు డెడ్‌లైన్ లోపే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీని ప్రకటించింది. మూడు విడతలుగా రుణమాఫీ చేసింది. ఇందుకోసం సుమారు రూ.18వేల కోట్లను విడుదల చేసింది. ప్రభుత్వం చెబుతున్నట్లుగా రైతులందరికీ రుణమాఫీ కాలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలుచోట్ల రైతులు కూడా రోడెక్కి తమకు రుణమాఫీ కాలేదని ఆవేదన చెందారు. రాష్ట్రంలోని అర్హులైన రైతుందరికీ రుణమాఫీ జరిగిందని సిఎం రేవంత్‌రెడ్డి చెబుతుండగా... కొందరికి జరగలేదని వాదనను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంగీకరించారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## మురళీకృష్ణుడి అలంకారంలో మలయప్ప



ఫోటో:

**తిరుమల,అక్టోబర్5 ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలలో కన్నుల పండువగా మొదలైన వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు శనివారం ఉదయం చేతిలో పిల్లనగ్రోవి తలపై నెమలి ఫించంతో మురళీకృష్ణుడిగా మలయప్పస్వామి భక్తులకు అభయమిచ్చాడు. ఉదయం ఐదుతలల బంగారు చిన్నశేషవాహనంపై శ్రీ మలయప్పకనువిందుచేశాడు. చిన్నశేషవాహనం "వాసుకి"గా భావిస్తారు. ఎల్లప్పుడూ శేషునిమీద శయనించే స్వామి మళ్లీ ప్రీతితో రెండవరోజు శేషవాహనంపై దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలందుకుని వాహనమండపం నుండి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు, మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రమణ్యం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## రూ.13.45కోట్ల వ్యయంతో ఆధునీకరించిన వకుళమాత వంటశాల

### - భక్తులకు మరింత సౌకర్యంగా అన్నప్రసాదం





**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య లక్షమందికి చేరుకోగా ప్రతిరోజూ అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు 1.20లక్షలమంది వరకు ఉంటున్నారు. భక్తుల అవసరాలను గుర్తించిన టిటిడి అధికారులు తిరుమలలో పాంచజన్యం,వకుళమాత విశ్రాంతి భవనాల్లోని వంటశాలలను 13.45కోట్లరూపాయలు వ్యయంతో ఆధునీకరించారు. ఈ వంటశాలలను శనివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలసి ప్రారంభించారు. ఇక్కడ తయారుచేసే అన్నప్రసాదాలను తిరుమలలో సిఆర్ఒ ,పిఏసి 1,2 రాంభగీచా విశ్రాంతి భవనం వద్దవున్న బస్‌స్టాండ్, ఔటర్‌క్యూలైన్లలో అన్నప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఆధునిక సౌకర్యాలతో ఆహారధాన్యాలు, కూరగాయలు, పాలు, గ్రౌండ్‌ఫ్లోర్‌లో, మొదటి అంతస్థులో ఆహారతయారీ,ఆవిరి ఆధారిత వంట ఎల్‌పిజి ద్వారా నడిచే బాయిలర్లు ,ఒక ఎగ్జాస్ట్ సిస్టమ్ ఏర్పాటుచేశారు. యాత్రికులకు ఆకలి తెలియకుండా అన్నప్రసాదాలు పంపిణీ చేయడానికి వీలవుతుందని సిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఈఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ప్రత్యేక క్యాటరింగ్ అధికారి శాస్త్రి ,తిరుపతి టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ తయారుచేసిన అన్నప్రసాదాల నాణ్యతను సిఎం చంద్రబాబు స్వయంగా రుచిచూశారు.

## యాత్రికులకు సేవలు మెరుగుపడాలి

### - అధికారులు సమన్వయంతో భక్తులకు సేవలు అందించాలి : టిటిడి ఇఒ



**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని బ్రహ్మోత్సవాల్లో తిరుమలకు వచ్చిన యాత్రికులకు సేవలు మెరుగుపరచాలని, అధికారులు సమన్వయంతో అవసరమైన సేవలందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ప్రణాళికలు రూపొందించుకుని, చెక్‌లిస్ట్ ఉండాలని, యాత్రికుల నుండి సరైన అభిప్రాయాలు సేకరించి తదనుగుణంగా సేవలు మెరుగుపరచాలన్నారు. అధికారులందరూ బ్రహ్మోత్సవాల్లోనేగాక ఆ తరువాత కూడా సమన్వయంతో భక్తులకు సేవలందించాలని ఆదేశించారు. తినుబండారాల ధరలు, పరిశుభ్రత, ట్యాక్సీల ద్వారా వసూలు చేస్తున్న ధరలను అప్పుడప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఇఒ స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ పర్యటన, కార్యక్రమాలు అధికారులందరి సహకారంతో విజయవంతం చేశామని ఇఒ శ్యామలరావు అభినందించారు. శనివారం సాయంత్రం టిటిడి అధికారుల బ్రహ్మోత్సవాల శిబిరంలో జరిగిన ఈ సమావేశంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి కైంకర్యంలో సుగంధద్రవ్యాలు, ఎండుఫలాలు



**తిరుమల,అక్టోబర్5 ప్రభాత వార్తప్రతినిధి:** సుగంద ద్రవ్యాలు, ఎండుఫలాలు, విల్లిపుత్తూరు నుండి చిలకలతో చేసిన మాలలు, కిరీటాలు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని స్పృశించి తరించాయి. సాంప్రదాయ పుష్పాలతో, పలాలతో స్నపన మండపాన్ని వేదపండితులు అలంకరించారు. తిరుమలలో జరుగుతున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవరోజు శనివారం మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటలవరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి విశేష స్నపనతిరుమంజనం జరిగింది. బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి తిరుమంజనం నిర్వహించడం శాస్త్రోక్తం. కల్యాణోత్సవ మండపంలో వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలతో ఈ స్నపనతిరుమంజనం మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల వేళ సప్తగిరుల్లో వరుణుడి పులకింత

**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో దేవదేవుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభమైన శుభసూచకంగా శనవారం ఉదయం కొండపై జోరువాన కురిసింది. దాదాపు అర్ధగంటపాటు కురిసిన జోరువానకు ఆలయం పరిసరాలు, ముందుభాగం, మాఢవీధులు అన్నీ వర్షపునీటిమయమైంది. బ్రహ్మోత్సవ ఏర్పాట్లు కూడా నీటితో ముద్దయ్యాయి. షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతం అంతా వరదనీరు చేరింది. భక్తులు ఆలయంలోపలకు,వెలుపలకు వర్షంలో తడుస్తూ రావడం వెళ్ళడం జరిగింది.



బ్రహ్మోత్సవాల్లో చిన్నశేషవాహనంసేవ ముగిసిన కొన్ని గంటల్లోనే వరుణుడు పలకరించడంతో భక్తులు పులకించారు. వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఆలయం పరిసరాలు పొంగమంచుతో కమ్మేసింది.

6-10pg4:6-10pg4.qxd 10/5/2024 4:42 PM Page 1



# మూసీపై మురికి రాజకీయాలు

మూసీనది కృష్ణానది ఉప నది. హైదరాబాద్ నగరం మధ్య నుంచి ప్రవహిస్తూ పాత, కొత్త నగరాలను వేరుచేస్తూ ప్రవాహం సాగిస్తుంది. మూసీని ముచుకుండా అని పిలిచేవారు. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలకు ఎంతగానో ఉపయోగపడింది. మూసీ వికారాబాద్ జిల్లా అనంతగిరికొండల్లో పుట్టి నుంచి ప్రారంభమైనల్గొండ జిల్లా వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఇది రెండు ఉపనదులుగా విడిపోయి మూసీ, ఈసాలుగా నగరంవైపు వరద ఉధృతి పయనిస్తుంది. మూసీపై ఏడు వంతెనలను గతంలో నిర్మించారు. వాటిలో పురానాపూల్, హైకోర్టు సమీపంలో నయాపూల్, డబీల్‌పురా, చాదర్‌ఘాట్, అంబర్‌పేట, నాగోల్, ఉప్పల్ కలాన్ వద్ద ఉన్నాయి. 1908 సంవత్సరం సెప్టెంబరు 28మంగళవారం రోజున నగరం మునిగిపోయింది. అఫ్జల్‌గంజ్ వద్ద నీటి మట్టం 11 అడుగులకు చేరింది. మరికొన్ని ప్రాంతాలలో అంతకంటే ఎక్కువ చేరాయి. జనజీవనం స్తంభించింది. అప్పుడు వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకుని అప్పటి నిజాం నవాబు నగరాభివృద్ధి ప్రణాళికలు తయారు చేసేందుకు సాంకేతిక నిపుణుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు బాధ్యతలు అప్పగించారు. అప్పుడు ఆయన మూసీ, ఈసిల వరద ఉధృతి ఆపడానికి గండిపేట వద్ద మూసీనదిపై (ఉస్మాన్ సాగర్), ఈసా నదిపై(హిమాయత్‌సాగర్)వద్ద రిజర్వాయర్లను నిర్మించాలనిప్రతిపాదించారు. ఆ ప్రకారమే రిజర్వాయర్లను నిర్మించారు. దీని కారణంగానే నగరానికి వరదలు రాకుండా ఈ రెండురిజర్వాయర్లు ఆపగలిగాయి. అప్పట్లో నిర్మించిన నాలాలు ఇప్పుడు ఆక్రమణలుగురయ్యాయి. వర్షాలు వచ్చినప్పుడు వరదనీరుతో మూసీ ముందుకు వెళ్ల లేక బస్తీలను ముంచెత్తుతుంది. ఒకప్పుడు తాగునీరు, సాగునీరు అందించిన మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారింది. మూసీనది కారణంగా కృష్ణనది సైతం కలుషితం అవుతుందని గత కొంత కాలం ఫిర్యాదులతో పాటు పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రకృతిసిద్ధమైన నదులు, చెరువులను భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మానవ మనుగడకు ముప్పు తప్పదు. హైదరాబాద్ నగరానికి లేక్ సిటీ అనే పేరుంది. కానీ ఈ లేక్‌సిటీలో చెరువులు కనుమరుగు అయ్యాయి. వేలాది చెరువులు కబ్జాల పాలయ్యాయి. ఒకప్పుడు నగరానికి మంచినీటిని అందించిన మూసీనది ఇప్పుడు మురికికూపంగా మారింది. చెరువులను, మూసీనదిని కాపాడుకుంటేనే రానున్న రోజుల్లో హైదరాబాద్ నగరంతోపాటు చుట్టూ జిల్లాలకు మంచినీటి సమస్య, సాగుకు నీటి సమస్యలు ఉండవు. మూసీ ప్రక్షాళన అంశం తెరపైకి రాగానే అధికార వర్సెస్ ప్రతిపక్షం అన్న విధంగా రాజకీయాలకు అవకాశంగా మారుతుంది. ప్రతిసారి మూసీ ప్రక్షాళన అంశం రాజకీయ నాయకులకు అవకాశంగా మారి, మూసీపై మురికి రాజకీయాలు చేస్తున్నారు. కృష్ణానది బేసిన్ వైశాల్యంలో 4.35 శాతం ఉన్న మూసీనది ఇప్పుడు కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతుంది. తాగునీరు, సాగునీటికి ఉపయోగపడిన మూసీ ఇప్పుడు మురికిమయంగా మారింది. మూసీనదిని ప్రక్షాళన చేస్తామంటూ గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించగా, ప్రస్తుత ప్రభుత్వం మూసీమాస్టర్ ప్లాన్ అమలు చేస్తాంటుంది. ఈ క్రమంలో మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఓట్లకోసం రాజకీయాలు మొదలయ్యాయి. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని మూసీ ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలను ఒప్పించి, వారికి ఇబ్బందులు రాకుండా పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మూసీనది ప్రక్షాళన ఎంత ముఖ్యమో, మూసీనదిపై ఉన్న ప్రజల జీవనాధారం కూడా అంతే ముఖ్యంగాప్రభుత్వం గుర్తించాల్సి ఉంది. అయితే మూసీ ప్రక్షాళన చేస్తామంటూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసింది. తెలంగాణ సర్వే, బౌండరీస్ చట్టం 1923 ప్రకారం 55 కిలోమీటర్ల మేర సర్వే చేపట్టారు. మూడు జిల్లాలు, 14 మండలాలు, 47 గ్రామాలలో సర్వే చేశారు. అంతేకాకుండా

**తిరుమలరావు**

జి.ఓ.నెంబరు7, 05.01.2016 ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ/ నగరపంచాయతీ/ హెచ్‌ఎండిఎ/హుడా పరిధిలో 50మీటర్ల బౌండరీ పరిధిని నిర్ణయించారు. అంతేకాకుండా 14 బ్రిడ్జిలను నిర్మించాలని నిర్ణయించి, శంకుస్థాపనలు సైతం చేశారు. 2017 సంవత్సరంలో ఏర్పాటు చేసిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కు అన్న విధంగా పనిచేస్తుంది. అంతేకాకుండా మూసీ కార్పొరేషన్



పేరుతో రుణాలను సైతం తీసుకున్నారు. మూసీ ప్రక్షాళన అంత సులువు కాదు. మూసీనది వెంబడి వేలాది నిర్మాణాలు ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మూసీపరివాహక ప్రాంత ప్రజలను ఖాళీ చేయించే దిశగా చర్యలు ప్రారంభించింది. ఈక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ఆందోళనకు దిగడంతోపాటు మాటలు తూటాల్లో పేలుస్తున్నారు. పేదవారిని ఖాళీ చేయించవద్దని, వారికి ముందుస్తుగా నోటీసులు ఇవ్వాలని సూచిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం మాత్రం మూసీపరివాక ప్రాంత ప్రజల విషయంలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని, పేదలకు డబ్బులు బెడ్ రూం ఇండ్లను ఇస్తున్నామని, అంతేకాకుండా ఆర్థికంగా ఆదుకుంటామని పేర్కొంటుంది. ప్రతిపక్ష నేతలు వ్యవహరిస్తున్న తీరుపై కూడా కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రివర్‌బెడ్ పరిధిలో 1595 నిర్మాణాల్లో 1333కి మార్కింగ్ చేపట్టారు. నిరసనలు, ఆందోళన నేపథ్యంలో 262 ఆపేశారు. మొత్తం 824 నివాసాలకు 149 నివాసాలను కూల్చేశారు. మరోవైపు ఖాళీ చేయాలంటూ అక్కడ ఉన్నవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని రెవెన్యూ అధికారులు కౌన్సిలింగ్ ప్రక్రియను సైతం చేపడుతున్నారు. మూసీపరివాహక ప్రాంతం కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నేతల మధ్య రాజకీయాలకు అడ్డాగామార్చుకుంటున్నాయి. ప్రభుత్వం ప్రతిపా దించిన 55 కిలోమీటర్ల మేర వేల కుటుంబాలు జీవనాధారం సాగిస్తు న్నాయి. అయితే వీరందరికి పున రావాసం కల్పించడంతో పాటువారికి అక్కడ ఉన్న స్థలసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. మూసీవెంట పేద, మధ్య తరగతి ప్రజలు జీవనం సాగిస్తూ, అక్కడే జీవనోపాధి పొందుతుంటే పేదల రూపంలో పెద్దవారు ఆక్రమణలు చేసుకుని వ్యాపారాలు చేస్తున్నారు. ఈక్రమంలో మూసీ ప్రక్షాళన అంశం తెరపైకి వచ్చిన ప్రతిసారి పేదల పేరుతో రాజకీయాలు చేయడం సాధారణంగా మారిపోయింది. 2022లో 8480 నిర్మాణాలు రివర్‌బెడ్, బఫర్ జోన్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటి సంఖ్య ఇప్పుడు 10 నుంచి 12వేల వరకు చేరింది. మూసీనది ప్రక్షాళనకు సంబంధించి దాదాపు 10 నుంచి 12 సమీక్షలు నిర్వహించడంతో పాటు మూసీపై ప్రాజెక్టులకు శంకుస్థాపనలు అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది. కానీ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని చూస్తుంది. ఈ క్రమంలో మూసీని రాజకీయ అవసరాలకు వాడుకోవాలని చూస్తున్నారే తప్ప ప్రాజెక్టును వేగవంతం చేయడం లేదు. లండన్ నగరంలో థేమ్స్ తరహాలో తీర్చిదిద్దుతామని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నది. మూసీని సుందరీకరించి, నదిపొడవునా వాణిజ్య, వినోద కారిడార్లను ఏర్పాటుచేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అంటున్నారు. రూ.1.50లక్షల కోట్ల అంచనా వ్యయంతో మూసీ ప్రాజెక్టును 36 నెలల్లో పూర్తిచేస్తామని ప్రభుత్వం పేర్కొంటుంది. మూసి ప్రక్షాళన, సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం అగ్రిగేట్ మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తుంది. ఈ మాస్టర్ ప్లాన్‌లో నది మొత్తం విస్తీర్ణం, దాని పరిసర ప్రభావ ప్రాంతాలను పరిగణలోకి తీసుకోనున్నారు. ఉస్మాన్ సాగర్(గండిపేట)జలాశయం దిగువభాగం నుంచి మొదలై నగరానికి తూర్పుదిక్కున ఉన్న గౌరెల్లి సమీపంలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు సరిహద్దు వరకు, అదేవిధంగా హిమాయత్ సాగర్ దిగువప్రాంతం నుంచి బాపూ ఘాట్ వరకుమొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీని అభివృద్ధి చేయనున్నారు. మూసీ, ఈసి నదుల సంగ మం వరకు కలిపి 55 కిలోమీటర్ల మేర ఉన్న నదీపరివాహక ప్రాంతానికి సంబంధించి అగ్రిగేట్ మాస్టర్ రూపొందించనున్నారు. దీనికోసం రూ.1.50 లక్షల కోట్లఖర్చును ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు. మూసీ ప్లాన్‌లో 5 అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. బ్లూ మాస్టర్‌ప్లాన్, మార్కెట్ ఫెసిబిలిటీ స్టడీ,ల్యాండ్ యూజ్ మాస్టర్‌ప్లాన్, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫైనాన్సియల్‌లున్నాయి. వీటన్నింటిలో బ్లూమాస్టర్ ప్లాన్ కీలకమైంది. ఎందుకంటే నీటి వనరుల వినియోగానికి సమగ్ర నిర్వహణ,నీటి నాణ్యత నిర్వహణ,పర్యావరణ వ్యవస్థ సంరక్షణ, వరద నియంత్ర,ఉపశమనం, దీర్ఘకాలిక పర్యవేక్షణలున్నాయి. అదేవిధంగా రవాణా ఆధారిత అభివృద్ధి అంశం ఉన్నాయి. వీటిన్నటిపై ప్రత్యేక డిజైన్‌లను ప్రభుత్వం రూపొందిస్తుంది. ప్రధానంగా మూసీలోకి 1800 మిలియన్‌లమురుగు నీరు కలుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో కేవలం 700 మిలియన్‌ల నీటిని మాత్రమే శుద్ధి చేస్తున్నారు. మరో 1100 నీటిని శుద్ధి చేసేందుకు 38 ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. దీనికోసం రూ.3820 కోట్లు ఖర్చుచేస్తున్నారు. నగరానికి మంచినీటిని అందించిమూసీ నదిప్రక్షాళన విషయంలో మురికిరాజకీయాలు కాకుండామూసీ నది నీరు అందరూ మరోసారి తాగునీరు, సాగునీటిగా ఉపయోగించే వరకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనాఉంది. ●

# కొత్త దిశ వైపు!

జమ్ము- కాశ్మీర్

నిత్యం బాంబు పేలుళ్లతో దద్దరిల్లే ప్రాంతాలలో ఎన్నికలు నిర్వహించడమంటే ఎన్నో సవాళ్లను ఎదుర్కోవడమే. వాటన్నిటిని పరిష్కరిస్తూ జమ్ము-కాశ్మీర్‌లో 'సంతృప్తికరం'గా పోలింగ్ జరిపించారంటే వ్యూహకర్తలను ముఖ్యంగా ఎన్నికల కమిషన్‌ను ఎంతైనా అభినందించవలసిందే. సెప్టెంబర్ 18,25 అక్టోబర్ 1న మూడు విడతలుగా జరిగిన ఈ ఎన్నికలు దేశంలో ప్రజాస్వామ్యం ఎటువంటి పక్వదశకు వచ్చాయో నిరూపించాయి. ఉగ్రవాద సంస్థలు ఎన్ని హెచ్చరికలు చేసినా, వాటికి వత్తాసునిచ్చే కొన్ని రాజకీయ పార్టీలు ఎన్ని అవరోధాలు కల్పించాలని చూసినా ఎన్నికలు ఏవో కొన్ని చెదురుమదురు ఘటనలు మినహా దాదాపు ప్రశాంతంగానే సాగిపోయాయి. పది సంవత్సరాల తర్వాత జరిగిన ఎన్నికలు కావడంతో దేశమంతా ఎంతో ఉత్కంఠను కలిగించాయి. ఐదేళ్లక్రితం ప్రత్యేక ప్రతిపత్తిని, రాష్ట్ర హోదాను కోల్పోయి దేశంలో అతిపిన్న వయసు గల కేంద్రపాలిత ప్రాంతంగా అవతరించినచోట, సుప్రీంకోర్టు విధించిన గడువు మేరకు ఈ ఎన్నికలు జరిగాయి. జాతీయ పార్టీలైన బిజెపి,కాంగ్రెస్ కొన్ని స్థానిక పొత్తులు కుదుర్చుకొని బరిలోకి దిగడంతో ఒకదానికొకటి గట్టిగానే ఢీకొన్నాయి. బిజెపి నుంచి ప్రధాని మోడీ, అమిత్‌షా, ఆ పార్టీకి చెందిన మరికొందరు 'స్టార్' నాయకులు కాలికి బలపం కట్టుకొని జమ్ము-కాశ్మీర్‌లో విస్తృతంగా ప్రచారం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ నుంచి ఖర్గే, రాహుల్, ప్రియాంక ఇంకా మరి కొందరు నాయకులు హోరాహోరీగా ప్రచారకార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్లలో మార్పులపై ఆయా పార్టీలలో కొంత అసంతృప్తి ఉన్నా,ఎన్నికల సమయంలో అది కనిపించకుండా నడుం బిగించాయి. అబ్దుల్లాలు కాంగ్రెస్‌తో జతకట్టి రంగంలోకి దిగారు. నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి తమతమ దారుల్లో విశ్వరూపం చూపించాయి. మొత్తం90 స్థానాలకు జరిగిన ఈ ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ తమతమ అంచనాలతో గెలుపుపై ధీమాతోఉన్నాయి. మొత్తం మూడు విడతల్లో సగటున 63.45 శాతంఓట్లు పోల్ అయినట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రకటించడాన్ని చూస్తే ప్రజలు భారీగానే ఓటింగ్‌లో పాల్గొన్న విషయం స్పష్టమవుతుంది.

**ఎ.వి.వి ప్రసాద్**

ఇది ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల కంటే ఎక్కువ కావడం ఒక విశేషమైతే,వృద్ధులు ఎక్కువ శాతం ఓటుహక్కు వినియోగించుకోవడంమరో విశేషం. 370వ అధికరణం రద్దయ్యాక జరిగిన ఎన్నికలు కావడంతో శరణార్థుల ప్రభావం ఎలా ఉంటుందోననే అనే అనుమానాలు తొలుత వినిపించినా, పోలింగ్ సరళినిబట్టి వారుకూడా భారీ సంఖ్యలోనే ఓటు హక్కు వినియోగించుకొన్నట్లు స్పష్టమవుతుంది. పశ్చిమ పాకిస్థాన్ శరణార్థులతో పాటు ఈసారి వాల్మీకి సమాజ్,గుర్ఖా తెగలవారు కూడా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొన్నట్లు ఇసి చెబుతోంది.



ఓటర్లు

2014 నాటికి బిజెపి హవా ఈ ఎన్నికల్లో కనిపించలేదనే అభిప్రాయమే ఎక్కువగా వినిపిస్తోంది. అయితే అది కాంగ్రెస్‌కు అనుకూలించే పరిస్థితి కూడా కనిపించడం లేదు. 370వ అధికరణం రద్దుచేయకపోతే రాష్ట్రంమరిన్ని చీకట్లలోకి వెళ్లిపోయి ఉండేదని బిజెపి అంటుంటే, రాష్ట్ర ప్రతిపత్తిని తొలగించి కాశ్మీరీ ప్రజలను బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. తాము అధికారంలోకి వస్తే కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని వెంటనే పునరుద్ధరిస్తామంటూ వాగ్దానం చేసింది. అయితే బిజెపి, కాంగ్రెస్ చేసే వాగ్దానాల కంటె తమ భవిష్యత్‌కు అవసరమైన అంశాలేమిటో కాశ్మీరీలు చాలా భిన్నంగా ఆలోచిస్తున్నారనే అభిప్రాయం కూడా వినబడుతోంది. కాశ్మీర్‌లోయ కంటె జమ్ము ప్రాంతానికి ఎక్కువ ప్రాతినిధ్యం లభించేలా నియోజకవర్గాల పునర్విభజన చేశారనే అసంతృప్తి అక్కడి పార్టీల్లోను, ప్రజల్లోను కూడా వ్యక్తమవుతోంది. అలాగేముస్లిం మెజారిటీ రాష్ట్రాన్ని ఒక మునిసిపాలిటీ కంటె తక్కువ అధికారాలుండే శాసనసభ స్థాయికి కుదించి వేశారనే అసంతృప్తి కూడా ప్రజలలో అధికంగానే ఉంది. కానీ ప్రజలలో ఉన్న ఈ అసంతృప్తి తాత్కాలికమనీ, జె కె ప్రయోజనాల కోసం కేంద్రం తలపెట్టిన సంక్షేమ కార్యక్రమాల ప్రభావం ఎన్నికలలో తప్పక కనిపిస్తుందనీకేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంటున్నారు. ప్రధాని మోడీ అయితే తమకు మూడింట రెండువంతుల మెజారిటీ ఖాయమనే ధీమాతో కనిపిస్తున్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా తొలుత ఈ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయనని చెప్పి తర్వాత రెండుస్థానాల నుండి బరిలోకి దిగారు. మాజీ ముఖ్యమంత్రి మెహబూబాముఫ్తీ ఎన్నికల్లో పోటీ చేయనప్పటికి తన కుమార్తె ఇల్తిజాముఫ్తీని మొదటిసారి ఎన్నికల బరిలోకిదించారు. కాశ్మీర్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలైన నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి)లలో పాలకవంశాల ప్రాబల్యం ఎక్కువగా కనిపించింది. ఇటువంటి విశేషాలతో జరిగిన ఎన్నికల్లో ఈసారి ప్రజలు నిర్భయంగా ఓటువేసే పరిస్థితి కనిపించడం అన్నిటికంటె పెద్ద విశేషం. పోలింగ్ సమయం పూర్తయిన తర్వాత కూడా క్యూలో నిలబడి మరో రెండు,మూడు గంటలు ప్రజలు ఓటువేసిన దృశ్యాలే మూడు విడతల్లోను ఎక్కువగా కనిపించాయి. పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకని పరిస్థితి నుంచి ఈసారి ప్రతి నియోజకవర్గంలోను బహుముఖ పోటీలు జరగడమే కాశ్మీర్‌లో మారిన పరిస్థితులకు నిదర్శనమని చెప్పవచ్చు. ప్రజల మద్దతుతో కొన్ని చిన్న పార్టీలు కూడా పోటీపడ్డాయి. ఏకపార్టీ పాలన రాకపోవచ్చునీ, సంకీర్ణం తప్పదనీ కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ప్రాంతీయ పార్టీల నుంచి అభ్యర్థులను ఆకర్షించి అధికారంలోకి రావాలనే వ్యూహంతో బిజెపి కనిపిస్తున్నా,కాంగ్రెస్ కూడా అటువంటి వ్యూహరచనలోనే ఉండడంతో ఎటువంటి సంకీర్ణం ఏర్పడవచ్చునే అంచనాలతో పరిశీలకులు తలమునకలుగా ఉన్నారు. ఎనిమిదవ తేదీన హర్యానాతోపాటు కాశ్మీర్ ఫలితాలు కూడా రాబోతున్నాయి. అందరిలోను ఎడతెగని ఉత్కంఠ ఆ ఫలితాలపైనే. నవోదయంలో ప్రకాశించే పార్టీ లేదా సంకీర్ణం ఏదో చూడాలి. ●

# నోరు పారేసుకుంటున్న ట్రంప్!

అమెరికా

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి మాజీ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు పెద్ద రాద్ధాంతాన్నే సృష్టిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో కూడా తరచూ తన ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలు చేసిన ట్రంప్ ఇప్పుడు తాజాగా అంతర్జాతీయ వ్యవహారాలపై దృష్టికేంద్రీకరించినట్లున్నారు. మొన్నటికి మొన్న ప్రచారంలో తాను అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత ఉక్రెయిన్‌కు ఆయుధ సాయం, ఆర్థిక సాయం నిలిపివేస్తానని, యుద్ధ విరమణకు డీల్ కుదురుస్తానని చెప్పారు. అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్ నినాదంతో గతంలో అధికారంలోకి వచ్చిన ట్రంప్ రెండోసారి అధికారం నిలబెట్టుకోలేకపోవడానికి కారణం కూడా ఈ దుందుడుకు వ్యవహారశైలి అని సులువుగా అంచనా వేయవచ్చు. శ్వేతజాతి దురహంకారం అన్నట్లుగా నల్లజాతీయులపై ఉక్కుపాదం మోపడం కూడా ఒకింత ట్రంప్ పట్ల వ్యతిరేక భావాలను ప్రజల్లో మరింతగా పెంచాయి. ఎన్నికల్లో డెమొక్రాట్లు విజయం సాధించిన తర్వాత క్యాపిటల్ హిల్స్‌పై దాడి, రోడ్లపైకి రావాలంటూ తన మద్దతు దారులకు ఇచ్చిన పిలుపుతో వాషింగ్టన్ డిసి అల్లకల్లోలంగా మారిన సంగతి తెలిసిందే. ఆందోళనకారులు నేరుగా అమెరికా పార్లమెంటు భవనంలోనికే చొచ్చుకునిపోయి విధ్వంసం సృష్టించారు. ఆ సంఘటనలకు సంబంధించిన కేసులు ఇప్పటికీ ట్రంప్‌ను వెంటాడుతున్నాయి. ఆఫ్ఘానిస్థాన్ నుంచి అమెరికా సేనల ఉపసంహరణ, ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్‌తో రెండు పర్యాయాలు భేటీ అయినా చర్చల్లో వైఫల్యం, ప్రపంచ ఆరోగ్యసంస్థకు నిధులు నిలిపివేసే ఆంక్షలు ప్రకటించడం వంటివి ట్రంప్‌ను ఒక విధంగా ప్రపంచ వేదికపై అవమానానికి గురిచేసాయనే చెప్పాలి. ఇక రెండోసారి అత్యధిక మెజార్టీతో గెలుస్తానని చెపుతున్న డొనాల్డ్ జె ట్రంప్ తనపై జరిగిన హత్యాయత్నాన్ని కూడా తనకు అనువుగా మలుచుకోలేకపోతున్నారు. ఒకటికి రెండుసార్లు హత్యాప్రయత్నాలు జరిగాయి. ఒకసారి బహిరంగ సభలోనే జరిగితే మరోసారి ట్రంప్ గోల్ఫ్‌క్లబ్ వద్ద జరిగింది. ఈ సంఘటనలు జరిగిన వెంటనే ట్రంప్‌పై సానుభూతి అత్యధిక స్థాయిలో పెరిగింది. ఎన్నికలంటూ వస్తే ఇక ట్రంప్ ఎన్నిక ఖాయం

**గన్ని మోహన్**


అంటూ నిపుణులు సైతం అంచ నాలు వేసారు. ఆ స్థాయి లోనే ట్రంప్ ప్రచారం చేసుకుంటూ దూసుకు వెళ్లారు. ఈలోపు డెమొక్రాట్ల తరపున ఉపాధ్య క్షురాలు కమలా హ్యారిస్ తెరపైకి రావడం,తన వాగ్ధాటితో ఆమె అందరినీ ఆకర్షించడం డిబేట్లలో కూడా ట్రంప్‌ను ఎక్కడా గుక్కతిప్పుకోని విధంగా చేయడంతో ఆయనలో అసహనం, చికాకు పెరిగిపోయాయి. కమలా కంటే నేనే అందంగా ఉంటానని ఒకసారి, ఆమె ఆఫ్రో ఏసియన్ అని మరొకసారి ఆమె మూలాలు అమెరికావి కావంటూ ఇంకోసారి ఇలా నోటికి హద్దులేని విధంగా విమర్శలు చేసి మహిళా ఓటర్లలో చులకనయ్యారు. ఇక వీటన్నింటినుంచి బయట పడేందుకుగాను



డొనాల్డ్‌ట్రంప్

ఆయన ఎక్కడయితే తనపై హత్యాయత్నం జరిగిందో అక్కడే మళ్లీ ప్రచారంచేసారు, చేస్తున్నారు కూడా. ముందునుంచి ట్రంప్‌కు మద్దతి ఇస్తున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌ను కూడా తనవెంట తీసుకెళతానని ప్రకటించిన ట్రంప్ ప్రచారశైలి మొత్తం ఇప్పుడు అంతర్జాతీయ అంశాలవైపు మరల్చారు. ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య క్షిపణి దాడుల నేపథ్యంలో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇజ్రాయెల్ తమపై దాడులకు ప్రతీకారంగా ఇరాన్ అణు స్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తుందని తాను భావిస్తున్నట్లు ప్రకటించి ఉద్రిక్తతలను మరింతగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసారు. ఇదే తరహా వ్యాఖ్యలను అధ్యక్షుడు జోబైడెన్‌ను ప్రశ్నించిన మీడియాకు మౌనమే సమాధానం వచ్చింది. ట్రంప్ మాత్రం ఇరాన్ అణుస్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసంచేయాలని, ఆ తర్వాత వాటిపై చింతించాలి అని వ్యాఖ్యానించి మరింతగా ఉద్రిక్తతలను రాజేసారు. ఇరాన్ చమురు కేంద్రాలపై ఆలోచించడంతో పాటు ముఖ్యంగా అణు స్థావరాలపై దృష్టి పెట్టాలని ట్రంప్ ఇచ్చిన ఉచిత సలహా ఇజ్రాయెల్ కనుక పాటిస్తే ప్రపంచంలో పెద్ద మారణహోమమే జరుగుతుంది. తన ప్రత్యర్థి జోబైడెన్ చమురు కేంద్రాలపై దాడులకు దిగకుండా ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయం ఆలోచించాలని హుందాగా ప్రకటిస్తే రిపబ్లికన్ నేతగా ట్రంప్ మాత్రం తన అహంకారాన్ని బైట పెట్టుకున్నారు. ఇజ్రాయెల్‌తో సంబంధాలు అమెరికా అధ్యక్ష ఎన్నికలపైన ప్రభావం చూపించే విధంగా ట్రంప్ వ్యాఖ్యలున్నాయి. గతంలో చేసిన వివాదాస్పద ప్రకటనలన్నీ ఒక ఎత్తుకాగా ఇప్పుడు నేరుగా ఇరాన్‌కు వ్యతిరేకంగా చేసిన ప్రకటనలు యుద్ధాన్ని ప్రేరేపించినట్లుగా ఉన్నాయి. వాస్తవానికి అమెరికాను ఇరాన్ ఇప్పటికీ శతృదేశంగానే చూస్తోంది. తమ సైనిక జనరల్ ఖాసిం సులైమానీని ఇజ్రాయెల్ మద్దతుతోనే అమెరికా హతమార్చిందన్న అక్కసుతో ఉంది. అమెరికా సిఐఎ వేసిన వ్యూహం ఇజ్రాయెల్ గడ్డపైనుంచి అమలు చేసారని ఇరాన్ ఇప్పటికీ వాదిస్తున్నది. వీటన్నింటికీ మద్దతిస్తున్నట్లుగానే గతనెలలోనే ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా టాప్ కమాండర్లందరినీ అంతంచేయడం వెనుక అమెరికా సిఐఎ హస్తం ఉందని ఇరాన్ బలంగా విశ్వసిస్తున్నది. నిజానికి అంతకుముందు నుంచే ఈ వివాదాలున్నాయి. అంతర్జాతీయ అణు ఒప్పందంనుంచి తాము వైదొలుగుతున్నట్లు అధ్యక్షుడుగా ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న హయాంలోనే ఈ వివాదానికి బీజంపడింది. అప్పటి నుంచి చిలికి చిలికిఇటీవలి ఇరాన్ ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో మరింత తారస్థాయికి చేరింది. ఇప్పుడు తాజాగా అణుస్థావరాలను ధ్వంసం చేయాలని ట్రంప్ ఇచ్చిన పిలుపునకు ఇజ్రాయెల్ కనుక స్పందిస్తే పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా మారతాయి? మరో యుద్ధానికి ట్రంప్ పిలుపునిస్తున్నారా అన్న భావన అమెరిక న్ ఓటర్లలో కనిపిస్తోంది. ఇదే ధోరణి మరింత ప్రబలితే ఎన్నికల్లో ట్రంప్ అత్యంత సులువుగా ఓటమికి చేరువవుతారని ప్రత్యేకించి చెప్పనవ సరంలేదు. ●

# పిల్లల సృజనాత్మకతకు 'బ్యాగ్‌లెస్ డే' ఉపకరిస్తుందా!



మల్లాడి శ్రీనగేష్

విద్యావిషయక విశ్లేషకులు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ - ఎన్.సి.ఆర్.టి. ఈ మధ్యనే తలపెట్టిన పది రోజుల బ్యాగ్‌లెస్ డే - పిల్లలకు పుస్తకాల బరువు బ్యాగ్ భారాన్ని తగ్గించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక రోజుకు ఆరు గంటల పాటు అనగా విద్యా సంవత్సరంలో 1000 గంటల విలువైన సమయాన్ని లేదా పాఠశాల పని సమయంలో 60 గంటలు నూతన విద్యా విధానం 2020ప్రణాళికా ప్రగతిలో భాగంగా వర్క్‌ఆఫ్ వరల్డ్ అనగా ప్రపంచీకరణలో రానున్నఉద్యోగ ఉపాధి అవకాశాల ఒరవడిని విద్యార్థులు అవగతం చేసుకొనేలా అవగాహన కల్పించటం, వర్క్ సెంటర్డ్ పెడోగోజి అనగా నైపుణ్య ఆధారిత విద్య - ఉద్యోగ అవకాశాలను అందుకోవటంలో విద్యార్థులు గడించాల్సిన విద్యలోభాగంగా పాఠశాలలు ప్రదర్శించాల్సిన నైపుణ్యాధారిత విద్యాబోధన వంటి విషయాలపై విద్యార్థులకు ఎటువంటి భేషజాలు లేకుండా పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సంసిద్ధపరచటం "బ్యాగ్‌లెస్ డే" ప్రధాన భూమికగా ఎన్.సి.ఆర్.టి. నిర్దేశించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఆయా తరగతుల నిర్వహణలో విద్యార్థులకు ప్రతి రోజు ఎదుర్కొనే లేదా గడించిన అనుభవాల సమీక్ష, పరిశీలనాత్మక అనుభవాత్మక విద్య, సమాజంతో సత్సంబంధాల నేపథ్యం, పాఠాలను నేర్చుకోవటమే కాదు, దానికి ప్రయోగాత్మకత ద్వారా ఫలితాలను పునఃసమీక్షించటం, తద్వారా అనుభవాత్మక విద్యను గడించటమే కాక ప్రతి ఉపాధి లేదా ఉద్యోగావకాశాలను అంకిత భావంతో అలవరచుకోవటం వంటి విషయాల అవగాహన కూడా "బ్యాగ్‌లెస్ డే" కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఆలోచనాశక్తిని మెరుగుపరిచేలా చేయటం కూడా ఈకార్యక్రమ ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే భోపాల్ రాష్ట్రంలో పి.ఎస్.ఎస్. అను కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణాసంస్థ ఈ నేపథ్యాలను ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులు పారిశ్రామిక వృత్తివిద్య, నైపుణ్యాల నేర్పరితనాన్ని తద్వారా సాధించిన ఫలితాలను అధ్యయనంతో "బ్యాగ్‌లెస్ డే" కార్యక్రమాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలుకు మార్గదర్శకాలను రూపొందించి ఒక ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా మూడు రంగాలపై నిర్దేశించారు. సైన్స్, పర్యావరణం, సాంకేతికత, పర్యావరణ విభాగంలో మొక్కలు, పక్షుల గురించి అధ్యయనం,అవగాహన, భూమి,మట్టి సాంద్రతను అర్థం చేసుకోవటం, సోలార్, జీవ వాయువు,వ్యవసాయ వ్యర్థాలు, పేడ, మునిసిపల్ వ్యర్థాలు, మొక్కల పదార్థం, మురుగునీరు, పచ్చని వ్యర్థాలు, మురుగునీరు, ఆహార పదార్థాల వ్యర్థాల ద్వారా బయోగ్యాస్ (జీవ వాయువు) ప్లాంటుల ఏర్పాటు వల్ల లభించే లాభాలపై అవగాహన, కృత్రిమ మేధపై అవగాహన, అంతర్జాలం ద్వారా పరిణమిస్తున్నప్రమాదాలు, వాటి నివారణపై అవగాహన, డ్రోన్‌శిక్షణ, వ్యర్థ పదార్థాలను వేరుచేయటం, రీ సైక్లింగ్ వంటి ప్రక్రియలపై అవగాహన, రెండవ అంశం ప్రభుత్వ సంస్థలపై ముఖ్యముగాస్థానిక సంస్థలపై అనగా పంచాయతీ కార్యాలయం,బ్యాంకు, పాల శుద్ధి కేంద్రాల, నిర్మాణ రంగాల పరిశీలన, మూడవ అంశంగా కళలు, చరిత్ర,సంస్కృతి, పప్పెట్ల కళలపై అవగాహన, నాట్యం, పుస్తక ప్రదర్శనల సందర్శన, చారిత్రక కట్టడాల సందర్శన వంటి ముఖ్యమైన కార్యక్రమాలను "బ్యాగ్‌లెస్ డే" కార్యాచరణలో పొందుపరిచారు. గతంలో ఈ కార్యక్రమాన్ని నో బ్యాగ్ డే గా ప్రకటించి పోటీ ప్రపంచంలో చదువుల పేరుతో పిల్లలను ఎక్కువ పుస్తక సామగ్రితో ఉక్కిరిబిక్కిరి చేయటం,హోమ్‌వర్కు క్లాసువర్కు వయసుకుమించిన భారాన్ని కలిగించటం సర్వసాధారణమైపోయింది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రభుత్వం పాఠశాల పిల్లలకు పెద్దపెద్ద పుస్తకాల బరువును తగ్గించాలని, తద్వారా పిల్లలకు చిన్న వయసులోనే పరిణమించే ఆరోగ్య సమస్యలను నియంత్రించాలని ఒక దృఢమైన నిర్ణయం తీసుకున్నారు. ఈదిశగా నో బ్యాగ్ డే గా వారానికి ఒక రోజు కేటాయించి పిల్లలకు పుస్తకాల బ్యాగ్



బరువు తగ్గించటం, వారానికి ఒక రోజు ప్రత్యేకించి పిల్లల వ్యక్తిత్వ వికాసాభివృద్ధికి ఉపకరించు కార్యక్రమాలు చేపట్టటం, తద్వారా పిల్లలకు బ్యాగ్ అనే బరువును తగ్గించి ఒక ఆహ్లాదకరమైన బడి వాతావరణాన్ని కల్గించేలా కేంద్ర విద్యాశాఖ తీసుకున్న నిర్ణయానికి, స్కూల్ బ్యాగ్ పాలసీకి కట్టుబడి ఆయా రాష్ట్ర విద్యాశాఖలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతోబాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో నో బ్యాగ్ డే ప్రణాళికను సిద్ధం చేసివివిధ సృజనాత్మక కార్యక్రమాలతో ఎంతో ఉపయుక్తముగా నిర్వహిస్తున్నారు. "బ్యాగ్‌లెస్ డే" వంటి కార్యక్రమం ద్వారా పాఠశాల కరిక్యులమ్‌తోబాటు బడి వెలుపల వివిధ కార్యక్రమాలతో క్షేత్ర సందర్శన, ప్రయోగాలు, స్థానిక వృత్తి విద్యా నిపుణులను కలవటం, స్థానిక గ్రామీణ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారిని కలవటం వాటి పట్ల విషయ పరిజ్ఞానం అలవరచుకోవటం వంటి ప్రధాన అంశాలు కాగా, ప్రత్యేక పరిశోధన, ప్రజలతో కలసి మాట్లాడి సత్సంబంధాలను పునరుద్ధరించుకోవటమే కాక స్థానికవిషయాలపై తగిన అవగాహనను సంపాదించుకోవటం ద్వారా పిల్లల్లో సామాజిక స్పృహ, విషయ పరిజ్ఞానం,కొత్త విషయాలు నేర్చుకోవటం, సంభాషించటం, తన అభిప్రాయాలను పంచుకోవటం ఈ విషయాలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలను, సమాజంలో నడుస్తున్న తీరుతెన్నులను సులభంగా తెలుసుకొని తన భవిష్యత్తుకు ఆకళింపు చేసుకొనేలా ఈ కార్యక్రమం చాలా ఉపకరిస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకించి సమ్మిళిత విద్యకు అనగా వివక్షలేని అభ్యసనకు, పిల్లలందరూ ఒక్కతాటిపై నడిచే కార్యక్రమంగా రూపొందించటంలో పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టిపెట్టాలి. కార్యక్రమ నిర్వహణలో ముఖ్యముగా ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు సంబంధించి వారిపట్ల జాగ్రత్త వహించటమే కాకుండా వారి మానసిక ఉల్లాసానికి తదనుగుణమైన కార్యక్రమాల రూపకల్పనతో దివ్యాంగ పిల్లలకు, బాలికలకు, ఎటువంటి వివక్షకు తావులేకుండా అందరి పిల్లల భాగస్వామ్యాన్ని పెంపొందించటం, స్నేహభావాలను ప్రోత్సహించటం తద్వారా ప్రతివిద్యార్థి స్వతంత్ర భావాలతో తన భవిష్యత్తును నిర్ధారించుకొనే జీవన నైపుణ్యాలను కూడా సంతరించుకొనేలా కార్యక్రమాలను రూపొందించి పాఠశాలయాజమాన్యాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించటం పాఠశాల ప్రగతికి ఒక చక్కని సోపానము కాగలదు. అయితే "బ్యాగ్‌లెస్ డే' కార్యక్రమం ఒక నిర్దిష్ట పరిధిలో అమలు చేయటానికి కేంద్ర విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని తలపెట్టటానికి ఈ కార్యక్రమ మూలసూత్రాల ఒరవడిని కొంచెం సూక్ష్మ దృష్టితో చూడాల్సిన ఆవశ్యకత చాలా వున్నదని చెప్పకతప్పదు. ఎందుకనగా అమలుకు అదనపు నిధులు, సిబ్బంది, వివిధ నైపుణ్యాలుగల వ్యక్తుల సమీకరణ,వారి సహకారాన్ని ముందుగానే గుర్తించి ఆహ్వానించటం తద్వారా మరింత నాణ్యతను జోడించటం వంటి విషయాలపట్ల పాఠశాల యాజమాన్యాలు చొరవచూపితే ప్రగతి మరింత సులభతరమౌతుంది. తద్వారా కార్యక్రమ లక్ష్యాలను చేరుకోవటానికి పాఠశాల యాజమాన్యాలకు మరింత వీలవుతుంది. ఈ కార్యక్రమం ద్వారా తప్పనిసరిగా నూతన విద్యావిధానంలో పొందుపరచిన విద్యార్థులకుఅందించాల్సిన 21వ శతాబ్దపు నైపుణ్యాల నేపథ్యాన్ని జోడించటం విద్యార్థుల ప్రగతికి ఒక చక్కని తార్కాణమౌతుంది. ఇదేలక్ష్యంతో 21వ శతాబ్దపు నైపుణ్యాలను ప్రామాణికంగా తీసుకొని వాటిలో ప్రధానమైన ఐదు ముఖ్య సూత్రాలైన, ప్రధానంగా సూచించిన '5 సి' లు అనగా క్రియేటివిటీ,సృజనాత్మకత,క్రిటికల్ థింకింగ్,క్లిష్టమైన ఆలోచన, కమ్యూనికేషన్, సంభాషణ, కొలాబరేషన్, సహకారం, క్యూరియాసిటీ వంటి ప్రధానాంశాలపై ప్రతి విద్యార్థినీ తీర్చిదిద్దాలని, దానికి పాఠశాల యాజమాన్యాలు తగిన శ్రద్ధ వహించాలని ప్రభుత్వం ప్రధానంగా భావించింది అని చెప్పక తప్పదు. కార్యక్రమం పేరు ఏదైనా దాని నిర్వహణ, దాని శాస్త్రీయత,దానిలక్ష్యం, తద్వారా సిద్ధించాల్సిన ఫలితాలు స్పష్టంగా అందరూయోచించాలి. అంతేకాక, ఈ కార్యక్రమం దేశంలో అన్ని యాజమాన్య పాఠశాలలకు వర్తిస్తుంది. ప్రభుత్వ ఉత్తర్వులు అన్ని పాఠశాలలు తు.చ.తప్పక పాటించాల్సి వుంది. కాని ప్రైవేట్ యాజమాన్యాలు నో బ్యాగ్ డేను అంతంత మాత్రంగానే పాటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ పరిస్థితి నుండి పిల్లలను బయటకు తీసుకురావాలి. ●

# డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

## మహారాష్ట్రలో ధ్వజమెత్తిన ప్రధాని మోడీ



**ముంబయి, అక్టోబరు 5:** డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీచేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. శనివారం మహారాష్ట్ర పర్యటనలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఇటీవలే వేలకోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో ఒక కాంగ్రెస్‌నేత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయని కాంగ్రెస్ నేతల వైఖరిని రుజువు చేస్తోందని ఆయన మండిపడ్డారు. మహారాష్ట్రలోని వాసింలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ డ్రగ్స్ కేసుగురించి ప్రస్తావించారు. యువతను కాంగ్రెస్ పార్టీ మాదకద్రవ్యాలవైపు నెట్టి ఆసొమ్ముతో ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని భావిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని అర్బన్ నక్సల్స్ ముఠా పాలిస్తోందని, ఆపార్టీ ప్రమాదకరమైన అజెండాను ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులతో కాంగ్రెస్ ఎంత సన్నిహితంగా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ కూడా దళితులు, వెనుక బడిన వర్గాలు,గిరిజనులను తమతో సమానంగా పరిగణించదని దుయ్యబట్టారు. భారత దేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారుభావిస్తారని ఆరోపించారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధానిమోడస్థానికంగా ఉన్న జగదాంబ మాత ఆలయంలో పూజ చేసారు. అనంతరం సంత్ సేవాలాల్ మహరాజ్ సమాధివద్దకువెళ్లి సాంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్‌మ్యూజియం ప్రారంభించారు. ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రో లైన్‌నుప్రారంభించారు. పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి పథకం కింద 18వ విడత నిధులు విడుదలచేసారు. ఈ విత సుమారు 9.4కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్లు నిధులు విడుదలచేసామని మోడీ ఈసందర్భంగా వెల్లడించారు. ఈసందర్భంగా మహారాష్ట్రలో మొత్తం 32,800 కోట్లరూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. నవరాత్రి సందర్భంగా అనేక అభివృద్ధిప్రాజెక్టులకు భూమిపూజలుచేసిన సందర్భంగా మోడీ ఎంతోపవిత్రమైన రోజున ఈ పనులుచేపట్టామన్నారు. థాణెలో జరుగుతున్న అభివృద్ధిప్రాజెక్టులు ఇపుడుమహారాష్ట్ర అధునాతన అభివృద్ధికి నాందిపలికాయన్నారు. ముంబయి ఎంఎంఆర్‌ప్రాజెక్టులు 30 వేలకోట్లకుపైగా ఉన్నాయని, థానే ఇంటిగ్రల్‌రింగ్‌మెట్రోరైల్ ప్రాజెక్టును 12 వేల కోట్లతో చేపడుతున్నామని ప్రకటించారు. ముంబయి ఆరేనుంచి బికెసి వరకూ కూడా మెట్రోప్రారంభం అయిందని, సుదీర్ఘకాలంగా ముంబయి ప్రజలు ఈ మెట్రోలైన్ రావాలని కోరుకుంటున్నారని వారి కలలు సాకారం అయ్యాయని అన్నారు. థాణె పట్ల బాలాసాహెబ్ థాకరేకు ప్రత్యేక అభిమానం ఉండేదని, థాణెనగరం ఆనంద్‌దిఘేసొంతనగరం అని కూడా చెప్పారు. థాణెనుంచే దేశానికి మొట మొదటి మహిళా డాక్టర్‌ను అందించిందన్నారు. డా.ఆనంద్‌భాయ్‌జోషి థాణెకు చెందినవారేనని చెప్పారు. వికసిత్‌భారత్ ఇపుడు ప్రతిభారతీయుని లక్ష్యమని ముంబయి, థాణె వంటి నగరాలు భవిష్యత్ ఆధునిక నగరాలకు నిదర్శనమని చెప్పారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గత ప్రభుత్వాలు మౌలిక సౌకర్యాలు కల్పించలేకపోయాయని ముంబయి నగరాన్ని ముంచెత్తుతున్న సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ధ్వజ మెత్తారు. మొత్తం 300 కిలోమీటర్ల మెట్రో రైల్ నెట్‌వర్క్‌ను అభివృద్ధిచేసామనిమోడీ అన్నారు. ఇపుడు మెరైన్‌డ్రైవ్‌నుంచి బాంద్రాకు వెళ్లే సమ యం 12 నిమిషాలు పడుతోందని కోస్టల్‌రోడ్ కారణంగానే ఈ నిడివి తగ్గిందన్నారు. అటల్ సేతు ఉత్తర, దక్షిణ ముంబయిలమధ్య దూరం తగ్గించిందని మోడీచెప్పారు. మహారాష్ట్ర అభివృద్ధి ఏకైక లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తోందని, గత ప్రభుత్వాలు తూతూ మంత్రం వైఖరిని అనుసరించేపద్ధతి ఇకపై పోయిందని అన్నారు. ముంబయి మెట్రోను రెండున్నరేళ్లపాటు జాప్యం చేసారని, దీనివల్ల వ్యయం 14వేల కోట్లవరకూ పెరిగిందన్నారు. మహారాష్ట్ర పన్ను చెల్లింపుదారులకే కదా ఈ భారం అని ఆయన గతప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రజలపై ఆభారం పడుతోందని కాంగ్రెస్ పార్టీని పరోక్షంగా విమర్శించారు. సుస్థిర విధానాలు, నిజాయితీ పాలన అటు దేశానికి ఇటు మహారాష్ట్రకు అవస రమని అన్నారు. తమ హయాంలోనే హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు అనేకం వచ్చాయని, 25కోట్ల మందిని పేదరికంనుంచి విముక్తికల్పించామని మోడీ అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ సిపిరాధాకృష్ణన్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సిఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్‌పవార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బుర్కినాఫాసోలో 600 మంది ఊచకోత

## పేట్రేగిపోయిన ఉగ్రమూక

**ఓగడొగా, అక్టోబరు 5:** పశ్చిమ ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసోలో అత్యంత భయానక ఘటన చోటుచేసుకుంది. బర్సాలోగో పట్టణంలో ఉగ్రవాదులు కిరాతకానికి పాల్పడ్డారు. కొన్ని గంటల వ్యవధిలోనే దాదాపు 600 మందిని పిట్టల్ని కాల్చేసినట్లు కాల్చిచంపారు. ఆగస్టులో జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగు చూసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మృతదేహాలను సేకరించేందుకే మూడు రోజులు పట్టిందట! గత ఆగస్టు 24న బర్సాలోగో పట్టణంపై బైక్‌లపై దూసుకొచ్చిన ఉగ్రవాదులు కన్పించిన వారినల్లా కాల్చేశారు. మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నారులే కావడం గమనార్హం. అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ అనుబంధ సంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమిన్ (జెఎన్ఐఎం) మిలిటెంట్లు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. బుర్కినాఫాసోలో మిలిటెంట్లు తరచూ దాడులకు పాల్పడుతుండటంతో ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల చుట్టూ లోతైన కందకాలు తవ్వుకోవాలని అక్కడి సైన్యం ఆదేశించింది. దీంతో ఆగస్టు 24న బర్సాలోగో ప్రజలు తవ్వకాలు జరుపుతుండగా ఉగ్రవాదులు వారిని సైనికులుగా భావించి దాడికి పాల్పడ్డారు. ప్రాణభయంతో ప్రజలు పరుగులు పెట్టినా వెంటాడి మరి కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు కథనాలు వెల్లడించాయి. తొలుత ఈ ఘటనలో 200 మంది మరణించినట్లు ఐరాస అంచనా వేసింది. కానీ, దాదాపు 600 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తాజాగా గణాంకాలు వెలువడ్డాయి. ఘటన తర్వాత మృతదేహాలను సేకరించేందుకు స్థానిక అధికారులకు మూడు రోజుల సమయం పట్టిందని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. ఈ దాడి తర్వాత బుర్కినా ఫాసో వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. కానీ, వారిని సైన్యం అణచివేసినట్లు తెలుస్తోంది. ఈ దేశంలో రెండుసార్లు సైన్యం తిరుగుబాటు చేసిన తర్వాత 2022లో పాలన మిలిటరీ జుంటా చేతుల్లోకి వచ్చింది. అప్పటి నుంచి ఇలాంటి ఊచకోతలు తరచూ జరుగుతున్నాయి. గతంలో మిలిటెంట్లకు సహకరిస్తున్నారని ఆరో పిస్తూ రెండు గ్రామాల్లోని దాదాపు 200 మందికిపైగా పౌరులను సైన్యమే కాల్చి చంపడం గమనార్హం.

# నితీశ్‌కు భారతరత్న ఇవ్వాలంటూ పాట్నాలో పోస్టర్లు

**పాట్నా, అక్టోబరు 5:** జనతాదళ్ కార్యనిర్వాహక కమిటీ సమావేశం జరుగుతున్న తరుణంలో పాట్నాలో శనివారం ఒక్కసారిగా అనూహ్య రీతిలో పోస్టర్లు వెలిసాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు భారత్ రత్న ఇవ్వాలని కోరుతూ పార్టీ నాయకుడు ఛోటుసింగ్ పేరిట ఈ పోస్టర్లు వెలిసాయి.

దేశంలోనే అత్యున్నతస్థాయి పౌర పురస్కారం భారతరత్నకు నితీశ్‌కుమార్ అన్ని విధాలా అర్హులని ఛోటుసింగ్ పోస్టర్లలో పేర్కొ న్నాడు. జెడియు కార్యాలయం బయట, పాట్నా లోని ప్రధాన వీధుల్లో ఛోటుసింగ్ ఆధ్వర్యంలో ఈ పోస్టర్లు వెలిసాయి. నితీశ్‌కుమార్ పెదనద ఫోటోతోపాటు పార్టీకి చెందిన ఇతర నాయకులను ఈ పోస్టర్‌లో ముద్రించారు. వారితో




పాటు తనపేరు ఫోటో కూడా ఛోటుసింగ్ వేసుకున్నాడు. బీహార్ ప్రజలకు చిరపరిచితులయిన సోషలిస్టు నాయకుడు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌కు భారతరత్న ఇవ్వాలని ఆపోస్టర్‌లో పొందుపరిచారు. నితీశ్‌కుమార్ రాష్ట్రానికి చేసిన సేవలు సోషలిస్టు సిద్ధాంతాలు, ఆలోచనలు, అభివృద్ధి వంటి వాటిని ప్రతిబింబిచే విధంగా ఈ పోస్టర్‌ను అచ్చువేసారు. ఛోటుసింగ్ తాను వ్యకిగతంగానే నితీశ్‌కు భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నానని చెప్పాడు. అయితే ఈపోస్టర్ల హంగామా అంతా కూడా ముఖ్యమంత్రి నితీశ్‌దృష్టిలో పడేందుకేనని పార్టీనేతలు చెవులు కొరుక్కుంటున్నారు.

2005నుంచి బీహార్ అభివృద్ధిరూపశిల్పి నితీశ్‌కుమార్ అని జెడియు ఆయన్నే ప్రధానంగా కీర్తిస్తూ వస్తోంది. 19 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఆయన పనిచేసిన హయాంను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. 2014లో చిన్నపాటి బ్రేక్‌వచ్చింది. జితన్‌రామ్ మాంజి కొంతకాలం బాధనయతలు స్వీకరించారు. ఆతర్వాత మళ్లీ సీఎం అయానయరు. బీహార్‌లోసుపరిపాలనకు నితీశ్ బీజం వేసారని, అనేక కీలక సంస్కరణలు, ప్రాజెక్టులు అభివృద్ధిచేసారని నాయకులు చెప్పుకుంటు న్నారు. పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించింది దేశంలో నితీశ్ కుమార్ ఒక్కరేనని జెడియు ప్రచారంచేస్తోంది. అంతేకాకుండా అటల్‌బిహారి వాజ్‌పేయి ప్రభు త్వంలో కేంద్ర మంత్రిగాపని చేసారు. రైల్వేలు, వ్యవసాయ శాఖలు నిర్వహించారు. జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్‌ఝా, జాతీయ ఉపాధ్యక్షుడు బశిష్ట నారాయణ్ సింగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మనిష్ వర్మ, రాష్ట్ర అద్యక్షుడు ఉమేశ్ కుష్వాహాలు ఈ సమావేశ ానికి హాజరవుతున్న తరుణంలో ఛోటుసింగ్ పోస్టర్లు చర్చనీయాంశం అయ్యాయి.



# మేఘాలయలో వరదలు..పది మంది మృతి

**షిల్లాంగ్, అక్టోబరు 5:** భారీ వర్షాలు వరదలతో మేఘాలయలోని గారో హిల్స్ ప్రాంతంలో కనీసం పది మంది చనిపోయారు. గ్యారోహిల్స్ ప్రాంతంలోని ఐదు జిల్లాలు కూడా వరదలకు భారీగా దెబ్బతిన్నాయి. పశ్చిమగారోహిల్స్, దక్షిణ గారోహిల్స్‌లోని మొత్తం పది జిల్లాల్లో రెండు జిల్లాల్లో మరింత దారుణంగా దెబ్బ తిన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా ప్రస్తుతపరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కుంభవృష్టి వర్షాలతో దాలు ప్రాంతంలోను పశ్చిమగారోహిల్స్ ప్రాంతంలోని మైదాన ప్రాంతాల్లోను అపారనష్టం కలిగించాయని వెల్లడించింది. దక్షిణ గ్యారో హిల్స్‌లోని గాసువాపురప్రాంతం కూడా దెబ్బతిన్నదని, ఈప్రాంతంలోనే ఒక వంతెన కూడా కొట్టుకునిపోయిందని చెప్పారు. దాలుప్రాంతంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు సీఎం కార్యాలయం ప్రకటించింది. హతియేసియా సంగ్మా ప్రాంతంలో ఏడుగురు వ్యక్తులు ఈ వరదల్లో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. సీఎం వెంటనే ప్రభుత్వంనుంచి ఎలాంటి సాయం అయినా తీసుకుని బాధితులను రక్షించాలని కోరారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఈప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. దాలు, బాఘమారా ప్రాంతాల మధ్య రోడ్డు కనెక్టివిటీ పూర్తిగా దెబ్బతిన్నది. అనేకచోట్ల కొండచరియలు విరిగిపడటంతో ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. విద్యుత్‌సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. వచ్చే 24 గంటల్లో సరఫరాను పునరుద్ధరిస్తామని, రాకపోకలు పునరుద్ధరించేందుకు కృషిచేస్తున్నట్లు సీఎంఒ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

## అజిత్‌వర్గం ఎన్సీపీనేత దారుణ హత్య

**ముంబయి, అక్టోబరు 5:** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న మహారాష్ట్రలో రాజకీయ హత్యలు అప్పుడే ప్రారంభం అయ్యాయి. అజిత్‌పవార్ వర్గానికి చెందిన సీనియర్ ఎన్సీపీ నాయకుడు సచిన్‌కుర్మి దారుణ హత్యకు గురయ్యారు. ముంబయిలోని బైకుల్లా ప్రాంతంలోనే దుండగులు ఆయనపై దాడిచేసి హత్యచేసారు. రాత్రి 12.30 గంటలప్రాంతంలో కుర్మిపై పదునైన ఆయుధంతో హంతకులు దాడిచేసినట్లు పోలీసులు తెలిపారు. ఎంహడా కలానీ బయట ఆగంతకులు మాటువేసి ఉన్నారని, అటుగా వచ్చినవెంటనే కుర్మిపై దాడిచేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. సమా చారం తెలిసిన వెంటనే హుటాహుటిన పోలీస్ బలగాలు అక్కడకు చేరుకున్నాయి. కుర్మిని సమీపంలోనే ఉన్న జెజె ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. హత్యకేసును దర్యాప్తుచేసి హంతకుల కోసం వేట ప్రారంభించారు. మహారాష్ట్రలో త్వరలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఈ హత్య ఇపుడు రాజకీయ పార్టీల్లో కలకలం రేపుతోంది. హత్యకు వ్యక్తిగత కారణాలా, రాజకీయ కక్షలా అన్న కోణంనుంచి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహం పోస్టు మార్టంకోసం పంపించి ప్రత్యేక గాలింపు బృందాలను రంగంలోకి దించారు. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కొనసాగినా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఈప్రాంత వాసులను సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు అప్రమత్తంచేసారు.

## అయ్యప్ప దర్శనాలకు ఇక ఆన్‌లైన్ బుకింగ్

### సిఎం విజయన్ సమీక్షా సమావేశంలో నిర్ణయం

**తిరువనంతపురం, అక్టోబరు 5:** శబరిమలై అయ్యప్ప దర్శనం కోసం ఆన్‌లైన్ బుకింగ్ ద్వారానే యాత్రీకులకు అనుమతించాలని కేరళప్రభుత్వం ప్రకటించింది. మరోనెలరోజుల్లో మకర విళక్కు సీజన్‌ప్రారంభం అవుతున్నందున కేరళ ప్రభుత్వం తన తాజా నిర్ణయం ప్రకటించింది. రోజుకు గరిష్టంగా 80వేల మందిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తామని అధికారులు తెలిపారు. వర్చువల్ క్యూ బుకింగ్ సమయంలో యాత్రీకులు తమ ప్రయాణ మార్గాన్ని కూడా ఎంచుకునే అవకాశం ఉందని సిఎంఒ వెల్లడించింది. తీర్థయాత్ర సన్నాహకాలను సమీక్షించేందుకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోనే ఆన్‌లైన్ బుకింగ్‌నిర్ణయం తీసుకున్నారు. మకరవిళక్కు సీజన్‌లో భక్తులు రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకోసం రాష్ట్రప్రభుత్వం ముందుగానే చర్యలు చేపట్టింది. అటవీ మార్గంలో వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పార్కింగ్ సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టినట్లు తేలింది. శబరిమలైకు వెళ్లే మార్గంలో రోడ్లు దానిచుట్టూ పార్కింగ్ నిర్వహణ పనులు త్వరలో పూర్తవుతాయని చెప్పారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక అతిథి గృహ నిర్మాణం కూడా పూర్తిచేసామని త్వరలో నే మరొకటి కూడా నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు కేరళ అధికారులు సీఎంకు వివరించారు.

# ఆయుధాలు ఎప్పుడో వదిలేశా.. నేనిప్పుడు గాంధేయవాదిని

## వేర్పాటు వాది యాసిన్ మాలిక్



**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** తాను ఇప్పుడు గాంధేయవాదిగా మారిపోయానని వేర్పాటువాది యాసిన్ మాలిక్ వెల్లడించాడు. 1994 నుంచి సాయుధ పోరాటాన్ని వదిలేశానని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ఉపా ట్రిబ్యునల్ తెలిపాడు. ఐక్యత, స్వతంత్రతతో కూడిన కశ్మీర్‌ను ప్రోత్సహించేందుకే తాను హింసను విడనాడానని ట్రిబ్యునల్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్నాడు. జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్, యాసిన్‌పై కేంద్రం అయిదేళ్లపాటు నిషేధం విధించింది. దీనిని సమీక్షించిన ఉపా ట్రిబ్యునల్ ఆ నిషేధాన్ని సమర్ధించింది. ఈ నేపథ్యంలోనే యాసిన్ అఫిడవిట్ సమర్పించాడు. ఇదిలా ఉంటే 1990 జనవరి 25న పాత శ్రీనగర్ ఎయిర్‌ఫీల్డ్‌లో విధుల నిర్వహణకు సిద్ధమైన వాయుసేన సిబ్బంది శ్రీనగర్ శివార్లలోని రావల్‌పుర ప్రాంతంలో పికప్ కోసం ఎదురుచూస్తున్నారు. అంతలోనే ఉగ్రవాదులు వారిపై కాల్పులకు పాల్పడ్డారు. మాలిక్ నాయకత్వంలోనే ఈ ఘాతుకం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో స్క్వాడ్రన్ లీడర్ రవిఖన్నా సహా నలుగురు మృతి చెందగా 22 మంది గాయపడ్డారు. ఆ సమయంలో మాలిక్ జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ తరఫున పనిచేశాడు. ఆ తర్వాత అరెస్టయిన అతడిపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. 1994లో మాలిక్ జైలు నుంచి విడులయ్యాడు. 1995లో విచారణపై కోర్టు స్టే విధించింది. అనంతరం జెకెఎల్ఎఫ్ ముక్కలైంది. ఇందులో ఒక వర్గానికి మాలిక్ నాయకత్వం వహించాడు. అనంతరం ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చా డనే ఆరోపణలు రుజువుకావడంతో అతడికి శిక్ష పడింది. ప్రస్తుతం తీహార్‌జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. ఇదిలా ఉంటే వాయుసేన సిబ్బందిపై కాల్పుల కేసులో ప్రధాన షూటర్, కశ్మీర్ వేర్పాటువాది యాసిన్ మాలిక్ అని విచారణలో భాగంగా ప్రత్యక్షసాక్షి గుర్తించిన సంగతి తెలిసిందే.

# నాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే దాడి: బాల్‌రాజ్‌కుందు ఆరోపణ



**ఛండీఘర్, అక్టోబరు 5:** హర్యానా జన్‌సేవక్‌పార్టీ నుంచి మేహమ్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీచేస్తున్న బాల్‌రాజ్‌కుందు తనపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ డాంగి దాడిచేసి గాయపరిచారని, ఆతని వ్యక్తిగత సహాయకుడు కూడా తనపై దాడికి దిగారని ఆరోపించారు. తన దుస్తులు చించివేసి దాడిచేసి తీవ్రంగా కొట్టారన్నారు. ఇందుకు సంబంధించిన విడియో సందేశాన్ని వారు విడుదలచేసారు. నియోజకవర్గంలో 134వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తుండగా ఈ దాడి చేసారన్నారు. డాంగి తన దుస్తులను చించివేసి తనపై చేయిచేసుకున్నారని, తన సహాయకుడిని కూడా తీవ్రంగా కొట్టారని చెప్పాడు. మేహమ్ అసెంబ్లీనుంచి గతంలో కూడా కుందు ఎమ్మెల్యేగాపనిచేసారు. ఆనంద్‌సింగ్ డాంగి తనకుమారుడి ఓటమి ఖరారయిందని తెలుసుకున్నారని కాంగ్రెస్ అభ్యర్థిగా తన కుమారుడు బలరామ్ డాంగిని పోటీకి పెట్టారని చెప్పారు. తనపై దాడిపట్ల ఓటర్లు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకుని విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. జన్‌సేవక్‌పార్టీ అభ్యర్థి బలరాం డాంగిపై పోటీకి దిగారు. బీజెపి నుంచి దీపక్ హూడా కూడా మేహమ్ నుంచి పోటీచేస్తున్నారు. 90 నియోజకవర్గాల్లోను ఒకేసారి పోలింగ్ జరుగుతోంది. మొత్తం 1027 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. రెండుకోట్లకుపైగా ఉన్న ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు.

# వలస కార్మికులకు 'కార్డు'ల జారీలో ఇంత తాత్సారమా?

## సుప్రీం కోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** రేషన్ కార్డుల కోసం ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోలనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది. అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవ హారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలిన స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా ఈ శ్రమ్ పోర్టల్‌ను దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వసల కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మానరతమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాం తాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# గుర్రంపై వచ్చి ఓటువేసిన బిజెపి ఎంపి నవీన్‌జిందాల్



**కురుక్షేత్ర(హర్యానా), అక్టోబరు 5:** బిజెపి ఎంపి నవీన్‌జిందాల్ హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆదివారం గుర్రంపై వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేసారు. రాష్ట్రప్రజలు ఈ సారి కూడా బిజెపికే మద్దతు పలుకుతారని ఆయన అన్నారు. పోలింగ్‌లో పాల్గొనేందుకు ప్రజల్లో ఉత్సాహం పెరిగిందని, ఉదయంనుంచే అనేక మంది లైన్లలో నిలుచుని వేచి ఉండి మరీ ఓటుహక్కు వినియోగించుకున్నారని హర్యానా ప్రజలు వరుసగా మూడోసారి కూడా బిజెపికి పట్టం కట్టేందుకే నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, మళ్లీ నాయబ్‌సింగ్ సైనీయే ముఖ్యమంత్రి కావడం కూడా ఖాయమేనని జిందాల్ అన్నారు. పోలింగ్ కేంద్రం వరకూ ఆయన గుర్రంపైనే వచ్చారు. గుర్రంపై రావడం ఎంతో పవిత్రంగా భావిస్తున్నట్లు చెప్పారు. తన తల్లిసావిత్రి జిందాల్ హిసార్‌నుంచే పోటీచేస్తున్నారని హిసార్‌కు ఎంతోచేయాలన్న లక్ష్యంతో ఉన్నారన్నారు. హిసార్ ప్రజలు ఎవరిని ఎన్నుకోవాలనేది వారే నిర్ణయించుకుంటారని జిందాల్ స్పష్టం చేసారు. ఇక హర్యానాలో ముఖ్యమంత్రి అభ్యర్థి పరంగా మాట్లాడుతూ అనిల్‌విజ్ కూడా సీనియర్ నాయకుడని సీఎం ఎవరన్నది కాలమే నిర్ణయిస్తుందని చెపుతూ పెద్ద నాయకుడికి మనసులో ఏదైన ఉంటే బయటకు చెప్పే హక్కు ఆయనకు ఉందని అన్నారు.

# బెంగాల్‌లో బాలిక కిడ్నాప్,హత్య

## దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఉద్రిక్తతలు



**కోల్‌కత్తా, అక్టోబరు 5:** కోచింగ్‌క్లాస్‌కు వెళ్లిన బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసిన సంఘటన బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఉద్రిక్తతలకు తావిచ్చింది. అల్లర్లు మరింత రేగకుండా అక్కడ ఏర్పాటు చేసిన పోలీస్ క్యాంప్‌ను కూడా ధ్వంసంచేసారు. పోస్టుమార్టం నివేదిక రావాల్సి ఉన్న తరుణంలో మైనం బాలికను అత్యాచారం చేసి హత్యచేసారని బిజెపి ఆరోపించింది. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అత్యాచారాలు హత్యలు పెరిగిపోయాయని ఆరోపించింది. ఇప్పటికే ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలి సంఘటనతో టిఎంసి ప్రభుత్వం సతమతం అవుతున్న తరుణంలో బెంగాల్‌లో చోటుచేసుకున్న ఈ సంఘటన మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోసింది. శనివారం తెల్లవారుఝామున ఆమె మృతదేహం పొలాల్లో పడి ఉండటాన్ని గుర్తించారు. ఆమె శరీరంపై అనేక గాయాలున్నట్లు కూడా పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు పంపించారు. ఆప్రాంతవాసులు తీవ్ర ఆగ్రహావేసాలు వ్యక్తంచేస్తూ పోలీస్ క్యాంప్‌ను కూడా ధ్వంసంచేసారు. తాను క్లాస్ అయిపోగానే ఇంటికి వచ్చేస్తానని తనకు చెప్పిందని, ఎంతకూ రాకపోవడంతో పోలీస్ ఔట్‌పోస్టును సంప్రదించినట్లు బాలిక తండ్రి చెప్పాడు. ఫిర్యాదురాగానే దర్యాప్తును ప్రారంభిస్తామని పోలీసులు తెలిపారు. 19 ఏళ్ల యువకుడు మోస్తాకిన్ సర్దార్ అనే వ్యక్తిని అరెస్టు చేసామని, కిడ్నాప్ హత్యకు సంబంధించి ఆతడితే కీలకపాత్ర అని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. నిరసనకారులు కర్రలు, చీపుళ్లు చేతపబట్టి విధ్వంసాలకు తెగబడటంతో భారీ ఎత్తున పోలీస్ బలగాలు ఆప్రాంతానికి చేరుకుని శాంతిభద్రతలను అదుపుచేసాయి. బిజెపి రాష్ట్ర అద్యక్షుడు కేంద్రమంత్రి సుకాంత మజుందార్ మాట్లాడుతూ ఈ బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసారని శాంతిభద్రతలు క్షీణించినందున మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. కొద్దిరోజుల్లోనే దుర్గాపూజ వేడుకలకు సిద్ధం అవుతున్నాయి. ఈతరుణంలో బాలికలు, మహిళలపై ఇలాంటినేరాలు జరుగుతున్నాయని, సీఎం మమతా బెనర్జీకి పాలనపై పట్టు కోల్పోయారని ఆమె వెంటనే రాజీనామా చేయాలని కోరారు. పోలీసులు మాత్రం పోస్టుమార్టం నివేదిక వస్తేనే అత్యాచారం ధృవీకరించగలుగుతామని, హత్యకోణం నుంచే దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వడోదర, రాజ్‌కోట్ విమానాశ్రయాలకు బాంబు బెదరింపులు


**న్యూఢిల్లీ, అక్టోబరు, 5:** దేశంలో వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. తాజాగా గుజరాత్‌లోని వడోదర, రాజ్‌కోట్ విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో సిఐఎస్ఎఫ్ ఇ మెయిల్‌కు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే పోలీసులు, బాంబుస్క్వాడ్స్, ఎయిర్‌పోర్ట్ ఉన్నతాధికారులు అక్కడి చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. అయితే దేశంలోని ఇతర విమానాశ్రయాలకు సైతం ఇలాంటి బెదిరింపులు వచ్చినట్లు వడోదర పోలీస్ కమిషనర్ నర్సింహా కమోర్ ధృవీకరించారు. ఈ బెదిరింపుల నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# రాహుల్ ఇంటిముందు ధర్నాచేస్తే ఊర్కొంటామా?




## రుణమాఫీపై కెసిఆర్ చర్చకు రావాలి.. రేవంత్‌ను నేను ఒప్పిస్తా
### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సవాల్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాహుల్ ఇంటిముందు నువ్వు ధర్నాకు వెళితే హరీశ్‌రావు.. అదేరోజు కెసిఆర్ ఇంటిముందు తాను దీక్ష చేస్తానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హెచ్చరించారు. శనివారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని ఆయన వివరించారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిలో ఉందని, అధికారులను కూడా రుణమాఫీ చేయాలని ఆదేశించారని చెప్పారు. పదేళ్లపాటు తెలంగాణ ప్రజలను కెసిఆర్ నిండా ముంచాడని, అందువల్లే ప్రస్తుతం ఈ పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ప్రజలను మోసం చేసిన మోసకారులు మీకంటే ఎవరు లేరని ఆయన అన్నారు. కెసిఆర్‌ది రైతు గుండె అనడం అన్యాయం తొమ్మిదిన్నర యేళ్లుగా మీ మామ చేసిన రైతు వ్యతిరేకవిధానాలు ఎవరు మరిచిపోలేరు హరీశ్‌రావు అని ప్రశ్నించారు. ఖమ్మం రైతులకు బేడీలు వేసినప్పుడు కెసిఆర్ గుండెకు ఏమైందని అడిగారు. మల్లన్నసాగర్ రైతులను పోలీసులతో కొట్టించినప్పుడు ఏమైంది.. అప్పుడు కెసిఆర్ గుండెను ఫ్రిజ్‌లో పెట్టారా అని ఎద్దేవా చేశారు. రైతులను మోసం చేసింది కెసిఆర్.. రైతులకు రుణమాఫీ చేసింది రేవంత్‌రెడ్డి.. రుణమాఫీపై చర్చకు సిద్ధమా? మీ కెసిఆర్‌ను చర్చకు తీసుకొని రండి.. మేం సిఎం రేవంత్‌రెడ్డిని ఒప్పిస్తాం అని ఆయన అన్నారు. మీ మామను ఒప్పించే కెపాసిటీ నీకు ఉందా అని నిలదీశారు. సిద్దిపేట వద్దే చర్చ పెడదాం.. దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది కెసిఆర్ ప్రభుత్వమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు, నీ మామ మోసాల కుటుంబం.. ప్రజలను మోసం చేసినందుకు కెసిఆర్ ఫాంహౌజ్ దగ్గర తాను దీక్ష చేస్తానని ఆయన హెచ్చరించారు. మీ మోసాల ముందు మేమేం పనికిరాము అని అన్నారు. మా పాలనలో లోపాలు ఉంటే సరిదిద్దుకొంటాం అని ఆయన అన్నారు.


గాయత్రి భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న చిరంజీవి దంపతులు

# సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గుండెపోటుతో మృతి

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), అక్టోబరు 5, ప్రభాతవార్త:** సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి (38)కి శుక్రవారం గుండెనొప్పి రావడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు గాయత్రికి చికిత్స చేస్తుండగానే తుదిశ్వాస వదిలారు. గాయత్రికి భర్త, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె సాయితేజస్విని చైల్డ్ ఆర్టిస్ట్. చిన్నవయసులోనే కూతురు కన్నుమూయడంతో మృతి చెందడంతో రాజేంద్రప్రసాద్ కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గాయత్రి భౌతికాయాన్ని కూకట్‌పల్లి కెపిహెచ్‌బి కాలనీలోని ఇందు ఫార్చ్యూన్ విల్లా 226లో సందర్శన కోసం తీసుకొచ్చారు. రాజేంద్ర ప్రసాద్ కూతురు మరణవార్త తెలుసుకున్న పలువురు సినీప్రముఖులు, రాజకీయ నాయకులు రాజేంద్రప్రసాద్ నివాసానికి చేరుకుని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సినీప్రముఖులు చిరంజీవి దంపతులు, నాగ్ అశ్విన్, త్రివిక్రమ్, అల్లుఅర్జున్, వెంకటేశ్, రఘుబాబు, రాజకీయ నాయకులు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు రాజేంద్రప్రసాద్‌ను కలిసి పరామర్శించి, గాయత్రి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం కెపిహెచ్‌బి కాలనీ 7వ ఫేజ్‌లోని వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు రాజేంద్ర ప్రసాద్ కుటుంబసభ్యులు పేర్కొన్నారు.

# బిసి కులాల సమాఖ్యలను కార్పొరేషన్‌లుగా మార్చండి
### సిఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** ఫెడరేషన్‌లుగా ఉన్న 10 బిసిల కులాలను కార్పొరేషన్‌లుగా మార్చి ఒక్కో కార్పొరేషన్‌కు వెయ్యికోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపి. ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం పలుఅంశాలతో కూడిన లేఖను విడుదల చేశారు. రాష్ట్రంలో బిసిసంక్షేమశాఖ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ, రజక, నాయిబ్రాహ్మణ, వాల్మీకి, భట్రాజు, మేధర, కృష్ణ బలిజ, పూసల, సగర, కుమ్మరి శాలివాహన ఫెడరేషన్లు ఉన్నాయని కానీ వాటిద్వారా ఆయా కులవృత్తులకు ఆర్థికసహాయం అందించాలంటే సభ్యత్వం ఉండాలన్నారు. పైగా సబ్సిడీ సైతం తక్కువగా ఉంటుందని 50శాతం వాటా లబ్దిదారులకు, 50శాతం వాటా బ్యాంకుల్లో డిపాజిట్ చేయాల్సి ఉంటుందని అప్పుడే లబ్దిదారులకు స్కీంలు మంజూరవుతాయన్నారు. దీంతో సభ్యత్వంలేని ఆయా కులాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో వాటిని కార్పొరేషన్‌లుగా మారిస్తే సబ్సిడీ 80శాతం వస్తుందని, పైగా రుణాల పరిమితి పెంచాల్సి ఉంటుందన్నారు. లబ్దిదారుల సంఖ్య సైతం పెరుగుతుందన్నారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఫెడరేషన్లలను కార్పొరేషన్‌లుగా మార్చి బడ్జెట్ కేటాయించాలని ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

# డిఎస్సీలో మొదట స్కూల్ అసిస్టెంట్ జాబితా ప్రకటించాలి
### మరుసటిరోజు ఎస్‌జిటి జాబితా ఇవ్వాలి
### విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డిఎస్సీ-2024లో ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన తరువాత మొదట స్కూల్ అసిస్టెంట్ల 1:1 జాబితాను ప్రకటించాలని.. మరుసటి రోజు ఎస్‌జీటీ 1:1 జాబితాను ప్రకటించాలని మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు శనివారం విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. తక్కువ సమయంలోనే డిఎస్సీ-2024 పరీక్షలను నిర్వహించి.. ఫలితాలను ప్రకటించిన ప్రభుత్వానికి దన్యవాదాలు తెలిపారు. అలాగే డీఎస్సీ-2024కి ఎంపికైన అభ్యర్థులకి ఏవీఎన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

డీఎస్సీ ఫలితాలను ప్రకటించిన మరుసటి రోజు నుంచే ధృవపత్రాల పరిశీలన ప్రారంభించడం.. ఈ నెల 9న ఎంపికైన అభ్యర్తులకి నియామక పత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సమాయత్తం కావడం చాలా ముదావహమని.. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనీయులన్నారు.

తక్కువ సమయంలోనే నియామక ప్రక్రియను పూర్తి చేయబోతున్నందున, విద్యాశాఖాధికారులు అభ్యర్థుల ధృవ పత్రాల పరిశీలన పారదర్శకంగా ఉండాలన్నారు. జిల్లాల స్పెషల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన జాబితాలు కూడా విడుదల చేసి వెరిఫికేషన్‌ను పూర్తి చేయాలన్నారు. ధృవపత్రాల పరిశీలన తరువాత మొదట స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాల 1:1 జాబితాలు విడుదల చేసిన తరువాత.. మరుసటి రోజు ఎస్‌జీటీకి సంబంధించిన 1:1 జాబితాలు విడుదల చేయాలన్నారు. అలా చేసినట్టయితే అభ్యర్థులకి సరైన మరియు సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు.

ఒక అభ్యర్థి రెండు పోస్టులకి ఎంపికైన పక్షంలో సదరు అభ్యర్థితో డిక్లరేషన్ తీసుకున్న తర్వాత ఏర్పడే ఖాళీని.. తదుపరి అభ్యర్థితో భర్తీ చేసినట్టయితే తిరిగి టీచర్ పోస్టులకి ఖాళీలు ఏర్పడే అవకాశం లేకుండా పోతుందని.. అలా చేసినట్టయితే నిరుద్యోగులకి న్యాయం జరిగినట్టు అవుతుందన్నారు.

# గాంధీభవన్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



### హాజరైన రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** 'ఒక్కేసి పువ్వేసి చందమామా ఒక్క జాము ఆయె చందమామా' అంటూ ఆడపడుచుల చప్పట్లతో ఎంతో శ్రావ్యమైన గొంతులు ఒక్కసారి గొంతెత్తి పాడటంతో గాంధీభవన్‌లో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఆడపడుచులు రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, యువతులు పెద్దసంఖ్యలలో గాంధీ భవన్‌కు శనివారం తరలివచ్చారు. గుమ్మడి, తంగేడు, బంతి గునుగు లాంటి పువ్వులతో గౌరమ్మను అలంకరించి మహిళలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నిలిపే రీతిలో గాంధీభవన్‌లో ఉత్సాహంతో సందడి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నాల్గవ రోజు నాన బియ్యం బతుకమ్మ సంబరాలు జరుగుతున్న నేపథ్యంలో గాంధీభవన్ ప్రాంగణం ముందు వాటిని ఒక్కచోటపేర్చి వాటి చుట్టూ చప్పట్లు కొడుతూ 'శ్రీలక్ష్మీ నీ మహిమలు గౌరమ్మ చిత్రమై తోచునమ్మ గౌరమ్మ' అంటూ దాశరథి చరిత్రీకరించిన పాటను పాడుతూ మహిళలు ఉత్సాహంతో పూల పండుగను చేసుకున్నారు. గాంధీభవన్‌లో హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి రవాణాశాఖ, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు కాంగ్రెస్ మహిళా కార్యకర్తలతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుతో సెల్ఫీలు తీసుకొనడానికి పలువురు ఆసక్తి చూపారు. గాంధీభవన్‌లో జరిగిన వేడుకలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, అధికార ప్రతినిధి భవానిరెడ్డి, రవళి, ఇందిరారావు, నీలం పద్మ, సధాలక్ష్మీ, దుర్గారాణి, బి ఇందిరా, సరళ, ఆర్ లక్ష్మీ, శ్రీదేవి, సత్యప్రసన్న, జయమ్మ, ఎం లక్ష్మీ, రఫియాబేగం, కావ్య, మౌనిక, అనురాధ, నిర్మలారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా గాంధీభవన్‌లో టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు కొబ్బరికాయ కొట్టి గౌరమ్మకు పూజలు చేశారు. గాంధీభవన్‌కు మహిళలు రంగురంగుల ఆకర్షణీయమైన వస్త్రాలను ధరించి తరలిరావడంతో ఉత్సాహభరితంగా సాగింది.

# ధాన్యం ఉత్పత్తిలో పెరిగిన నాణ్యతా ప్రమాణాలు
### మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం
### ఫిలిప్పీన్స్ ఎగుమతికి సన్నాహాలు
### పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగం ఎగుమతులకు ఉండే ప్రామాణికాలకు అనుగుణంగా ధాన్యం ఉత్పత్తిలో సగటు నాణ్యతా ప్రమాణాలుపెంచుతున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఫిలిప్పియన్స్ ఆహార, వ్యవసాయ మంత్రి రోజెర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో ధాన్యం ఎగుమతి అంశంపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. సివిల్ సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సస్యరక్షణతో తెలంగాణలో పంటల సాగు చేస్తుండటంతో ఇక్కడి వ్యవసాయోత్పత్తులలో మానవాళికి హాని చేసే ఏలాంటి అవశేషాలు ఉండటంలేదని ఉత్తమ్ ఫిలిప్పియన్స్ మంత్రికి వివరించారు. పంట నూర్పిడి తరువాత ధాన్యం సేకరణ సివిల్‌స్లయ్ కార్పొరేషన్ చేస్తుంగటతో పూర్తిగా సగటు నాణ్యతా ప్రమాణాలు ఉన్న వాటిని మాత్రమే సేకరిస్తున్నారని నిల్వ చేయడంలో అభిలాషణీయమైన పద్ధతులు ఆచరించడంతో వాటిపై పెస్ట్ నివారణకు కూడా రసాయన క్రిమిసంహారకాలు ఉపయోగించని పరిస్థితి ఉండటంతో వాటి వల్ల ఏలాంటి ఆరోగ్యకరమైన ఇతర పర్యవసనాలు తలెత్తకుండా ఉండటంతో అంతర్జాతీయ సమాజం మొత్తం తెలంగాణ ధాన్యం కొనుగోలుకు మొగ్గుచూపుతుందని తెలిపారు. ప్రస్తుతం మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుమతి చేసుకోవడానికి అక్కడి మంత్రి రోజెర్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రతిపాదనలు చేశారు. నాణ్యత కారణాల వల్ల ఫిలిప్పియన్స్ గత కొన్ని ఏళ్లుగా భారతదేశం నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకోవడం నిలిపివేసిన అంశం ప్రస్తావన రాగా సివిల్‌సప్లయ్‌శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్, వ్యవసాయ రంగానికి చెందిన నిపుణులు చర్చలో పాల్గొని తెలంగాణ రైతాంగం ఆచరిస్తున్న ఆరోగ్యకరమైన పంటలసాగు విధానంను ఫిలిప్పియన్స్ మంత్రి రోజెర్స్‌కు వివరించారు. తెలంగాణలో బియ్యం ఎగుమతి ప్రమాణాలకు అనుగుణంగా రైతాంగం విత్తనం దశనుంచే శ్రద్ద తీసుకుంటున్నారని తెలిపారు. మంత్రులు ఇరువురు వ్యవసాయ ఉత్పత్తుల సాగుపై పరస్పర సాంకేతిక సహాయసహకారం చేసుకోవడానికి వీలున్న అంశాలపై కూడా చర్చలు సాగించారు. ధాన్యం ఎగుమతి ఒప్పందం కార్యరూపం దాల్చేందుకు వీలుగా అక్కడి ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించి త్వరలోనే నిర్ణయం తెలుపుతామని ఫిలిప్పియన్స్ ఆహార వ్యవసాయ మంత్రి రోజెర్స్ తెలిపారు. అనంతరం అధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మట్లాడుతూ తెలంగాణ పౌరసరఫరాల శాఖకు ఇది మంచి అవకాశం అని అనే సంవత్సరాల విరామం తరువాత ఫిలిప్పియన్ దేశం మన నుంచి ధాన్యం కొనుగోలు చేసుకొనేందుకు ముందుకు రాబోతున్నదని అన్నారు. ఇది కార్యరూపం దాల్చితే తెలంగాణ రైతాంగం పండించిన బియ్యం ఫిలిప్పియన్స్‌కు ఎగుమతి అవుతాయని అన్నారు.

# కాళేశ్వరంపై విద్యుత్ ఫ్లోటింగ్ ప్లాంట్లు
### 1000 మెగావాట్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** కాళేశ్వరం బ్యాక్ వాటర్‌లో ఫ్లోటింగ్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. కాళేశ్వరం కింద నిర్మించిన బ్యారేజీల బ్యాక్ వాటర్ ముంపు భూముల్లో సోలార్ ప్లాంట్లను నిర్మించాలని యోచిస్తోంది. దీనికి సంబంధించి అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీన్ని సింగరేణి కాలరీస్‌కు అప్పగించాలని దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

కాళేశ్వరం బ్యాక్ వాటర్‌లో వేలాది ఎకరాల పంట పొలాలు నీటి ముంపునకు గురవుతున్నాయి. ఈ ముంపు భూములను వృదాగా పోనివ్వకుండా వాటర్ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపడితే ఈ సమస్యకు పరిష్కారం దొరకడంతో పాటు, రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చవచ్చని భావిస్తోంది.

ఈ ముంపు భూముల్లో సోలార్ ప్లాంట్లను నిర్మించడం ద్వారా దాదాపు 1000 మెగావాట్ల వరకూ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే అవకావం ఉంటుందని అంచనా వేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో నాలుగు సోలార్ ప్లాంట్లు ఉండగా, వాటి ద్వారా 150 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అలాగే రామగుండం నియోజకవర్గం ఎన్టీపీసీలో గ్రౌండ్ సోలార్ ప్లాంట్ ద్వారా 10 మెగావాట్లు, వాటర్ ఫ్లోటింగ్ ప్లాంట్ నుండి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అలాగే మంధని, కాల్వశ్రీరాంపూర్‌లోని సోలార్ ప్లాంట్ల ద్వారా మరో 40 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు.


గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

# మల్కాజ్‌గిరిలో ఎంత అభివృద్ధి చేసినా తక్కువే
### ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** దేశంలోనే అతిపెద్దదైన మల్కాజ్‌గిరి పార్లమెంట్ ప్రాంతం కొత్తగా అభివృద్ధి చెందుతున్న నగరమని, ఇక్కడ ఎంత అభివృద్ధి చేసినా తక్కువేనని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో శనివారం రూ. 7.71 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి ఎంపీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల మాట్లాడుతూ దేశంలోనే మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అతిపెద్దదే కాకుండా కొత్తగా అభివృద్ధి చెందుతున్న నగరమని అన్నారు. ఇక్కడ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రోడ్ల సమస్యల పరిష్కారానికి ఎంత చేసినా తరగని నియోజకవర్గమని అన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దామని, 61 గ్రామాల్లో రోడ్డులేని గ్రామం లేదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం చొరవతో సౌదీ ఎడారి నుంచి స్వదేశానికి
### సిఎం రేవంత్‌ను కలిసిన నిర్మల్‌వాసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 5:** కువైట్-సౌదీ అరేబియా సరిహద్దులోని ఎడారిలో ఒంటెల కాపరిగా చిత్రహింసలకు గురై రాష్ట్ర ప్రభుత్వ చొరవతో స్వదేశానికి చేరుకున్న నిర్మల్ జిల్లా వాసి రాథోడ్ నాందేవ్, కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తన వేదనను తెలియజేస్తూ నాందేడ్ పంపిన వీడియోపై స్పందించిన సిఎం అతడిని తిరిగి దేశం రప్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయం చేస్తూ కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని భారతీయ ఎంబసీలతో సంప్రదింపులు జరిపి నాందేవ్‌ను స్వదేశానికి చేరుకునేలా చొరం తీసుకున్నారు. హైదరాబాద్‌కు క్షేమంగా చేరుకున్న నాందేవ్ తన కుటుంబ సభ్యులతో వచ్చి సిఎంను కలిశారు. ఈ సందర్భంగా మినరలన డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఎరావత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు చెన్నమనేని శ్రీనివాసరావు, భీమ్‌రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్‌రెడ్డి ఉన్నారు. ఈ విషయాలు తెలంగాణ సిఎంఓ అధికారిక ఖాతా శనివారం ఎక్స్ వేదికగా ప్రకటించింది.

# మున్సిపల్ కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

**శంషాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** ఐదు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో శంషాబాద్‌లో నూతనంగా నిర్మించిన పురపాలక సంఘం కార్యాలయాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు శనివారం ప్రారంభించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డితో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేశారు. అన్ని హంగులతో శంషాబాద్‌లోని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి సమీపంలో నిర్మించిన ఈ నూతన భవనాన్ని లాంఛానంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ మాజీ జెడ్పిటిసి తన్విరాజు ముదిరాజ్ సీనియర్ నాయకులు గణేష్‌గుప్తా ముద్దగౌని వేణుగౌడ్ సిద్దేశ్వర్ కోడిగంటి చంద్రారెడ్డి దూడల వెంకటేష్‌గౌడ్ మేకల వెంకటేష్ చెన్నం అశోక్ అజయ్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ స్రవంతి శ్రీకాంత్‌రెడ్డి రాచమల్ల దాసు కాముని బాయి లక్ష్మయ్య రామనాథం పూసలపాటి యాదయ్య తోట రాములు తదితరులు పాల్గొన్నారు.

# అక్కినేని నాగార్జునను కఠినంగా శిక్షించాలి
### తమ్మిడికుంటను కబ్జాచేసి వ్యాపారం చేశాడు: కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి

**హైదరాబాద్ (మియాపూర్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** హైటెక్ సిటీ ప్రాంతంలోని తుమ్మిడికుంటను కబ్జాచేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించి వ్యాపారం చేసిన సినీ నటుడు అక్కినేని నాగార్జునపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. చెరువును నాగార్జున కబ్జా చేసినట్టు ఇరిగేషన్ అధికారులు ధృవీకరించిన ఆధారాలతోసహా శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మాదాపూర్ పోలీసులు ఫిర్యాదును స్వీకరించినట్లు రశీదు ఇచ్చారు. శిల్పారామం ఎదురుగా గల అయ్యప్ప సొసైటీ ప్రాంతంలోని తమ్మిడికుంట ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ స్థలంలో 3 ఎకరాల 30 గుంటలు ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించినట్లు ఇరిగేషన్ శాఖ నార్త్ ట్యాంక్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫిబ్రవరి 17, 2021న నివేదిక ఇచ్చారని తెలిపారు. వందల కోట్ల విలువైన చెరువు స్థలాన్ని కబ్జా చేసి రెవెన్యూ, ఇరిగేషన్ చట్టాలను ఉల్లంఘించి పర్యావరణాన్ని విధ్వంసం చేసి వరదముంపుకు కారకుడైన అక్కినేని నాగార్జున తీవ్రనేరానికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి చెరువును కబ్జాచేసి అక్రమంగా వ్యాపారం చేసి వందల కోట్లు గడించిన అక్కినేని నాగార్జునపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఫిర్యాదులో కోరారు.



# ఫార్మా కంపెనీల పేరిట రైతులను ఇబ్బంది పెట్టొద్దు
### బాధిత రైతుల దీక్షలో ఎంపి డికె అరుణ

**దుద్యాల, అక్టోబరు 5, ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో ఫార్మా బాధిత రైతుల పోరాట దీక్షలు శనివారం కొనసాగాయి. దుద్యాల మండల హకీంపేటలో దీక్ష చేస్తున్న ఫార్మా బాధితులకు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి డికె అరుణ రైతులతో కలిసి కూర్చుని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భయపడొద్దు.. మీకు నేనున్నానంటూ ఫార్మా బాధితులకు ఎంపి డికె అరుణ భరోసా కల్పించారు. ఫార్మా కంపెనీల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొదని, ఎమ్మెల్యేగా సిఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చీమకుట్టకుండా చూసుకోవాలని, ఈ ప్రాంత ఎమ్మెల్యేగా వీళ్లను పట్టించుకోవాలని వాళ్ల బాధలు విని పరిష్కరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో 6 గ్రామాల ఫార్మా బాధిత రైతులతో పాటు బాధిత గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు గొర్రెల స్కామ్ నివేదిక
### సమర్పించిన గొర్రెల, మేకల పెంపకందార్ల సమాఖ్య

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గొర్రెల స్కామ్‌కు సంబంధించిన నివేదికలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు (ఇడి) చేరింది. దాదాపు 700 కోట్ల రూపాయల ఈ కుంభకోణం పూర్తి సమాచారం, జిల్లాల వారీగా లబ్దిదారుల జాబితా, వారి ఫోన్ నెంబర్లు, అడ్రస్‌లు, బ్యాంకు ఖాతాలు, పశుసంవర్ధక శాఖ మార్గదర్శకాలు, మంజూరు, బ్యాంకుల గ్రౌండింగ్ తదితర వివరాలతో కూడిన నివేదికలను తెలంగాణ రాష్ట్ర మేకలు, గొర్రెల పెంపకందార్ల సమాఖ్య ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అంద చేసింది. వీటితో పాటు గొర్రెల కొనుగోళ్ల కోసం ఏయే జిల్లాల్లో అధికారుల ఖాతాల్లో నిధులు జమ చేశారనే వివరాలు, లబ్దిదారుల వాటా సమాచారం వంటి ఇతర వాటిని కూడా సమర్పించింది. రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కుంభకోణం కేసును మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద విచారణ చేపట్టనున్నట్లు రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సమాఖ్య ఎండికి హైదరాబాద్‌లోని ఇడి జోనల్ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ ఇప్పటికే లేఖ రాశారు. ఈ కుంభకోణం పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొంది. ఈ లేఖకు స్పందించిన గొర్రెల, మేకల పెంపకం దార్ల సమాఖ్య వాటి సమాచారాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అంద చేసింది.

### మాజీ ఎంపి, కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభావార్త:** తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్‌కు ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా మారిందని మాజీ ఎంపి, కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లా డుతూ శరత్‌పవార్ 50శాతం రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయ దానికి మద్దతు తెలపడం హర్షణీయం అని అన్నారు. తమిళనాడులో 69శాతం రిజర్వే షన్ పెంచారని గుర్తుచేశారు.

# ఇరుకు రోడ్లపై ప్రజలకు ప్రాణాంతకం

## రోడ్ల విస్తరణపట్ల ఉదాసీనత

## కేంద్రం సహాయనిరాకరణ

### దాదాపు 53 రోడ్లను అభివృద్ధి చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు




**హైదరాబాద్, అక్టోబరు5,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పలు రోడ్లు రద్దీకి అనుగుణంగా విస్తరణకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీతన వాహనదారులకు ప్రాణాంతకంగా మారింది. కేంద్రప్రభుత్వం తెలంగాణ రోడ్లపై శీతకన్నువేయ డంతో నిత్యం ప్రమాదభరితమై రోడ్లపై బతుకు జీవుడా అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. తెలంగాణ లో సుమారు53రోడ్లు ప్రస్తుతం విస్తరణ చేస్తే ప్రమాదాలు జరగకుండా సాఫీగా గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలవుతుంది. ముఖ్యంగా 16 రోడ్లకు అత్యంత ప్రాధన్యత ఇచ్చి రోడ్లను జాతీయరహదారుల స్థాయిలో విస్తరిం చాల్సిన అవసరం ఉంది. 1617 కిలోమీటర్ల నిడివికలిగిన పదహారు రోడ్లపై నిత్యం వేలాది వాహనాదారులు దినదిన గండం నూరెళ్ళ ఆయష్షులా బిక్కుబిక్కున ప్రయాణిస్తన్నారు. గత పదకొండేళ్ళుగా రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు లైన్ఎస్టీమెట్‌తో కేంద్రంకు నివేదిస్తూనే ఉన్నారు. గతంలో కెసిఆర్ సర్కార్ గత పదినెలలుగా కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలత కేంద్రం తలపులు కొడుతూనే ఉన్నారు. ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికీ మూడు పర్యాయాలు కేంద్ర మంత్రి గడ్కారిని కలిసి విన్నపాలు చేసినా ఇప్పటి వరకు ఒక్క రోడ్డును కూడా మంజూరు చేయలేదు. ఇందులో అం తర్రాష్ట్ర రోడ్లు, జిల్లాకేంద్రాలను అనుసంధానించే రోడ్లు , పర్యాటక స్థలాలు పారిశ్రామికవాడకు వెళ్ళే రోడ్లు కూడా ఉన్నాయి. దినదినగండంగా మారిన రోడ్ల వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల -కాటారం రోడ్డు 130కిమి విస్తరించాల్సి ఉంది, దిండి-నల్లం గొండ మధ్య 130కిమి రోడ్లుపై ప్రయాణం నరకంగా మారింది,భువనగిరి- చిట్యాల 44కిమి. చౌటప్పల్-సంగారెడ్డి 182కి.మి మరికల్-రామస ముద్రం 182కిమి, వనపర్తి-మంత్రాలయ110 కిమి, మన్నెగూడ-బీదర్ 134కి.మి కరీంనగర్-పిట్లం 165కి.మి ఎర్రవెల్లిక్రాస్‌రోడ్-రాయచూర్ 67కి.మి.కొత్తపల్లి -దుద్దెడ75కిమి,సారపాక-ఏటూరునాగరం 93కిమి, దుద్దెడ-రాయగిరిక్రాస రోడ్ 63కి.మి, జగ్గయ్యపేట- కొత్తగూడెం 100కిమి. సిరిసిల్ల -కోరుట్ల65 భూత్పూరు -సిరి గిరిపాడు 166కిమి కొన్నిసింగిల్‌రోడ్డు, కరీంనగర్-రాయపట్నం 60కిలోమీటర్ల రోడ్లు విస్తరణ చేయాల్సిన అనివార్యత ఉంది. వీటిలో కొన్నిసింగిల్ రోడ్లు ,మరి కొన్ని డబుల్ రోడ్లు ఉన్నాయి. వీటిని నాలుగు వరుసలుగా రోడ్లు గా మార్చాలని ప్రతిపాదనలు కేంద్రం వద్ద చాలరోజులుగా పెండింగ్‌లో ఉన్నా బిజెపి సర్కార్ రాజకీయ వ్యవహారంగానే దీనిని చూస్తున్నారని అనేక మంది వాహనదారులు ఆవేదన చెందు తున్నారు. కేంద్ర ప్రభుత్వం సమాఖ్యస్ఫూర్తిని మరిచి పోయి తెలంగాణకు మేలు చేస్తే తమకు రాజకీయంగా కలిగే ప్రయోజం బేరిజు వేసుకొని రోడ్‌నెట్‌వర్క్ అభివృద్ధి చేయడానికి వెనకాడు తుందనే ఆరోపణలు సంబంధిత రహదారి జనవాసాల నుంచి వెల్లు వెత్తుతున్నాయి. మరోవైపు రాష్ట్రప్రభుత్వం కూడా సొంత నిధులు వెచ్చించకుండా సాధ్యమైనంత మేరకు కేంద్రం నుంచి నిధులు రాబట్టాలనే విధానంతో తాత్సారం చేస్తుండటంతో రహదారుల అభివృద్ధికి గ్రహణం పడుతోన్నది.



# హర్యానాలో 65% పోలింగ్

**చండీఘర్,అక్టోబరు 5:** హర్యానాలోని 90 అసెంబ్లీస్థానాలకు శనివారం జరిగిన పోలింగ్‌లో మొత్తం 65శాతంవరకూ నమోదయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 2.03 కోట్లమంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు బారులు తీరి వచ్చారు. వీరిలో 8821 మంది వందేళ్లు దాటిన ఓటర్లుకూడా ఉన్నారు. ఉదయం ఏడు గంటలనుంచి సాయంత్రం ఆరుగంటలవరకూ జరిగిన పోలింగ్‌లో మొత్తం 1031 మంది అభ్యర్థులు పోటీచేసారు. వీరిలో 101 మంది మహిళలు కూడా ఉన్నారు. 464 మంది స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచారు. బిజెపి, కాంగ్రెస్, ఐఎన్ఎల్డీ, బిఎస్‌పి, జెజెపి ఆజాద్‌సమాజ్‌పార్టీలు ఈ ఎన్నికలబరిలో తమతమ అదృష్టాలను పరీక్షించుకోనుండగా పోలింగ్‌ముగిసిన వెంటనే వెలువడిన ఎగ్జిట్‌పోల్ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా నిలిచాయి. పోలింగ్ సందర్భంగా నూహ్ ప్రాంతంలోజరిగిన ఘర్షణలో ఇద్దరు అభ్యర్థులు వాగ్వాదానికి దిగి ఘర్షణ పెరగడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు తేలింది. పోలింగ్ ఆరుగంటలతోముగిసిన సమయానికి మొత్తం 65శాతం పోలింగ్ జరిగిందని అటు పార్టీలు,ఇటు అధికారులు కూడా తెలిపారు. ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైని, అనిల్‌విజ్, ఒంధంకర్, కాంగ్రెస్‌నేతలు భూపీందర్‌సింగ్ హూడా, వినేశ్‌ఫొగట్; ఐఎన్ ఎల్డీ అభయ్‌సింగ్ చౌతాలా, జెజెపి దుష్యంత్ చౌతాలాలు బరిలో ప్రముఖులుగా ఉన్నారు. నూహ్‌ప్రాంతంలో సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి రహీమ్‌ఖాన్‌లమధ్య ఘర్షణ చెలరేగింది. ఆరు గంటలతో ముగిసినప్పటికీ క్యూలో నిలుచున్న ఓటర్లకు అవకాశాలు కల్పించారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంచేపట్టాలని భావిస్తుంటే అధికార బిజెపి హ్యాట్రిక్‌పై కన్నేసింది. ఎగ్జిట్‌పోల్స్‌తో హర్యానా కాంగ్రెస్ నాయకుల్లో ఆనందోత్సాహాలు పెరుగు తుంటే బిజెపి కేడర్‌లో నిరాశా నిస్పృహలు వ్యక్తం అవుతున్నాయి. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన మనుబాకర్ ఝజ్జర్‌లోని పోలింగ్‌కేం ద్రంలో కుటుంబంతో కలిసి ఓటు వేస్తే భజరంగ్ పూనియా తన కుటుంబంతో సహా వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే కుమారి షెల్జా, భూపీందర్ సింగ్ హూడా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ,మనోహర్‌లాల్ ఖట్టర్ తదితరులు తమ తమ ఓటుహక్కులు వినియోగించుకున్నారు.

# రామగుండం థర్మల్ స్టేషన్‌ను జెన్కో ద్వారానే నిర్మించాలి

## సింగరేణితో జాయింట్ వెంచర్ అంటే ప్రైవేటీకరణను ప్రోత్సహించడమే

### తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రామగుండం థర్మల్ స్టేషన్‌ను అపార అనుభవం ఉన్న జెన్కో ద్వారానే నిర్మించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. రామగుండం థర్మల్ స్టేషన్‌ను సింగరేణి-జెన్కో జాయింట్ వెంచర్‌గా నిర్మించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యుత్‌సౌధలో మధ్యాహ్నభోజన విరామ సమయంలో ధర్నానిర్వహించారు. ఈకార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్‌రావు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కేంద్రం వాటా ఉంది కాబట్టే దాంతో జాయింట్ వెంచర్ అంటే ప్రైవేటీకరణను ప్రోత్సహించడమేనన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ జెన్కో సింగరేణి జాయింట్ వెంచర్‌ను ఒప్పుకోమన్నారు. ప్రా జెక్టుకు కావాల్సిన ఈక్విటీ జెన్కో దగ్గర ఉన్నాయన్నారు. మూడు సంవత్స రాల నుంచి జెన్కో లాభాల్లో ఉందని 2020-21 గాను 168కోట్లు, 2021-22కుగానూ 394.46 కోట్లు, 2022-23 గానూ 372.84కోట్లు లాభాలు ఆర్జించిందన్నారు. కావున ఉద్యోగుల మనోభావాలు, ప్రభుత్వరంగ సంస్థల బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే ఈ విషయంపై గత నెల 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకేంద్రాల్లో, కార్పొరేటర్ కార్యాల యాల్లో, జనరేటింగ్ స్టేషన్లలో నిరసన తెలుపుతున్నామని సిఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని వెంటనే జెన్కోకు ఆదేశాలివ్వాలని కోరారు. విద్యుత్ సౌధలో జరిగిన ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ బిసిరెడ్డి, వైస్ చైర్మన్ వజీర్, మజీద్, రమేష్, సదానందం, ఈశ్వర్ తదతరులు పాల్గొన్నారు.



విద్యుత్ సౌధలో నిరసన తెలుపుతున్న పవర్ ఎంప్లాయీస్ జెఏసి ప్రతినిధులు

# టమోటా సెంచరీ

### కిలో రూ.100కు చేరిన రేటు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో టమాటా ధర మళ్లీ ఒక్క సారిగా కొండెక్కి సెచరీ కొట్టింది. రెండు రోజుల క్రితం వరకూ కిలో 80 రూపాయలు పలికగా, శుక్రవారం నుండి అది 100 రూపాయలకు చేరింది. ఇరవై రోజు క్రితం కిలో టమాటా 30 రూపాయల నుండి 40 రూపాయల చొప్పున ధర పలుకగా, ఐదు రోజుల క్రితం వరకూ 60 రూపాయల చొప్పున అమ్మకాలు చేశారు. ప్రస్తుతం హోల్‌సేల్ వ్యాపారులు కిలో టమాటాను 80 రూపాయలకు విక్రయిస్తుంగా, రిటైల్ వ్యాపారులు 100 రూపాయలకు అమ్ముతున్నారు. ఇక మాల్స్‌లో అయితే సెంచరీ దాటి పోయింది. కాగా రాష్ట్రంలో నాలుగైదు రోజుల క్రితం మెదక్, నిజామాబాద్ జిల్లాల నుండి టమాటా దిగుమతి చేసుకున్నారు. అయితే ఇటీవల వర్షాల వల్ల తోటలు దెబ్బతినడంతో ఆయా ప్రాంతాల నుండి టమాటా అంతంత మాత్రంగానే వస్తోంది.

# వేదికపైనే మహిళా కాంగ్రెస్‌నేతకు అవమానం

## విడియోలు షేర్‌చేసిన హర్యానా బిజెపి

**చండీఘర్, అక్టోబరు 5:** కాంగ్రెస్ మహిళా వ్యతిరేక పార్టీ అంటూ బిజెపి తీవ్ర విమర్శలకు దిగింది. అందరూ చూస్తుండగానే వేదికపై ఒక మహిళను లైంగికంగా వేధించారంటూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. ఇందుకు సంబంధించిన విడియోను కూడా జతచేసింది. హర్యానా కాంగ్రెస్ ఎంపి దీపిందర్‌హుడా ఇతర నేతల సమక్షంలోనే ఈ ఘటన చోటుచేసుకుందనిమండిపడింది. కాంగ్రెస్‌నేత దీపిందర్‌సింగ్ ఇతర నేతలు ఉన్న వేదికపై ఉన్నపుడే ఓ మహిళ వేధింపులు ఎదుర్కొన్నట్లు కొన్ని దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇందుకు సంబంధించిన విడియోను పోస్టుచేస్తూ బిజెపి జాతీయ అధికారప్రతినిది షెహజాద్ పూనావాలా దీపిందర్‌హుడాపై నిప్పులు చెరిగారు. ఇలాంటి అసభ్యప్రవర్తనల కారణంగానే ఎంతోమంది మహిళా కాంగ్రెస్ నాయకులు పార్టీని వీడారని ఆరోపించారు. అవమానకరమైన విడియో బయటపడింది. కొన్నిదృశ్యాలు సిగ్గు పడేలాఉన్నాయి. ఇది మీడియాలో చక్కర్లు కొడుతోంది.



దీనిని కాంగ్రెస్ ఎంపి కుమారి సెల్జా ధృవీకరించారు. పట్టపగలు దీపిందర్ హుడా సమక్షంలో వేదికపై ఒక మహిలా నేతకు పార్టీకి చెందిన వ్యక్తి నుంచే వేధింపులు ఎదురయ్యాయి. బహిరంగప్రదేశాల్లోనే మహిలలకు భద్రతలేకపోతే ఇక రాష్ట్రంలోని మహిళలు ఎలా భద్రతంగా ఉం టారని ఆయన ప్రశ్నించారు. ఇది మహిళా వ్యతిరేక పార్టీ అని హుడా మద్దతుదారులపై ప్రియాంక గా:దీ రాంహుల్ గాంధీలు చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు.

# '32 డేస్' దగ్గరే ఆగిపోయిన



## యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్

### టెలీ ప్రాంప్టర్ పనిచేయకపోవడంతో అవస్థ

**వాషింగ్టన్, అక్టోబరు 5:** అమెరికాలో నవం బరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్, డెమొక్రటిక్ అభ్యర్థిగా కమలాహారిస్ బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కమలాహారిస్ ఎన్ని కల ప్రచారసభలో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. ఆమె 32 రోజులు అనే పదాన్ని పదేపదే వ్యాఖ్యానించారు. అయితే సభలో ఏర్పాటు చేసిన టెలీప్రాంప్టర్ ఆగిపోవడంతో ఏమి మాట్లాడాలో తెలియక ఒకే పదాన్ని మళ్లీ మళ్లీ చెప్పినట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మిచిగాన్‌లో డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు 5 వేల మందికిపైగా మద్దతుదారులు హాజరయ్యారు. ఎన్నికలకు 32 రోజులు మాత్రమే సమయం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ క్రమంలో టెలీప్రాం ప్టర్ ఆగిపోవడంతో '32 రోజులు' అనే పదాన్ని ఆమె పదేపదే వ్యాఖ్యానించారు. తర్వాత ఆమె 'ఈ రేసు కష్టమైనప్పటికీ మనం విజయం సాధిస్తాం' అంటూ ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ సంఘటనతో ఉపాధ్యక్షురాలు బహిరంగ ప్రదర్శనల్లో టెలీ ప్రాంప్టర్‌పై ఆధారపడుతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశం అయ్యింది. ఇదిలా ఉండగా ఇటీవల ప్రముఖ అమెరికా వ్యాఖ్యాత ఓప్రా విన్‌ఫ్రేతో కమలా హారిస్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విషయం విదితమే. అయితే ఇంటర్వ్యూ సమయంలో సెట్‌లో టెలీప్రాంప్టర్ ఉపయో గించారంటూ సామాజిక మాధ్య మాల వేదికగా హారిస్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఆమె టెలీప్రాంప్టర్‌కు దూరంగా ఉన్నారని, అది హోస్ట్ కోసమని ఫ్యాక్ట్ చెక్‌లో తెలిసింది.

# అల్ప్రాజోలం తయారీ కేంద్రాలుగా కోళ్ల ఫారాలు, మూతపడిన ఫ్యాక్టరీలు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక కోళ్ల ఫారాలు, మూతపడ్డ ఫ్యాక్టరీలు కల్తీ కల్లు తయారీకి వాడే అల్ప్రాజోలం తయారీ కేంద్రాలుగా మారు తున్నాయి. ఇందులో మూతపడ్డ ఫ్యాక్టరీలలో ఇప్పటికే రసాయన డ్రగ్స్ తయారవుతుండగా ఇప్పుడు వీటితో పాటు అల్ప్రాజోలం కూడా తయారవుతున్న విషయాన్ని తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) వరుసగా రట్టు చేస్తోంది. గడచిన ఏడాది కాలంగా ఏడు చోట్ల కోళ్ల ఫారాలు, మూతపడ్డ ఫ్యాక్టరీలలో అల్ప్రాజోలం తయారవుతుండగా తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో విభాగం అధికారులు పట్టుకోగా ఈ సందర్భంగా 30 మంది వరకు అరెస్టయ్యారు. కాగా అల్ప్రాజోలం త యారీలో కెమిస్టులు, ఫార్మసిస్టులు కీలకంగా వుంటూ డబ్బుల కోసం నేరగాళ్లతో చేతులు కలుపుతూ తాము కూడా నేరస్తులుగా మారుతుండడం గమనార్హం.

రాష్ట్ర వ్యాప్తంగా మూతపడ్డ కోళ్ల ఫారాలు, ఫ్యాక్టరీలు ఓవైపు రసాయన డ్రగ్స్‌ను తయారు చేస్తూ మరోవైపు కల్తీ కల్లులో కీలకంగా వున్న అల్ప్రాజోలంను ఉత్పత్తి చే సే కేంద్రాలుగా మారుతున్నాయి. ఇంతకు ముందు మూతపడ్డ కోళ్ల ఫారాలు మళ్లీ కోళ్ల పెంపకం కోసమే వాడేవారు. లేదా వాటిని తొలగించి మరేదైనా ఫ్యాక్టరీని ఏరా ్పటు చేయడం లేదా వాణిజ్య భవనాలను నిర్మించే వారు. అయితే రెండేళ్లుగా మూతపడ్డ కోళ్ల ఫారాలలో అల్ప్రాజోలం భారీగా ఉత్పత్తి అవుతుండడం కలవర పరుస్తోం ది. ఇంతకు ముందు అల్ప్రాజోలం కావాలంటే ఇక్కడి వ్యాపారులు మహారాష్ట్ర లేదా ఉత్తరప్రదేశ్‌లోని కొందరు వ్యాపారులపై ఆధారపడేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లే దు. ఇక్కడే కొందరు కెమిస్టులు కోళ్ల ఫారాలను కేంద్రాలుగా చేసుకుని ఎవరికి అనుమానం రాకుండా అల్ప్రాజోలంను పెద్ద ఎత్తున తయారు చేయసాగారు. అల్ప్రాజోలం తయారీకి కావాల్సిన రసాయన ముడిసరుకును ఇతర ప్రాంతాల నుంచి కెమిస్టులు తెప్పిస్తుండగా ఇందుకు కావాల్సిన పెట్టుబడులను కల్తీ కల్లు తయారు చేసే వ్యాపా రులు సమకూరుస్తున్నట్లు టి.నాబ్ విచారణలో తేలింది. ఏడాది కాలంలో పలుచోట్ల మూతపడ్డ కోళ్ల ఫారాలలో భారీగా అల్ప్రాజోలం తయారవుతుండాన్ని ఈ వి భాగం అధికారులు రట్టుచేశారు. మారుమూల ప్రాంతాలలో గ్రామాలకు దూరంగా, జనావాసం తక్కువగా వుండే చోట వీటిని ఏర్పాటు చేస్తూ ఐదారుగురు వ్యక్తులు మాత్రమే వుంటూ, పైకి మూతపడ్డ కోళ్ల పారానికి వాచ్‌మెన్లుగా వుండేవారిలా కనిపిస్తూ ఇక్కడ అల్ప్రాజోలంను తయారు చేస్తున్నట్లు టి.నాబ్ విచారణలో తేలింది. ఇ క్కడ తయారవుతున్న అల్ప్రాజోలం రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ అవుతుండగా ఎపితో పాటు ఇతక రాష్ట్రాలకు సైతం ఎగుమతి అవుతుందని ఆ విభాగం అధికారులు తే ల్చారు. ఇందుకోసం చిన్నపాటి యంత్రాలను, కొంత మేరకు నీరు వుంటే చాలని, మిగతా అంతా సాఫీగా జరిగి పోతుందని అధికారుల పరిశీనలలో తేలింది. ఇక్కడ తయారయ్యే సరుకును ఎవరికి అనుమానం రాకుండా ప్లాస్టిక్ సంచుల్లో అరకిలో మొదలుకుని ఐదు కిలోల వరకు ప్యాకింగ్ చేసి అమ్మకాలు చేస్తున్నారు. కోళ్ల ఫారాలతో పాటు కొన్ని పారిశ్రామికవాడల్లో మూతపడ్డ ఫ్యాక్టరీలలో కొందరు చిన్నపాటి శాస్త్రవేత్తలు ఇంకొందరు ఫార్మసిస్టులతో కలిసి అల్ప్రాజోలంను తయారు చేస్తున్నారు. ఇం తకు ముందు ఈ ఫ్యాక్టరీలలో రసాయన మాదకద్రవ్యాలు తయారయ్యేవి. అంటే ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్ వంటి మాదకద్రవ్యాలు. అయితే కొంతకాలంగా డిఆర్ఐతో పాటు సిబిఐ సహా పలు కేంద్ర దర్యాప్తు సంస్థలు వరుసగా దాడులు చేస్తుండడంతో వీటిలో రసాయన డ్రగ్స్‌కు బదులు అల్ప్రాజోలం తయారీ జరుగుతోంది.

# చేసిందంతాచేసి ఇపుడు తలవొంచితే ఏంలాభం?

## ప్రధాని మోడీపై రాహుల్ గాంధీ సెటైర్లు



**ముంబయి, అక్టోబరు 5:** ప్రజాస్వామ్యాన్ని, దేశంలోని వ్యవస్థలను బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆక్షేపించారు. ప్రజలను భయపెడుతూ రాజ్యాంగాన్ని ఆయా సంస్థలను నాశనం చేస్తూ ఇపుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమస్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కొల్హాపూర్‌లోశనివారం ఛత్రపతి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాహుల్ పాల్గొ న్నారు. ఇటీవల సింధుదుర్గ్‌జిల్లారాజ్‌కోట్ కోటలోని 35 అడుగు లశివాజీ విగ్రహం కుప్పకూలిన ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ రాహుల్ తాజా విమర్శలుచేసారు. గత ఏడాది డిసెంబరు 4 రాజ్‌కోట్‌ఫోర్ట్‌లో శివాజీ విగ్ర హాన్ని ప్రధానిమోడీ ఆవిష్కరించారు. అయితే భారీ వర్షాల కారణంగా గత ఆగస్టు ఆరవ తేదీ ఆ విగ్రహం కూలిపోవడం రాజకీయ దుమారానికి దారి తీసింది. ఆ ఘటన అనంతరం గత ఆగస్టులోనే మహారాష్ట్రలోపరనయటించిన సందర్భంగా శివాజి విగ్రహంఘటనపై ప్రధాని క్షమాపణలు చెప్పారు. ఛత్రపతిశివాజీ అంటే ఒక పేరో రాజో కాదని తమకు దైవమని అన్నారు. ఈరోజు ఆయనకు తలవంచి క్షమాపణలు చెప్పుకుంటున్నట్లు చెప్పారు. కాగా కొల్హాపూర్‌లో శివాజీ విగ్రహావిష్కరణకు వచ్చిన రాహుల్ గాంధీ పరోక్షంగా ఇటీవల కూలిన శివాజీ విగ్రహాన్ని ప్రస్తావిస్తూ శివాజీ సందేశం దేశప్రజలందరికీ వర్తిస్తుందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ షాహు మహరాజ్ వంటి వీరయోధులు లేకుంటే అసలు రాజ్యాంగమే ఉండేది కాదన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని కీలక సంస్థలను బిజెపి ప్రభుత్వం నీరుగారు స్తోందని ఆరోపించారు.

# జమ్మూకశ్మీర్ ఫలితాల వేళ 'నామినేట్' రగడ!



**శ్రీనగర్, అక్టోబరు5:** జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాల వేళ నామినేట్ ఎమ్మెల్యేల అంశం తెరపైకి వచ్చింది. దీనిపట్ల రాజకీయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ఏర్పాటులో వీరి పాత్ర కీలకం కానుండటమే దీనికి కారణం. కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణిస్తోంది. ఇంతకీ ఎందుకీ రగడ? జమ్మూకశ్మీర్‌కు సుదీర్ఘకాలం తర్వాత మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో హోంశాఖ సలహా మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ అయిదుగురు ఎమ్మెల్యేలను నామినేట్ చేస్తారు. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019ని అనుసరించి ఈ నియామకాలు చేపట్టబోతున్నారు. 2023 జులైలో ఈ చట్టాన్ని మరోసారి సవరించారు. కశ్మీర్ పండిట్లు పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి వచ్చిన శరణార్థులు నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా నియమితులవుతారు. 90 సీట్లున్న జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో నామినేటెడ్ ఎమ్మెల్యేల నియామకంతో మెజారిటీ మార్కు 48కి చేరనుంది. ఫలితాల్లో ఏ పార్టీకైనా సీట్లు తగ్గితే నామినేటెడ్ ఎమ్మెల్యేలు కీలకం కానున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు ముందే ఎమ్మెల్యేలను నామినేటెడ్ చేసే అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది ప్రజాస్వామ్యంపైనా, రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దాడిగా అభివర్ణించింది. ప్రభుత్వ ఏర్పాటుకు ముందు వీరిని నియమించడమంటే ప్రజల తీర్పును కాలరాసినట్లే అవుతుందని జెకెపిసిసి అధికార ప్రతినిధి రవీందర్ శర్మ తెలిపారు. రాజ్యాంగం ప్రకారం కేబినెట్ మంత్రుల సలహా మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ నడుచుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో వీరిని భాగం చేయడం అంటే ఎల్‌జి తన అధికారాలను దుర్వినియోగం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత మాత్రమే నామినేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఇజ్రాయెల్‌పై అణ్వాయుధాలు ప్రయోగించాలన్న లెబనాన్ వాసుల డిమాండ్‌కు ఉగ్రవాద సంస్థల మద్దతు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** లెబనాన్‌లోని ఉగ్రవాద సంస్థ హిజ్‌బుల్లా స్థావరాలపై వరుసగా వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ తాజాగా భూతల దా డులకు రంగంలో దిగడంతో ఆ దేశంపై అణ్వాయుధాలు ప్రయోగించాలని లెబనాన్ దేశస్తులు చేస్తున్న డిమాండ్‌కు అక్కడి ఉగ్రవాద సంస్థలు మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయిల్‌తో నేరుగా యుద్ధం చేసేందుకు సిద్ధంగా వున్నామని హిజ్‌బుల్లాతో పాటు హవాస్, హౌతి ఉగ్రవాద సంస్థలు ప్రకటించగా ఇందులో హిజ్‌బుల్లా మిలిటెంట్లు ఇ ప్పటికే ఇజ్రాయిల్ సరిహద్దుల్లో యుద్ధానికి సిద్ధంగా వున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. లెబనాన్‌పై దాడిచేసి, ఆ దేశ సార్వభౌమత్వాన్ని సవాల్ చేసిన ఇజ్రాయిల్‌పై అణ్వాయుధాలు ప్రయోగించాలని ఇరాన్‌లో కూడా ఆందోళనలు మిన్నంటాయి. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులను చైనాతో పాటు రష్యా కూడా ఖండించాయి. అయితే ఇజ్రాయిల్‌పై అణ్వాయుధాలు ప్రయోగించడం అంత సులభం కాదని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. లెబనాన్‌లో ఇరాన్ సహకారంతో ఉగ్రవాద సంస్థలు న డుపుతున్న హిజ్‌బుల్లా, హౌతిలకు అణ్వాయుధాలు ప్రయోగించే సామర్థ్యం లేక పోవడంతో ఈ విషయంలో ఇరాన్ సహాయం తీసుకునేందుకు హిజ్‌బుల్లా, హౌతిలు నిర్ణయించాయి. అయితే ఈ విషయంలో అనేక సమస్యలు, అంతకు మించిన సవాళ్లు వుండడంతో ఇరాన్ ఇందుకు ఏ మేరకు సహాయపడుతుందనేది చూడాల్సి వుంది.

ఇజ్రాయిల్‌పై ఏడాది క్రితం హమాస్‌తో పాటు హిజ్‌బుల్లా ఉగ్రవాద సంస్థలు భూతల, గగనతల దాడులు చేసి పెను విధ్వంసం సృష్టించాక పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. ఈ దాడుల తరువాత ఇజ్రాయిల్ వరుసగా ఉగ్రవాద సంస్థలపై దాడులు చేయడం, ఇతర దేశాల్లో దాక్కున్న ఉగ్రవాద టాప్ లీ డర్లను పక్కా వ్యూహంతో బాంబు దాడులు, డ్రోన్ దాడులు, కోవర్టు ఆపరేషన్లతో చంపుతుండడం పెరిగి పోయింది. వీటికి తోడుగా లెబనాన్‌లో ఇటీవల సంభవించిన పేజర్ బాంబులు, వాకిటాకీ బాంబులు ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపాయి. దీని తరువాత లెబనాన్‌లోని హిజ్‌బుల్లా స్థావరాలను ఇజ్రాయిల్ లక్ష్యంగా చేసుకుని బాంబులతో విరుచుకు పడుతోంది. ఈ క్రమంలో ఉగ్రవాదులతో పాటు అమాయకులు మరణిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయిల్‌పై అణ్వాయుధాలు వాడాలని ఇ రాన్‌లో మెజారిటీ ప్రజలు డిమాండ్ చేయసాగారు. ఈ విషయంలో ఇరాన్ ఆచీతూచీ వ్యవహరించసాగింది. ఇరాన్‌కు అణ్వాయుధ సంపత్తి లేదని అమెరికా సహా దా ని మిత్రదేశాలు చెబుతుండగా తాము కొంతమేర అణ్వాయుధాలను అభివృద్ధి చేశామని ఇరాన్ నిపుణులు చెబుతున్నారు. గతంలో ఇరాన్ అణ్వాయుధాలను సమకూ ర్చుకోవాలకున్న ప్రతీసారి ఆ దేశానికి చెందిన అగ్ర అణు శాస్త్రవేత్తలు హత్యలకు గురికావడమో...? అనుమానాస్పదంగా మరణించడమో జరిగాయి. దీనికంతటికీ ఇజ్రా యిల్ కారణమనే వాదనలు వున్నాయి. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకునేందుకు వీల్లేదని అమెరికా అనేకసార్లు చెప్పగా ఇజ్రాయిల్ కూడా అదే మాటను అంటో ంది. ఇప్పుడు ఇజ్రాయిల్‌పై అణ్వాయుధాలను ప్రయోగించాలని ఇరాన్ దేశంలో డిమాండ్ పెరగసాగింది. దీనికి ఇజ్రాయిల్‌ను ద్వేషిస్తున్న హిజ్‌బుల్లాతో పాటు హవాస్, హౌతి ఉగ్రవాద సంస్థలు మద్దతు ఇవ్వసాగాయి. లెబనాన్‌లో ఇజ్రాయిల్ దాడుల తరువాత ఈ డిమాండ్ మరింత పెరిగింది. అయితే ఇజ్రాయిల్‌పై అణ్వాయుధాలను వాడు సామర్థ్యం లెబనాన్‌కు లేదని చెప్పాల్సి వుది. ఇరాన్ వద్ద కొంతమేర అభివృద్ధి చేసిన అణ్వాయుధాలు వున్నట్లు వార్తలు వెలువడుతున్నా ఈ విషయాలను అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు నమ్మడం లేదు. ఇజ్రాయిల్‌ను ద్వేషించే ఉగ్రవాద సంస్థలకు అణ్వాయుధాలను ఎవరైనా సమకూరిస్తే, ఇలా సమకూరిన వాటిని ఉగ్రవాదులు నిజంగానే ఇజ్రాయిల్‌పై ప్రయోగిస్తే పరిణామాలు ఊహించినదాకంటే భయంకరంగా వుంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈలోపు ఇజ్రాయిల్ ఎదురు డాడి కి దిగితే దాని పరిణామాలు మరింత భయంకరంగా వుంటాయని రిపుణులు అంటున్నారు. ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి నిర్ణయం ఎలా వుంటుందనేది చూడా ల్సి వుంది. ఇంతకు ముందు రష్యా అధినేత పుతిన్ తమకు చాలా కాలంగా పక్కలో బల్లెంలా మారి తమతో సుధీర్ఘ కాలంగా యుద్ధ చేస్తున్న ఉక్రేయిన్‌పై అణ్వాయు ధాలను పరిమిత సంఖ్యలో ప్రయోగించి యుద్ధానికి ముగింపు పలుకుతానని చెప్పగా ఇప్పుడు ఇజ్రాయిల్‌పై వీటిని వాడాలని లెబనాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో పాటు ఇరాన్‌లోని మెజారిటీ ప్రజలు కోరసాగారు. చివరకు ఇది ఏ మలుపు తిరుగుతుందో...? చూడాల్సి ఉంది.

6-10-TERA PAGE 8:6-10-TERA PAGE 8.qxd 10/5/2024 11:08 PM Page 1



# 'రివైండ్' ట్రైలర్ లాంచ్



సాయి రోనక్, అమృత చౌదరి హీరో హీరోయిన్లుగా క్రాస్ వైర్ క్రియేషన్స్‌పై కళ్యాణ్ చక్రవర్తి నిర్మాతగా దర్శకుడిగా వస్తున్న సినిమా రివైండ్. ఆశీర్వాద్ సంగీతం అందించగా, శివ రామ్ చరణ్ సినిమాటోగ్రాఫర్‌గా తుషార పాలా ఎడిటర్‌గా పనిచేశారు. జబర్దస్త్ నాగి, కెఎ పాల్ రామ్, అభిషేక్ విశ్వకర్మ, ఫన్ బకెట్ రాజేష్, భరత్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. కాక ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ నెల 18న ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా ఎడిటర్ తుషార పాలా మాట్లాడుతూ, కళ్యాణ్ చక్రవర్తిని రెండు సంవత్సరాల ముందే కలిశాను. స్క్రీన్ ప్లే చెప్పినప్పుడే చాలా నచ్చింది. కొత్త టీంగా అందరం వర్క్ నేర్చుకుంటూ కష్టపడి పని చేశాం. కచ్చితంగా ఈ సినిమా అందుకే ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు. హీరోయిన్ అమృత చౌదరి మాట్లాడుతూ, బిగ్ స్క్రీన్ మీద నాకు ఇది ఫస్ట్ సినిమా. నాకే కాదు మా డైరెక్టర్, ఎడిటర్, సినిమాటోగ్రాఫర్ అందరికీ ఫస్ట్ సినిమా. స్క్రీన్ ప్లే చాలా బాగుంటుంది. 18న సినిమా రిలీజ్ చేస్తున్నామన్నారు. హీరో సాయి రోనక్ మాట్లాడుతూ, చిన్న టీం అయినా ఒక మంచి స్క్రిప్ట్ తయారు చేసుకొని ఈ సినిమాని చేసాం. మాకున్న బడ్జెట్, లైన్ అప్‌తో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా మంచి కంటెంట్‌ని తయారు చేశాం. డైరెక్టర్ కళ్యాణ్ ఎన్.ఆర్.ఐ అయ్యుండి ఇక్కడికి వచ్చి డబ్బు పెట్టి మంచి కథతో సినిమాను తీయడం నిజంగా గర్వించదగ్గ విషయం. తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఉంటే కచ్చితంగా సినిమాను ఆదరిస్తారు. ఈ నెల 18న ఈ సినిమాని విడుదల చేయబోతున్నాం అన్నారు. నిర్మాత, డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, ముందుగా మమ్మల్ని ఎంకరేజ్ చేసి సపోర్ట్ చేస్తున్న మీడియాకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. టైం ట్రావెల్ మీద తీసిన లవ్, సైఫై జెనర్ మూవీ. టైం ట్రావెల్ మీద వచ్చే సినిమాలు ఎప్పుడు సక్సెస్ అవుతాయి. ఈ మూవీ స్క్రీన్ ప్లే చాలా బాగా వచ్చింది. మా ఈ టైం ట్రావెల్ మీద తీసిన రివైండ్ మూవీ కూడా ప్రేక్షకులు అందరికీ కచ్చితంగా నచ్చుతుంది అన్నారు.

# 'శ్వాగ్'కు అద్భుతమైన రెస్పాన్స్



శ్రీవిష్ణు క్యారెక్టర్స్, గెటప్స్‌కి ఆడియన్స్ నుంచి అద్భుతమైన అప్లాజ్ వస్తోంది. సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా ఆడుతోంది నిర్మాత టిజి విశ్వ ప్రసాద్. కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు మాట్లాడుతూ, శ్వాగ్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా లేడీస్, ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి విపరీతమైన అప్రిషియేషన్ వస్తోంది. కథ, పెర్ఫార్మెన్స్, కొత్త కంటెంట్‌ను ప్రేక్షకులు చాలా అద్భుతంగా రిసీవ్ చేసుకుంటున్నారు. తెలుగు ప్రేక్షకులు కొత్త కంటెంట్ ఎప్పుడు చేసిన ఆదరిస్తారనే ధైర్యంతో ఈ సినిమా చేయడం జరిగింది. అలాగే రిసీవ్ చేసుకుంటున్నారు. నా క్యారెక్టర్స్, గెటప్స్‌కి ఆడియన్స్ నుంచి చాలా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా ఉంది. ఫ్యామిలీ ఆడియన్స్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు. మార్నింగ్ నుంచి ఇండస్ట్రీ, మీడియా, ఫ్రెండ్స్, ఫ్యామిలీ నుంచి వచ్చిననిన కాల్స్ మరే సినిమాకి రాలేదు అన్నారు. డైరెక్టర్ హసిత్ గోలి మాట్లాడుతూ సినిమాలో కొత్త విషయాలని హత్తుకునేలా చెప్పాం. ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. శ్వాగ్ పెద్ద జర్నీ. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకూ మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన నిర్మాత విశ్వప్రసాద్‌కి థాంక్ యూ. ఇలాంటి కథని హీరో నమ్మి చేయకపోతే అది ముందుకు వెళ్లదు. శ్రీ విష్ణు పెర్ఫార్మెన్స్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. పర్సనల్‌గా నా సైడ్ నుంచి శ్రీవిష్ణుకి కృతజ్ఞతలు అన్నారు. హీరోయిన్ రీతూ వర్మ మాట్లాడుతూ, ఫస్ట్ డే ఫస్ట్ షో ఆడియన్స్‌తో కలిసి చూశాం. ఆడియన్స్ రెస్పాన్స్ చాలా బావుంది. నాకు స్టోరీ తెలిసినప్పటికీ థియేటర్‌లో మూవీ చూసినప్పుడు చాలా ఫ్రెష్‌గా అనిపించింది. ఇంటర్వెల్ ట్విస్ట్ చాలా నచ్చింది. సినిమాలో చాలా అద్భుతమైన ఎమోషన్ ఉంది అన్నారు. దక్ష నాగర్కర్ మాట్లాడుతూ, మా సినిమా గురించి అందరూ చాలా అద్భుతంగా మాట్లాడుకుంటున్నారు. పెర్ఫార్మెన్స్, క్యారెక్టర్స్, డైరెక్షన్, ప్రొడక్షన్ వాల్యూస్‌ని అప్రిషియేట్ చేస్తున్నారు. ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. సినిమా చూడండి అన్నారు. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ, సినిమాని సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్ యూ. నేను ముందుగా చెప్పినట్లు పీపుల్ మీడియాలో చాలా కమర్షియల్ సినిమాలు చేస్తున్నాను. శ్వాగ్ కూడా కమర్షియల్ ఫిల్మే, కంటెంట్ పరంగా లాంగ్ పిరియడ్ గుర్తుండిపోయే సినిమా అని నమ్మే తీశం. మేము అనుకున్నట్లు సినిమా వచ్చింది. శ్రీవిష్ణుకి క్యారెక్టర్స్, గెటప్స్‌కి చాలా అద్భుతమైన అప్లాజ్ వస్తోంది. మార్నింగ్ 35 చిన్న కథ కాదు ఫిల్మ్ ప్రొడ్యూసర్ కాల్ చేసి జెలసీగా ఉందని అన్నారు. ఎందుకంటే 35 సినిమాకి నేషనల్ అవార్డ్ వస్తుందనిఅనుకున్నాం. ఇప్పుడు మీరు కొట్టేస్తున్నారని అభినందించారు. మార్నింగ్ నుంచి అన్ని చోట్ల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇన్ని క్యారెక్టర్స్‌తో ఇంత పెద్ద కథ చెప్పడం ఛాలెంజ్.

# భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'ఆల్ఫా'..



యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. వచ్చే యేడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ హోమ్ గ్రోన్ టాలెంట్‌గా పేరు తెచ్చుకున్నారు శార్వరి. ఆల్ఫాలో ఆలియా, శార్వరి ఇద్దరూ సూపర్ ఏజెంట్స్‌గా నటిస్తున్నారు. పక్కా స్పై వర్క్‌లో రూపొందుతోంది ఆల్ఫా. శివ్ రావెల్ దర్శకత్వ ప్రతిభకు ఈ సినిమా అద్దం పడుతుందంటున్నారు మేకర్స్. ఆల్ఫా వచ్చే యేడాది క్రిస్మస్‌కి పక్కా హాలిడే ట్రీట్ అని అంటున్నారు మేకర్స్. ఈ సినిమాను అత్యంత భారీ చిత్రంగా తెరకెక్కించడానికి అన్ని విధాలా ఆదిత్య చోప్రా కృషి చేస్తున్నారు. బిగ్ స్క్రీన్ స్పెక్టకిల్ అనే పదానికి సిసలైన అర్థం ఎలా ఉంటుందో చూపించనుంది సినిమా. స్టన్నింగ్ విజువల్స్, అడ్రినలిన్ పంపింగ్ సీక్వెన్సులు, ఇంటెన్స్ యాక్షన్స్, అన్ ఎక్స్‌పెక్టెడ్ ట్విస్టులతో అద్భుతంగా రూపొందుతోంది ఆల్ఫా.

# 'ఖడ్గం' రీ రిలీజ్




కృష్ణవంశీ దర్శకత్వంలో శ్రీకాంత్, ప్రకాశ్‌రాజ్ శివాజీ రాజా, రవితేజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ఖడ్గం. ప్రస్తుతం ఈ సినిమా రీ రిలీజ్‌కి ముస్తాబవుతున్న తరుణంలో చిత్ర యూనిట్ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. 22 యేళ్ల తర్వాత ఈ సినిమా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానున్నందుకు దర్శకులు కృష్ణవంశీ సంతోషంగా ఉన్నారు. ఈచిత్ర విశేషాలని పంచుకుంటూ, షఫీ మాట్లాడుతూ, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో చదివి ఏడేళ్లు వెయిట్ చేస్తున్న సమయంలో నాకు దొరికిన అవకాశం ఖడ్గం. ఈ సినిమాలో అవకాశం ఇచ్చి నా వనాసంకి ఎండ్ చెప్పడానికి కారణమైన కృష్ణవంశీకి కృతజ్ఞతలు అని చెప్పారు. శివాజీ రాజ మాట్లాడుతూ నిర్మాత మధు మురళికి స్పెషల్ థాంక్స్. ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చి ఈ సినిమా చేసినందుకు థాంక్స్. ఇటీవలే మురారి పండుగ చేసుకున్నాం. ఇప్పుడు ఖడ్గం రీ రిలీజ్ అవుతుంది. నాకు చాలా సంతోషంగా ఉంది నేను ఖడ్గంలో చేయను అని చెప్పాను. కానీ ఇప్పటి వరకు నేను చేసిన సినిమాల్లో అన్నిటిలో మంచి పేరు వచ్చింది అన్నారు. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ జనరేషన్స్ మారినా పెట్రియేటిక్ ఫిల్మ్స్ అన్నిటిలో ఖడ్గం ఇదొక గొప్ప చిత్రం. అసలు ఖడ్గం సినిమాలో నిర్మాత మధు మురళి పన్ను వద్దు అన్నారు ముందు. కానీ వంశీ ధైర్యం చేసి ఆయన్ని ఒప్పించి నన్ను సినిమాలోకి తీసుకున్నారు. నా లైఫ్‌లో ఈ సినిమా మర్చిపోలేను. ఈ సినిమా మళ్లీ రిలీజ్ అవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉంది అన్నారు. దర్శకులు కృష్ణవంశీ మాట్లాడుతూ, మాకు ఈ సినిమా తీయడంలో సహాయం చేసిన నిర్మాత మధు మురళికి ధన్యవాదాలు. భారతీయ జెండా ఒక ఖడ్గం అనే ఉద్దేశ్యంతో ఈ సినిమాకి ఆ టైటిల్ పెట్టి సినిమా తీశాం. ఈ సినిమాకి సహకరించిన నటీనటులందరికీ థాంక్స్ అన్నారు.




# 'విశ్వం' థర్డ్ సింగిల్ పాట

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్‌గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హైబడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ మొరాకో మగువా, సెకండ్ సింగిల్ మొండి తల్లి పిల్ల నువ్వు సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. మేకర్స్ థర్డ్ సింగిల్ వస్తాను వస్తానులే సాంగ్ రిలీజ్ చేశారు. చేతన్ భరద్వాజ్ లవ్లీ రొమాంటిక్ నంబర్‌గా ఈ సాంగ్‌ని బ్యూటీఫుల్‌గా కంపోజ్ చేశారు. వెంగి రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీని చాలా లవ్లీగా ప్రజెంట్ చేశాయి. కపిల్ కపిలన్ తన గ్రేస్ ఫుల్ వోకల్స్‌తో కట్టిపడేశారు. ఈ సాంగ్‌లో గోపీచంద్, కావ్యా థాపర్ కెమిస్ట్రీ మెస్మరైజింగా ఉంది. ఫారిన్, బీచ్ ల్యాండ్ స్కేప్‌లో షూట్ చేసిన ఈ సాంగ్‌లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. థియేటర్స్‌లో ఈ సాంగ్ ఐఫీస్ట్‌లా ఉండబోతోంది. ఈ చిత్రానికి కెవి గుహన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శ్రీనువైట్ల పలు బ్లాక్‌బస్టర్స్‌తో అనుబంధం ఉన్న గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే రాశారు. ఎడిటర్‌గా అమర్ రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ మన్నె. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: మాచో స్టార్ గోపీచంద్, కావ్య థాపర్, వెన్నెల కిషోర్ తదితరులు.



# 'మార్టిన్' ప్రీ రిలీజ్ ఈవెంట్

ధృవ సర్జా టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'మార్టిన్'. ఎ.పి.అర్జున్ దర్శకత్వంలో వాసవీ ఎంటర్‌ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఉదయ్ కె.మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మించారు. రీసెంట్‌గా విడుదలైన మూవీ ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన విషయం విదితమే. ఈ చిత్రం అక్టోబర్ 11న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్జున్ సర్జా మాట్లాడుతూ, నాకు రామానాయుడులో చాలా అనుబంధం ఉంది. ఆయన ఒకసారి ఫోన్ చేసి మంచి డైరెక్టర్‌ను పరిచయం చేస్తాను రమ్మని పిలిచారు. ఆయనే బి.గోపాల్. ఆయనతో కలిసి ప్రతిధ్వని మూవీని చేశాను. అప్పటికీ ఇప్పటికీ ఆయన అలానే ఉన్నారు. మార్టిన్ గురించి చాలా ఖర్చు పెట్టామని చెప్పాల్సిన పని లేదు అన్నారు. హీరో ధృవ సర్జా మాట్లాడుతూ, మార్టిన్ టీంకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా మామ అర్జున్ లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేవాడ్ని కాదు. బయట ఎంతో మంది టాలెంటెడ్ ఆర్టిస్టులు ఉన్నారు. నా ఈ మూవీని చూడండి. నాకు టాలెంట్ ఉందని అనుకుంటే ఆ తర్వాత నా సినిమాలను ఎంకరేజ్ చేయండి. లేదంటే వదిలేయండి. కానీ మీకు సినిమా నచ్చితే అందరికీ చెప్పండి. అన్ని సినిమాలను చూడండి. టైం దొరికితే నా మూవీని కూడా చూడండి అని అన్నారు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ, నా మొదటి హీరో అర్జున్, భయ్యా. రామానాయుడు ఆ సినిమాకు వంద రోజుల ఫంక్షన్ చేశారు. అర్జున్‌ను ఇలా చూస్తుండడం ఆనందంగా ఉంది. ఆయన ఈ సినిమాకు స్టోరీ అందించారు. అర్జున్ అల్లుడు ధృవ నటించిన ఈ మార్టిన్ చిత్రం పెద్ద సక్సెస్ అవ్వాలి అన్నారు. నిర్మాత ఉదయ్ కె మెహతా మాట్లాడుతూ, మార్టిన్ సినిమాను తెలుగులో చౌదరి డిస్ట్రి బ్యూట్ చేస్తున్నారు. ఆయనకు సినిమా పట్ల ఎంతో ప్యాషన్ ఉంది. అందుకే ఆయన్ను నమ్మి ఈ చిత్రాన్ని ఆయనకు ఇచ్చాను. అర్జున్ మా వెంట ఉండి నడిపించారు అన్నారు. వైభవి శాండిల్య మాట్లాడుతూ, మార్టిన్ నాకు ఎంతో ప్రత్యేకం. ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ చిత్రంలో నేను ప్రీతి అనే పాత్రను పోషించాను. కాబట్టి ఆడియెన్స్ నుంచి నాకు ప్రేమ వస్తుందని అనుకుంటున్నాను. ధృవ్ సర్జాతో నటించడం ఆనందంగా ఉంది. ఇంత మంచి కథను రాసిన అర్జున్‌కి థాంక్స్. అక్టోబర్ 11న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అన్నారు.



# 'మిస్టర్ ఇడియట్' లిరికల్ సాంగ్

మాస్ మహరాజ్ రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా మిస్టర్ ఇడియట్. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జెజెఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి పతాకంపై యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జెజెఆర్ రవిచంద్ మిస్టర్ ఇడియట్ సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాగ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన మిస్టర్ ఇడియట్ ట్రైలర్ డిజిటల్ వ్యూస్‌లో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. మిస్టర్ ఇడియట్ సినిమా నుంచి కాంతార కాంతార..లిరికల్ సాంగ్‌ను యంగ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. పాట చాలా ఎనర్జిటిక్‌గా ఉందన్న ఆయన మూవీ టీమ్‌కు బెస్ట్ విశెష్ తెలియ చేశారు. అనూప్ రూబెన్స్ మంచి బీట్‌తో కంపోజ్ చేసిన కాంతార కాంతారా.. పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించారు. రాహుల్ సిప్లిగంజ్ పాటలోని ఎనర్జీని రెట్టింపు చేసేలా పాడారు. ఎందుకె చిట్టి నువ్వు ఇట్లా పుట్టినావు మందిని పంపుతారు ఏందే, మా లెక్కనే నీకు రెండి కాళ్లు చేతులు ముకు మూతి ఉన్నయి గాదె, బలుపు నీకు ట్విన్ బ్రదరా, ఈగో నెత్తి మీద ఫెదరా, మనుషులంటే నీకు పదరా, నువ్వేమన్న అవతారా, ఎమి చూసుకుని నీకు ఇంత టెక్కూ, దిష్టి బొమ్మకైన పనికి రాదు. నీ పిక్కూ..కాంతార కాంతార కాంతారా..అంటూ సాగుతుందీ పాట. కాలేజ్‌లో హీరోయిన్‌ను హీరో టీజింగ్ చేసే సందర్భంలో ఈ పాటను రూపొందించారు. నటీనటులు: మాధవ్, సిమ్రాన్ శర్మ తదితరులు.



# మెనోపాజ్‌లో ఉన్నారా?



అందరికీ అందుబాటులో ఉండే పోషకాల గని.. వేరు సెనగ.. ముఖ్యంగా ఇవి మెనోపాజ్ దశలో ఉన్న మహిళల ఇబ్బందులినటన తగ్గిస్తాయట. ఈ గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్స్ వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమట వంటివి అదుపులో ఉంచుతాయి. వీటిల్లో కాల్షియం, విటమినట్ కె, మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్లఎముక బలాన్ని పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రిస్క్‌ని తగ్గిస్తాయి. మెనోశాచ్చురేటెడ్, పాలీ అన్‌శాచ్చురేటెడ్ కొవ్వులు ఒంట్లోని ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండె వ్యాధి ముప్పుని తగ్గిస్తాయి. వేరుసెనగలో ఉండే నరటిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ సెరటోనిన్‌గా మారి భావోద్వేగాల హెచునచతుగ్గులను సమం చేస్తుంది. పోషకాల లేమి, రక్తహీనతకు పల్లీలు చెక్‌పెడతాయి. గుప్పెడు వేరుసెనగ గింజల్ని తిని చూడండి. రక్తపోటు అదుపులో ఉంటుంది. అంతేనా, ఇందులో యాంటీఏజింగ్ కాంపౌడ్ మాలిక్యుల్ రెస్‌వెరట్రాల్ చర్మాన్ని యౌవనంగా కనిపించేలా చేస్తుంది.

# ఈ పుట్ట గొడుగులు రూ. లక్షల్లోనే..

**ఆమె పెద్దగా చదువుకోలేదు. గృహిణిగా ఉండే ఆమె, తన బాధ్యతల తర్వాత దొరికిన సమయాన్ని వినియోగించుకోవాలని అనుకుంది. ఆ ఆలోచనే ఆమెను పారిశ్రామికవేత్తగా మార్చింది. ఔషధగుణాలున్న కార్డిసెప్స్ పుట్ట గొడుగుల పెంపకంతో లక్షల రూపాయల ఆదాయాన్ని అందుకుంటూ, ఇందులో శిక్షణనూ ఇస్తోన్న సుమన్ సఖిజా స్ఫూర్తి కథనమిది.**




ఢిల్లీకి చెందిన సుమన్ సఖిజా డిగ్రీ చదివారు. పెళ్లి, ఆ తర్వాత పిల్లల పెంపకంతో గృహిణిగా బాధ్యతలు చూసుకునేవారు. పిల్లల ఉన్న విద్యాభ్యాసానికి వెళ్లడంతో ఆమెకంటూ కొంత సమయం దొరికేది. అప్పుడే హరియాణాలో మష్రూమ్ అండ్ అగ్రికల్చరన్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్ఎఐసి)లో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణనిస్తున్నారనే ప్రకటన ఆమె కంట పడింది. 2018లో చూసిన ఆ ప్రకటన ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. దరఖాస్తు చేసుకొని బటన్ మష్రూమ్ ఫార్మింగ్‌పై శిక్షణలో చేరింది. అక్కడే కార్డిసెప్స్ పుట్టగొడుగుల గురించి ఆమెకు తెలిసింది. హిమాలయాల్లో లభించే ఔషధగుణాలు కలిగిన ఈ ఫంగస్‌ను ల్యాబ్స్‌లోనే పెంచుతారని



తెలుసుకోవడంతో వాటి పెంపకంపై ఆసక్తి కలిగిందీమెకు.

**అధ్యయనంతో....** హిందీలో కార్డిసెప్స్‌ను 'కీడ జాడి' అని పిలుస్తారు. అనేక ఔషధ సప్లిమెంట్స్‌లో వీటిని ఉపయోగిస్తారు. వీటి ధర కిలో రూ.90 వేలు నుంచి రూ.3 లక్షలవరకు పలుకుతుంది. అంతగా డిమాండ్ ఉన్న వీటిని పెంచాలంటే తగిన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. సరైన సౌకర్యాన్ని అందించగలిగితే ఇంట్లో కూడా వీటిని పండించుకోవచ్చు. ఎక్కువకాలం నిల్వ చేయొచ్చు. పండిన వెంటనే వీటిని తాజాగా విక్రయించాలనే నియమం లేదు. ఇవన్నీ విన్నాక వీటిమీద మరింత ఆసక్తి కలిగింది. దీనికి సంబంధించి అధ్యయనం చేశా. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో ఆటో ఇమ్యూన్ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను తగ్గించడం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం.. ఇలా అనేక చికిత్సల్లో వాడతారు. దీంతో ఇంట్లోనే 200 చదరపుటడుగుల విస్తీర్ణం ఉన్న గదిని వీటి కోసం కేటాయించుకున్నా. రూ.4 లక్షలతో వీటి పెంపకానికి తగిన ఏర్పాట్లు చేశా. థాయ్‌లాండ్ నుంచి దీన్ని పెంచే కల్చర్‌ను రూ.15 వేలు చెల్లించి తెప్పించుకున్నా. కారినథసెప్స్ పెరగడానికి ఆధారం లేదా విత్తనంలా ఈ కల్చర్ ఉపయోగపడుతుంది. మొదట ఒక డిష్‌లో సెం.మీ. పరిమాణం ఉన్న కల్చర్‌కు పొటాటో డెక్స్‌ట్రోస్ అగర్ (పిడిఎ) ద్రవాన్ని జోడించి అయిదు నుంచి ఆరు రోజులపాటు రోటరీ షేకర్‌పై ఉంచాలి. ఇలా కలిసిన కల్చర్‌ను గాజు కూజాలో ఉంచి సబ్‌స్ట్రేట్‌లో బ్రౌన్‌రైస్‌తోపాటు ఇతర పదార్థాల బేస్ కలపాలి. దీన్నికొన్ని రోజులపాటు చీకటి గదిలో ఉంచాలి. బ్రౌన్‌రైస్‌తోపాటు ఇతర పదార్థాల బేస్ కలపాలి. దీన్ని కొన్నిరోజులపాటు చీకటి గదిలో ఉంచాలి. గదిలో వాతావరణం 18-22 డిగ్రీల సెల్సియస్ ఉండేలా ఎసి ఏర్పాటు ఉండాలి. అలాగే ఈ గదిలోకి వెళ్లడానికి పరిశుభ్రతను పాటించాలి. కాలుష్యాన్ని నివారించడానికి మాస్కు ధరించాలి. లేదంటే పంట పాడవుతుంది. అలా కార్డిసెప్స్ పెరగడానికి నెలన్నర పడుతుంది. కల్చర్ స్థాయి నుంచి అయితే రెండున్నర నెలలు పడుతుంది. కోత తర్వాత కార్డిసెప్స్‌ను ఫుడ్ డీహైడ్రేటర్ లేదా డ్రయ్యర్‌లో ఎండబెట్ట, ప్యాక్ చేస్తే చాలు. విక్రయానికి సిద్ధమైనట్లే. ఆరెంజ్‌హెర్బ్ సంస్థను ప్రారంభించి, ఈ పుట్ట గొడుగులను అమెజాన్ మా సొంత వెబ్‌సైట్ ద్వారా విక్రయిస్తున్నామని చెబుతున్న సుమన్ ఏడాదిలో నాలుగుపంటలు పండిస్తోంది. కేజి రూ.90వేల చొప్పున వీటిని విక్రయిస్తోంది. ఏడాదికి లక్షల్లో ఆదాయాన్నీ అందుకుంటోంది. అంతేకాదు, కార్టిసెప్స్ సాగులో సుమన్ నెలకు 20-30 మందికి శిక్షణనిస్తూ, ల్యాబ్ ఏర్పాటులోనూ సూచనలు, సలహాలిస్తోంది. గృహిణిగా ఉన్న ఆమె లక్షల ఆదాయంతో పారిశ్రామికవేత్తగా ఎదిగి మహిళలకందరికీ ఆదర్శంగా నిలుస్తోంది కదూ. □

## నేడు అలంకరణ

# శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి



"ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తిక శోభినాశమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్"

దసరా ఉత్సవాలలో నాలుగవ రోజున అమ్మవారిని శ్రీలలితా త్రిపుర సుందరీదేవిగా అలంకరిస్తారు. త్రిపురాత్రయంలో రెండో శక్తి లలితా అమ్మవారు. దేవీ ఉపాసకులకు ఈమె ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం లలిత త్రిపురసుందరీదేవి అమ్మవారు. శ్రీ పార్వతి, శ్రీలక్ష్మీ, శ్రీ సరస్వతి ల శక్తులతో కూడిన దివ్యశక్తులను కలిగిన మాతగా శ్రీ లలితా త్రిపురసుందరీదేవి దర్శనమిస్తుంది. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్ఠాన దేవతగా లలిత త్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ అమ్మవారు. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున శ్రీలక్ష్మీదేవి, ఎడమ వైపున శ్రీసరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. ఇరు ప్రక్కల లక్ష్మీ సరస్వతులను వుంచుకొని, మనం ప్రార్థించిన వెంటనే దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వర్యాభీష్టాలను ఈ అమ్మవారు సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహార రూపిణి, కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు(ముత్తైదువలు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**అలంకారం:** కూడిన అమ్మవారిని గంధపు వర్ణంతో పట్టు చీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రేనమః " అనే మంత్రాన్ని 108సార్లు జపించాలి. శ్రీచక్రానికి లలితా అష్టోత్తరంతో కుంకుమార్చన చేస్తూ పూజించాలి.

**నివేదన:** గారెలు నివేదన చెయ్యాలి. మాంగల్యబలం కోరుతూ సువాసినిలకు పూజ చేయ్యాలి.

**- భట్టిప్రోలు నటరాజ కుమార్**

# వంటగదిలో జిడ్డా ..



**పొద్దున్నే హడావుడిగా వంట చేయడం** ఒకెత్తయితే ఆ తరవాత చిందర వందరగా పడి ఉన్న ఆహార పదార్థాలు,చిందిన నూనె చుక్కల వల్ల ఏర్పడిన జిడ్డుని వదిలించడం ఇంకో ఎత్తు. వీటిని శుభ్రం చేయడానికి నిత్యం రసాయనిక క్లీనర్లు వాడుతుంటాం. కానీ, వాటి నుంచి వెకలువడే వాయువులూ, ఇతర హానికారక టాక్సిన్లు ఆరోగ్యానికి చేటు చేస్తా యంటున్నాయి పలు అధ్యయనాలు. మరి వీటినిఎలా వదిలించాలన్నదేగా మీ సందేహం. ఇందుకోసం బోలెడు ఇంటి చిట్కాలు ఉన్నాయి. గ్యాస్ వెనకున్నగోడ మీద పేరుకున్న నగ్రీజుపైకి దుమ్ముచేరితే మరింత నల్లగా మారిపోతుంది. ఈ ఇలాకాకుండా ఉండాలంటే మార్కెట్లో దొరికే రిమూవబుల్ వాల్ స్టిక్కర్స్‌ని తెచ్చి వంటిగదిలో వేయండి.వీటిపై జిడ్డు పడినా ఈజీగా తుడిచేయొచ్చు. ఇందులోనూ ఎన్నోరంగులూ, డిజైన్లు ఉన్నాయి మీకు నచ్చింది ఎంచుకోవచ్చు. అలానే జిడ్డు బాగా పేరుకుననేట్లయితే కాస్త వంటసోడాలో రెండు చుక్కల డిష్‌వాష్ లిక్విడ్ చేర్చి ఆ ప్రదేశంలో రాయండి.ఓ పదినిమిషాలయ్యాక పీచుతో రుద్ది, కడిగేయండి.సులువుగా పోతుంది. అలానే టూత్‌పేస్ట్‌తోనూ జిడ్డు వ్యర్థాలను సులువుగా వదిలించొచ్చు. అదెలాగంటారా? ఓ గిన్నెల్లో కాస్త పేస్ట్, పావుకప్పు బేకింగ్ సోడా, కొద్దిగా వినెగర్‌కలిపి గోడలకు పటించండి. ఆపై స్క్రబర్‌తో రుద్ది వేణ్నీళ్లతో శుభ్రం చేస్తేసరి. తళతళలాడతాయి. ఈ మిశ్రమంతో రంగు మారిన వైట్ మిక్సీ, గ్రైండర్లను రుద్ది తుడిస్తే కొత్తగా కనిపిస్తాయి. ఓసారి ప్రయత్నించి చూడండి. □

## నేడు అట్ల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఐదవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను నాలుగు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** వరిపిండితో చేసిన అట్లు. □

# అటుకుల ప్రసాదాలు

## అటుకుల బూరెలు ..



**కావలసినవి :** బియ్యప్పిండి రెడుకప్పులు, మినప్పప్పు, బెల్లం తరుగు: ఒకటిన్నర కప్పు, మందంగా ఉండే అటుకులు: రెండు కప్పులు, కొబ్బరి తురుము: అరకప్పు, ఉప్పు: పావుచెంచా, యాలకులపొడి: పావుచెంచా, నూనె: వేయించేందుకు సరిపడా.

**తయారీ విధానం :** 1. మినపప్పును నాలుగైదు గంటలు నానబెట్టుకుని ఆ తరువాత మెత్తగా రుబ్బి పెట్టుకోవాలి. ఇందులో బియ్యప్పిండి,ఉప్పు వేసుకుని కాస్త చికనకగా తోపుపిండిని సిద్ధంచేసుకోవలి. 2. అటుకుల్ని జల్లించుకుని, కడిగి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయిని పెట్టి బెల్లం తరుగు వేసి.. పావువకప్పు కళ్లపోయాలి. బెల్లం కరిగి చిక్కనిపాకంలా మారుతున్నప్పుడు అటుకులు,కొబ్బరి తురుము యాలకులపొడి వేసిబాగా కలిపి దగ్గరకు అయ్యాక దింపేయాలి. 3. అటుకుల మిశ్రమం చల్లగా అయ్యాక చిన్నచిననన ఉండల్లా చేసుకుని బియ్యప్పిండి మిశ్రమంలో ముంచి..కాగుతున్న నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని తీసుకుంటే చాలు. కమ్మని బూరెలు సిద్ధం.,


## అటుకుల కేసరి..



**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అరకప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్- అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకుల వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి,కొద్దిగా నీళ్ల పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపలాలి. అంతే కేసరి సిద్ధం.

## బెల్లం మిఠాయి..



**కావలసినవి :** అటుకులు-2 కప్పులు,కొబ్బరి తురుము - కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అరచెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు,

**తయారీ :** జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించితేసరి, అటుకులు కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.

## మోదకం ..



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు యాలకుల పొడి- అరచెంచా, జీడిపప్పు, కిస్మిస్- అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ - కొద్దిగా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

## అటుకుల లడ్డు...



**కావలసినవి :** అటుకులు- రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము - అర కప్పు, యాలకులపొడి-అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాసనత వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచాదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే..మిక్‌నసడే ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

## తియ్యటి అటుకులు ...



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు - రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుప్చ ఫుడ్, కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి ఆటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షనీయంగా ఉంటుంది. □

# బిర్యానీ ఆకుతో ఎంతో ప్రయోజనం



**బిర్యానీ.. పేరు చెబితే చాలు** మన ముఖం వెలిగిపోతుంది. నోట్లో నీళ్లూరతాయి. నవాబుల హైదరాబాదీ బిర్యానీ దగ్గర్నుంచి.. కుండ బిర్యానీ వరకూ ఏదైనా సరే.. ఎప్పుడెప్పుడు తిందామా అన్నంత ఊరిస్తుంది. ఆ ఘుమఘుమలకు అసలైన కారణం బిర్యానీ ఆకు. ఇదిపేరుకు బిర్యానీ ఆకే అయినా..కిచిడీ, ఫ్రైడ్ రైస్, మసాలా కూరల్లోనూ వేసి.. వాటి రుచి మరింత పెరిగేలా చేస్తాం. ఇది సువాసనలు గుప్పించడమే కాదండోయే ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలూ ఉన్నాయి. మొట్టమొదట ఆ సువాసన.. నోట్లో ద్రవాలు ఊరించి, తినాలనిపించేలా చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఆకలిని పెంచుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శ్వాసకోశ సమస్యలను, ఫంగల్ ఇన్ఫెక్షన్లను, క్యాన్సర్లను నివారిస్తుంది. సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. జుట్టు పెరిగేందుకు తోడ్పడుతుంది. గుండె, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ రోగ నిరోధక శక్తిని పెంచు తాయి. నొప్పి, వాపు, మంటలు తగ్గుతాయి. బిర్యానీ ఆకులో ఎన్ని సుగుణాలో కదూ ! □

# ఉదయాన్నే ప్రశాంతంగా..

ఏం చేస్తాం? **అందరిలానే బ్రష్, వంట.. అంటూ జాబితా తీయొద్దు.** మీకోసం మీరేం చేస్తున్నారో ఆలోచించండి. ఎందుకంటే రోజంతా బాగుండాలన్నా, మనసు ప్రశాంతంగా ఉండాలన్నా దాన్ని అందంగా తీర్చిదిద్దుకోవాలి అంటున్నారు నిపుణులు. ఉదయం లేవగానే చకచకా పనుల్లో పడతారా?



కొద్దిసేపటికే అలసట కమ్మేస్తుంది కదూ ! అలాకాకుండా లేవగానే మీకోసమంటూ ఓ మంచి టీనో, కాఫీనో పెట్టుకొని నింపాదిగా తాగండి. ఆ తరవాతే పనుల్లోకి దిగండి. మళ్లీ సాయంత్రమే టీ లేదా కాఫీ అప్పటివరకూ ఆకలేసినా, ఊసుపోకపోయినా దాని జోలికి వెళ్లొద్దు. వీలుంటే పండ్ల ముక్కలను కోసిగానీ, జ్యూస్‌గా గానీ చేసి పెట్టుకోండి. ఇవి తింటే ఆకలీ తీరుతుంది. శరీరానికి కావాల్సిన శక్తీ అందుతుంది. ఉదయం నిద్ర లేవగానే చేశామా సరే! ఏ మాత్రం సమయం దాటినా వ్యాయామం చేయడానికి శరీరం మొరాయిస్తుంది కదూ ! అలాంటప్పుడు ప్రాణాయమం, ధ్యానం వంటివైనా చేయండి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఇంకా ఉదయం 9 గంటల లోపు నీరెండలో కనీసం పది నిమిషాలైనా నడవండి. ఇది శరీరానికి కావల్సిన డి విటమిన్ అందించి, శరీరాన్ని దృఢంగా మారుస్తుంది. అంతేకాదు 'డొపమైన్' హార్మోను విడుదలకూ సాయపడుతుంది. అలా రోజంతా ఆనందంగా ఉండొచ్చు. కాలక్షేపం అనగానే చేయి ఫోన్‌వైపే మల్లుతుంది కదా? సోషల్ మీడియాలో అలా కాసేపు పోస్టులు చూద్దామనో, ఒక్క రీల్ అనో మొదలుపెడతామా.. సమయం ఎలా గడిచిందో కూడా తెలియదు. ఇక్కడ సమయం వృథానే కాదు.. అది మనసుపై తెలియకుండానే చెడు ప్రభావం పడేలా చేయగలదు. కాబట్టి, నిద్రలేచాక కనీసం 3 గంటలు వాటి జోలికి పోవద్దు. పెద్దగా కష్టంలేని పనులే కదూ.. కానీ మనసునీ శరీరాన్నీ ఉల్లాసంగా మార్చేస్తాయి. కావాలంటే ప్రయత్నించి చూడండి. □

# గర్భిణుల వ్యాయామం

స్టూలు మీద పాదాలు నేలకూర్చి రిలాక్స్‌డ్‌గా కూర్చోండి. చిన్న నాపికిన్ లేదా టవల్‌ను అరచేతులకు వత్తిడిలేకుండా పెట్టి చేతులను గుండెల దగ్గరకు తీసుకురావాలి. టవల్ అరచేతుల మధ్య ఉంచి మెల్లగా ఐదులెక్కపెడుతూ ఊపిరి బిగబెట్టండి. నెమ్మదిగా శ్వాస వదలండి రిలాక్సవండి. తిరిగి ఎక్సర్‌సైజులు మొదలుపెట్టండి. ఈ విధంగా 10సార్లు రిపీట్ చేయండి. ఇదే పొజిషన్‌లో కూర్చుని అరచేతులను ఎడమవక్షోజం దగ్గరకు తీసుకురండి. ఊపిరి ఐదులెక్కపెట్టేదాక బిగపట్టి మెల్లగా ఊపిరి వదలండి. రిలాక్సవండి. ఇదే విధంగా కుడివైపుకూడా చేయండి. □

# నేడే భారత్, పాక్ టి20 హైఓల్టేజ్ మ్యాచ్

## పట్టుదలతో హర్మన్ సేన

## బలపడిన పాకిస్థాన్ జట్టు



**న్యూఢిల్లీ:** మహిళల టి20 వరల్డ్ కప్-2024లో భాగంగా భారత్ మహిళా జట్టు తన ఆగర్భ శత్రువు పాకిస్థాన్ జట్లుపై తలపడేందుకు రెడీ అయింది. ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ ఉమెన్స్ టి20 వర్ల్డ్ కప్ టోర్నమెంటలో టీమిండియాకు గ్రూప్ ఆఫ్ డెత్‌గా భావించవచ్చు. టీమిండియా బడా జట్లతో కఠిన పరీక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రధానంగా మహిళా జట్లలో బలమైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ వంటి టాప్ టీమ్‌ను ఓడిస్తేనే టోర్నీలో ముందుకు వెళుతుంది. ఇప్పటికే ఈ నెల 4వ తేదీన న్యూజిలాండ్ చేతిలో 58 పరుగుల తేడాతో భారత్ మహిళా జట్టు ఘోర పరాజయం పాలైంది. దాని నుండి ఇంకా తేరుకోక ముందే మరో బలమైన పాకిస్థాన్ మహిళా జట్టుతో ఆదివారం తలపడనుంది. టీమిండియా మహిళా జట్టు మంచి బ్యాటింగ్ లైనప్, పటిష్టమైన బౌలింగ్ విభాగంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో టీమిండియా బలమైన జట్టుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగింది. విధ్వంసకర బ్యాటర్లు, విన్నింగ్ ఆల్ రౌండర్లు టీమిండియా సొంతం. ఇక హర్మన్ ప్రీత్ కౌర్ ప్రస్తుతం టీమ్ కెప్టెన్‌గా ఉంది. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పేయగల సామర్థ్యం ఉన్న బ్యాటర్ కావడం విశేషం.

అయినా న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలవు కావడం నుండి ఇంకా హర్మన్ ప్రీత్ సేన కోలుకోలేదు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు పాకిస్థాన్‌ను వ్యూహాత్మకంగా దెబ్బకొట్టాలని భావిస్తోంది. అయితే పాకిస్థాన్ జట్టు మరింత దూకుడుగా ఆడుతోంది. క్రికెట్‌లో అతి చిన్న వయసులో జాతీయ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతు అందుకోవడం చాలా అరుదు. ఈ జాబితాలో ఫాతిమా సనా 22 ఏళ్ల వయస్సుకే పాకిస్థాన్ ఉమెన్స్ క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా ఎంపికైంది. మహిళల టీ20 ప్రపంచ కప్-2024తో జర్నీ ప్రారంభించిన ఫతిమా ఘన విజయంతో మొదలు పెట్టింది. ఇప్పటిక టీ 20 వరల్డ్ కప్ టోర్నీ తొలిరోజు మ్యాచ్‌లో విజయంతో అద్భుతమైన రికార్డు సొంతం చేసుకుంది. ఈ నెల 3వ తేదీన శ్రీలంకతో తలపడిన పాకిస్థాన్ ఏకంగా 31 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో టీ20 వరల్డ్ కప్ పొజిషన్‌లో టాప్‌లో పాకిస్థాన్ మహిళా జట్టు నిలిచింది.

ఇండియా స్క్వాడ్: హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మందాన, షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా (ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), సజన సజీవన్ ఉండగా, పాకిస్థాన్ టీమ్‌లో ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, దయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ, నష్రా సుంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాష్ షహాస్ సాదియా ఇక్బాల్ (షిట్‌నెస్ సాధిస్తే), సిద్రా అమీన్, సయ్యదా, అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్ ఉన్నారు.



# మహిళల వరల్డ్ కప్ నుండి లంక ఔట్

## 6 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**న్యూఢిల్లీ:** అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీ-2024 నుండి శ్రీలంక నిష్క్రమించింది. ఇదే సమయంలో మహిళల టి20 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా అదిరే ప్రారంభాన్నిచ్చింది. మహిళల టి20 వరల్డ్ కప్‌లో 6సార్లు విజేత అయిన ఆస్ట్రేలియా 9వ సీజన్‌ను ఘనంగా మొదలుపెట్టింది. బ్యాటుతో, బంతితో అద్భుతంగా రాణించి శ్రీలంకను చిత్తుగా ఓడించింది. షార్జావేదికగా శనివారం ఆల్ రౌండ్ షోతో శ్రీలంకను బెదరగొట్టిన ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రీలంకకు ఆస్ట్రేలియా బౌలర్లు చుక్కలు చూపించారు. ఓపెనర్ విశ్మీ గుణరత్నే ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ చేసి ఒత్తిడి పెంచింది. ఆ కాసేపటికే కెప్టెన్ చమరి ఆటపట్టు 3 పరుగులతో అష్ గార్డనర్ ఎల్బీగా పంపింది. దాంతో 6 పరుగుల వద్దే ఓపెనర్లు పెవిలియన్ చేరారు. తదుపరి హర్షిత సమర విక్రమ 23 పరుగులు, కనిష్క దిల్హారి 5 పరుగులుతో ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. కానీ సోఫీ మొలినెక్స్ కవిశను ఎల్బీగా వెనక్కి పంపి లంకను దెబ్బకొట్టింది. మొదట పేసర్ మేఘన్ షట్ 3/12తో, యువ స్పిన్నర్ సోఫీ మొలినెక్స్ 2/20తో చెలరేగడంతో ప్రత్యర్థిని 100 లోపే కట్టడి చేసిన కంగారూ జట్టు అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెన్ బేత్ మూనీ 43 పరుగులతో ధనాధన్ ఆడటంతో ఆస్ట్రేలియా ఖాతాలో భారీ విజయం చేరింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ అలీసా హేలీ 4 పరుగలతో ప్రబోదిని బౌల్డ్ చేసి లంకకు శుభారంనిచ్చింది.ఏ బేత్ మూనీ 43 పరుగులతో నాట్‌గా మాత్రం తన స్టయిల్లో అలజడి రేపి లంకను ఒత్తిడిలోకి నెట్టింది. కానీ జార్జియా వరేహం 3 పరుగులతో రనౌట్ కాగా, అలీసా పెర్రీ 17 పరుగులు చేసి స్వల్ప స్కోరుకే వెనుదిరిగింది. 35 పరుగులకే 3 వికెట్లు పడినా మూనీ జోరు తగ్గించ లేదు. ఆల్ రౌండర్ అష్ గారడ్డనర్ 12 పరుగులతో కీలక భాగస్వామ్యం నెలకొల్పింది. యువ కెరటం పొటే లిచ్‌ఫీల్డ్ 9 పరుగులతో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చింది.



## షాంఘై ఓపెన్ మాస్టర్స్‌లో బోపన్న జోడీ గెలుపు

**న్యూఢిల్లీ:** షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)- 1000 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న, క్రొయేషియాకు చెందిన ఇవాన్ డొడిగ్ జోడీ శుభారంభంచేసింది. చైనాలో జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో బోపన్న-డోడిగ్ ద్వయం 6-4, 6-3తో స్పెయిన్‌కు చెందిన జోడీ కరెనో బుస్టా-పెడ్రో మార్టనెజ్ జోడీపై విజయం సాధించింది. 63 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్నద్వయం ఐదు ఎఎస్‌లు సంధించడంతో పాటు, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తమ సర్వస్‌ను ఒకసారికోల్పోయిన బోపన్న, డోడిగ్ ప్రత్యర్థిసర్వస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది.

# భారత్, బంగ్లా తొలి టి20 జరిగేనా?



## మత ఘర్షణలతో గ్వాలియర్‌లో కర్ఫ్యూ

## మ్యాచ్ రద్దు చేయాలని రైట్‌వింగ్ సంస్థల డిమాండ్

**న్యూఢిల్లీ:** టెస్టు సిరీస్‌లో 2-0తో క్లీన్ స్వీప్ చేసిన తర్వాత, టీమిండియా ఇప్పుడు టి20 అంతర్జాతీయ సిరీస్‌లో బంగ్లాదేశ్‌ను మట్టి కరిపించాలని యోచిస్తోంది. అయితే ఈ సిరీస్‌లో భారత్ కమాండ్ సూర్యకుమార్ యాదవ్ చేతిలో ఉంది. అక్టోబరు 6వ తేదీన గ్వాలియర్‌లో జరిగే మ్యాచ్‌తో మూడు మ్యాచ్‌ల టి20 ఇంటన్నేషనల్ సిరీస్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం మత ఘర్షణల నేపథ్యంలో ఈ మ్యాచ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత్, బంగ్లాదేశ్ జట్ల భద్రత కోసం ఇప్పటి రకూ 2,500 మంది పోలీసులను మోహరించారు. మరోపక్క ఆదివారం నాడు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరగనున్న భారత్-బంగ్లాదేశ్ టి20 మ్యాచ్ అసలు నిర్వహిస్తారా లేదా అనేది సందిగ్ధంగా తయారైంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన అకృత్యాలకు వ్యతిరేకంగా రైట్ వింగ్ సంస్థలు ఈ నెల 6వ తదీన జరిగే మ్యాచ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం నుండి టీమిండియా-బంగ్లాదేశ్ జట్లు బస చేసిన హొటళ్లను కట్టుదిట్టమైన భద్రతతో చుట్టిముట్టినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. గ్వాలియర్ రీజియన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అరవింద్ సక్సేనా పిటిఐతో మాట్లాడుతూ బంగ్లాదేశ్, భారత్ ఇరు జట్ల మధ్య మ్యాచ్ సందర్భంగా నగరంలో కర్ఫ్యూ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. మ్యాచ్ జరిగే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి పోలీసులు అప్రమత్తంగా వీధుల్లో పహారా కాస్తుంటారని చెప్పారు.

మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఇంటికి చేరుకునేంత వరకూ వారు స్టేడియం వద్ద, వీధుల్లోనూ ఎక్కడా ఏ అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా బందోభస్తు నిర్వహిస్తారని వెల్లడించారు. కర్ఫ్యూ అమల్లోకి వచ్చిన తర్వాత నఘా కట్టుదిట్టం చేశామన్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాపై కూడా ఓ కన్నేసి ఉంచుతామని తెలిపారు.

# ఇరానీ కప్ విజేత ముంబై

## 27 ఏళ్ల తర్వాత తొలిసారి ట్రోఫీ



**న్యూఢిల్లీ:** ఇరానీ కప్-2024 విజేతగా ముంబై నిలిచింది. కాన్పూర్ వేదికగా రెస్ట్ ఆఫ్ ఇండియాతో జరిగిన మ్యాచ్ డ్రాగా ముగియడంతో తొలి ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా ముంబై ఛాంపియన్స్‌గా అవతరించింది. కాగా ముంబై ఇరానీ కప్‌ను సొంతం చేసుకోవడం 27 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఓవరాల్‌గా ఇరానీ కప్ విజేతగా ముంబై నిలవడం ఇది 15వ సారి. ఇక మ్యాచ్ విషయానికి వస్తే ముంబై తమ తొలి ఇన్నింగ్స్‌లో 537 పరుగులతో భారీ స్కోరు చేసింది. ముంబై స్టార్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ 222 పరుగులతో నాటౌట్‌గా డబుల్ సెంచరీ చేసి మెరిశాడు. అతడితో పాటు, కొటియన్ 64 పరుగులతో రాణించాడు. అనంతరం రెస్ట్ ఆఫ్ ఇండియా తమ మొదటి ఇన్నింగ్స్‌లో 416 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ముంబై జట్టుకు 121 పరుగుల ఆధిక్యం లభించింది. ఆ తర్వాత తమ రెండో ఇన్నింగ్స్‌లో ముంబై 8 వికెట్లు కోల్పోయి 329 పరుగులు చేసింది. అయితే శనివారం ఆఖరి రోజు ఆట కావడంతో ఇరు జట్ల కెప్టెన్లు అంగీకరించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. కాగా ముంబై ఖాతాలో ఓవరాల్‌గా ఇది 62వ దేశీవాళీ క్రికెట్ ట్రోఫీలు ఉన్నాయి.

# సెబి బాస్‌కి పార్లమెంటరీ ప్యానల్ సమన్లు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** సెబి చీఫ్ మాధబి పురీ బచ్‌కు పార్లమెంటరీ కమిటీ సమన్లు జారీ చేసింది. అక్టోబర్ 24న కమిటీ (పిఎసి) ముందు హాజరుకావాలని ఆదేశించింది. అదానీ వ్యవహారానికి సంబంధించిన సెబి చీఫ్‌పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో దేశంలోని టాప్ రెగ్యులేటరీ అథారిటీల పనితీరును సమీక్షించాలని పిఎసి నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈ సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది. మాధబితో పాటు ఆర్థికశాఖ, ట్రాయ్ అధికారులకు కూడా సమన్లు జారీచేసింది. పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబి ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్, ట్రాయ్ ఛైర్‌పర్సన్ అనిల్ కుమార్ వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశం లేదని వారి తరపున సీనియర్ అధికారులు సమావేశానికి ప్రాతినిధ్యం వహిస్తారి కమిటీ సభ్యులు సూచనప్రాయంగా వెల్లడించారు. మాధబి చుట్టూ వివాదాలు అలముకున్న నేపథ్యంలో ఈ కమిటీ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత కొన్ని వారాలుగా సెబి ఛైర్‌పర్సన్ పలు వివాదాల్లో చిక్కుకుంటూనే ఉన్నారు. మొన్నటి వరకు అదానీ షేర్ల వ్యవహారంతో, ఐసిఐసిఐ బ్యాంకు జీతభత్యాల విషయంలో వార్తల్లో నిలిచిన ఆమె తాజాగా సెబి అధికారులు చేసిన ఫిర్యాదులతో మరో సారి వివాదాల్లో నిలిచారు. బచ్ ఆధ్వర్యంలోని కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ కార్యాలయంలో పని సంస్కృతిపై ఏకంగా సెబి అధికారులే ఆమెపై ఫిర్యాదు



చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మాధబితో పాటు ఆమె భర్త ధావల్ బచ్‌పై పలు ఆరోపణలుచేసింది. అవన్నీ తప్పుడు ఆరోపణలేఅంటూ బచ్ దంపతులు వివరణ ఇచ్చిన విషయం విదితమే.

# కొత్త సేవలకు స్విగ్గీ శ్రీకారం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** ప్రముఖ ఆహార సేవల సంస్థ స్విగ్గీ మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. బల్క్ ఆర్డర్లను ఒకేసారి డెలివరీ చేయడం కోసం ఎక్స్‌ఎల్ ఫ్లీట్‌ను తీసుకొచ్చింది. ఎంపిక చేసిన నగరాల్లో బోల్ట్ పేరిట 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ చేస్తామని ప్రకటించిన కొన్ని గంటల్లోనే కొత్త సేవలను అందుబాటులోకి తీసుకు రావడం విశేషం. త్వరలో ఐపిఒకు రానున్న వేళ స్విగ్గీ కొత్త సేవలను ప్రారంభిస్తుండడం విశేషం. పెద్ద పెద్ద ఆర్డర్ల డెలివరీ సేవలను కొన్ని వారాలుగా ప్రయోగాత్మకంగా నిర్వహించామని, హర్యానా ఎన్నికల సందర్భంగా గురుగావ్‌లో శనివారం నుంచి ఈ సేవలకు శ్రీకారం చుట్టినట్లు స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో భాగంగా గురుగావ్, బాద్‌షాపూర్ నియోజక వర్గాల్లోని 580 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎన్నికల సిబ్బందికి 3500 మీల్స్ అందించినట్లు తెలిపింది. ఉచితంగా వీటిని అందించినట్లు వెల్లడించింది. రాబోయే కొన్ని వారాల్లో ఈ సేవలను మరిన్ని నగరాలకు విస్తరిస్తామని స్విగ్గీ ఫుడ్ నేషనల్ బిజినెస్ హెడ్ సిద్ధార్థ్ బాకూ తెలిపారు. ఈ కొత్త ఫుడ్ డెలివరీ సేవలు దేశంలో ఫుడ్ అండ్ బేవరేజెస్ ఇండస్ట్రీ వృద్ధికి దోహదం చేస్తాయని సిద్ధార్థ్ అభిప్రాయపడ్డారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిగినప్పుడు ఈ బల్క్ ఆర్డర్ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పార్టీలు, ఆత్మీయ సమావేశాలు నిర్వహించేటప్పుడు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఆలస్యానికి ఆస్కారం లేకుండా ఎక్స్‌ఎల్ సేవలు అందుతాయని చెప్పారు.



# పన్ను రిటర్న్ క్లెయిమ్‌కి కొత్త మార్గదర్శకాలు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** దేశంలో అధిక ఆదాయంతో పన్ను శాఖ ప్రకటించిన శ్లాబ్ రేట్లకు అనుగుణంగా తమ రిటర్న్ ఫైల్ చేస్తున్నారు. ఈక్రమంలో చాలా మంది పాత పన్ను పరిపాలనలో ఉన్న రిఫండ్స్, క్లెయిమ్స్ పొందేందుకు దాని ప్రకారం రిటర్న్ ఫైల్ చేస్తున్నారు. ఈక్రమంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ నుంచి కొత్త మార్గదర్శకాలు జారీచేసింది. ఆదాయపు పన్ను శాఖ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్, రీఫండ్‌ల కోసం క్లెయిమ్‌లను కలిగి ఉన్న ఆదాయపు పన్ను రిటర్న్లలను సమర్పించడంలో జాప్యానికి క్షమాపణ ఇచ్చే ప్రక్రియను వివరిస్తూ ఇటీవల నవీకరించబడిన నిబంధనలను విడుదల చేసింది. మొత్తాల ఆధారంగా క్లెయిమ్‌లను ఆమోదించే లేదా తిరస్కరించే అధికారం రూ.కోటి వరకు ఉండే క్లెయిమ్‌లను ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమీషనర్లు నిర్ణయిస్తారు. అలాగే కోటి నుంచి రూ.3 కోట్ల మధ్య వచ్చే క్లెయిమ్‌లు చీఫ్ కమిషనర్ల అధికార పరిధిలో ఉంటాయి. ఇక రూ.3 కోట్ల కంటే ఎక్కువ క్లెయిమ్స్ విషయంలో అధికారం ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్లకు ఇవ్వబడింది. ఇదే క్రమంలో బెంగళూరు సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ నిర్ణీత కాలపరిమితి కంటే ఆలస్యం అయిన ఐటిఆర్-వి ఫారమ్‌ల ధృవీకరణకు సంబంధించిన దరఖాస్తులను ప్రాసెస్ చేసే అధికారం కలిగి ఉంది. ఆదాయపు పన్ను చెల్లింపుదారులు తమ టాక్స్ వాపసు క్లెయిమ్ లేదా నష్టాల క్లెయిమ్ కోసం అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన నాటి నుంచి 5 సంవత్సరాలలోపు క్షమాపణ దరఖాస్తులను సమర్పించాలి. ఈ నిబంధన అక్టోబర్ 1, 2024 తర్వాత సమర్పించబడిన దరఖాస్తులకు వర్తిస్తుందని సిబిడిటి వెల్లడించింది. అయితే ఈ దరఖాస్తులను అధికారులు ఆరు నెలల్లోపు ప్రాసెస్ చేయాలని లక్ష్యంగా నిర్దేశించబడింది. రిటర్న్‌ఆమోదించబడాలంటే పన్ను చెల్లింపుదారులు సదరు ఆలస్యానికి చట్టబద్ధమైన సమర్థననుచూపాల్సి ఉంటుందని, ఈవిషయంలో నిజానిజాలుతెలుసుకోవడానికి అవసరమపిస్తే పరిశీలనకు స్థానిక పన్ను అధికారిని కేటాయించవచ్చు.





# పెరుగుతున్న విదేశీ కరెన్సీ నిల్వలు..


**ముంబై, అక్టోబర్ 5:** భారత్ విదేశీ మారక నిల్వలు మొదటి సారి రికార్డుస్థాయిలో 700 బిలియన్ డాలర్ల మార్కును చేరాయి. ఇటీవల ప్రభుత్వ వర్గాలు అధికారికంగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024 సెప్టెంబర్ 27 నాటికి దేశంలో విదేశీ మారక నిల్వలు 705 బిలియన్ డాలర్లకు చేరాయి. విదేశీ నిల్వల వల్ల దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతాయో తెలుసుకుందాం. దేశీయ స్టాక్ మార్కెట్లు పెరిగేందుకు విదేశీ నిల్వలు ఉపయోగపడతాయి. రూపాయి విలువను స్థిరీకరించడానికి ఆర్‌బిఐ విదేశీ నిల్వలను ఉపయోగిస్తుంది. కరెన్సీలో తీవ్రమైన హెచ్చుతగ్గులను నిరోధించడానికి తోడ్పడుతాయి. విదేశీ కరెన్సీలను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం ద్వారా రూపాయి విలువను ఆర్‌బిఐ నియంత్రిస్తుంది. వస్తువుల దిగుమతుల కోసం విదేశీ నిల్వలు ఉపయోగపడుతాయి. చమురు ధరల పెరుగుదల, ఆర్థిక సంక్షోభాల సమయంలో ఈ నిల్వలు తోడ్పడుతాయి. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ వాతావరణం, ప్రపంచ ఉద్రిక్తతలు వెరసి చమురు ధరలు పెరుగుతున్నాయి. చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడుతున్న దేశం మనది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్ నుంచి క్రూడాయిల్ కొనుగోలు చేయాలంటే విదేశీ నిల్వలు ఎంతో ఉపయోగపడుతాయి. రానున్న రోజుల్లో భారత్ ఎన్నో రెట్లు అభివృద్ధి చెందుతుందని నమ్మి వివిధ దేశాలకు చెందిన ఇన్వెస్టర్లు వివిధ రూపాల్లో పెట్టుబడి పెడుతున్నారు. దాంతో విదేశీ నిల్వలు పెరుగుతున్నాయి.



# వాణిజ్యం

# వారంలో రూ.54వేల కోట్లు ఆన్‌లైన్ సేల్స్..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** పండుగ సీజన్ సందర్భంగా ఆన్‌లైన్ సేల్స్ జోరుగా సాగుతున్నాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఇ-కామర్స్ సంస్థలు తీసుకొచ్చిన ఫెస్టివ్ సేల్స్‌లో భారీగా విక్రయాలు నమోదవుతున్నాయి. వీటిల్లో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు ముందు వరుసలో నిలుస్తున్నాయి. సెప్టెంబర్ 26న ఈ రెండు కంపెనీలు సేల్స్ మొదలుపెట్టగా, తొలి వారంలోనే సుమారు రూ.54వేల కోట్ల విలువైన అమ్మకాలు జరిగినట్లు ఒక నివేదిక పేర్కొంది. దసరా, దీపావళి సందర్భంగా మరికొన్ని రోజుల పాటు ఈ సేల్స్ కొనసాగనున్నాయి. గతేడాదితో పోలిస్తే తొలివారంలో విక్రయాలు 26శాతం మేర పెరిగినట్లు సదరు నివేదిక తెలిపింది. మొత్తం అమ్మకాల్లో దాదాపు 60శాతం వాటా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులదే కావడం గమనార్హం. వీటిల్లో మొబైల్ ఫోన్ల వాటా 38శాతం కాగా, ఇతర ఎలక్ట్రానిక్, కన్జూమర్ డ్యూరబుల్స్ వాటా 21శాతంగా ఉంది. ఈ సేల్స్‌లో ఐఫోన్ 15తో పాటు, పాత ఐఫోన్ మోడళ్లకు మంచి గిరాకీ ఏర్పడినట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. తక్కువ ధరలో తీసుకొచ్చిన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఇ ఫోన్‌కు కూడా మంచి డిమాండ్ నెలకొందని పేర్కొంటున్నారు. ఈ పండుగ సీజన్‌లో ప్రీమియం మొబైల్స్‌పై పెద్దఎత్తున డిస్కౌంట్స్ లభిస్తుంటాయి. ఈ కారణంగానే చాలా మంది ఈఆఫర్ల కోసం ఎదురుచూస్తుంటారు. ముఖ్యంగా రూ.30వేలపైబడి మొబైల్స్‌కు ఈసేల్స్‌లో ఎక్కువ డిమాండ్ ఉందని నివేదిక చెబుతోంది.



# ఇండిగో సేవలకు అంతరాయం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5:** దేశీయవిమానయాన సంస్థ ఇండిగోలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో దేశవ్యాప్తంగా సంస్థ కార్యకలాపాలు, విమాన సేవలపైనా ప్రభావం పడింది. ఎయిర్‌పోర్టుల్లో చెక్-ఇన్‌లు నెమ్మదిగా సాగుతున్నాయి. టికెట్ బుకింగ్‌లు కూడా అవ్వడం లేదని ప్రయాణికులు చెప్పారు. ప్రధాన విమానాశ్రయాల్లో చెక్-ఇన్ కోసం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఎదురు చూశారు. తమకు ఎదురైన అసౌకర్యాన్ని సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు, విడియోల రూపంలో షేర్ చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి ఈ సమస్య ఉత్పన్నమైనట్లు తెలుస్తోంది. సాంకేతిక లోపం పై ఇండిగో ఎక్స్ వేదికగా స్పందించింది. ప్రయాణికుల అసౌకర్యంపై విచారం వ్యక్తం చేసింది. మా నెట్‌వర్క్‌లు అన్నింటిలోనూ తాత్కాలికంగా వ్యవస్థలు నెమ్మదించాయి. మా వెబ్‌సైట్, బుకింగ్ సిస్టమ్‌పై ఈ ప్రభావం పడింది. దీని కారణంగా కస్టమర్ల వెయిట్ టైమ్ పెరగొచ్చు. ఎయిర్‌పోర్టుల్లో చెక్-ఇన్‌లు నెమ్మదిగా సాగుతుండడంతో రద్దీ పెరిగే అవకాశం ఉంది. ప్రయాణికులకు ఏ ఇబ్బంది కలగకుండా సేవలందించేందుకు మా ఎయిర్‌పోర్టు బృందం సిద్ధంగా ఉంది. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి సేవలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నాం. కష్టమర్లకు కలిగిన అసౌకర్యానికి విచారంవ్యక్తం చేస్తున్నాం అని పేర్కొంది.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.